ఆదివారం
గత వారం రోజుల్లోని విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 208 పేజీలు: 16 వెల: 6.50

నోబెల్ కోసం ట్రంప్ స్వయంగా లాబీయింగ్!
కీవ్‌పై 598 డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా
5



## రాష్ట్రానికి 10,350 మె.ట యూరియా దిగుమతి

### రైతాంగానికి శుభవార్త తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, ఆగస్ట్ 28, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోక శుభవార్త తెలిపారు. రాష్ట్రానికి 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గంగవరం పోర్టుకు చేరుకుంటున్నదని మంత్రి అచ్చెన్న తెలిపారు. యూరియా సరఫరా విషయంపై కేంద్ర వ్యవసాయ ఎరువుల రసాయనిక మంత్రితో మాట్లాడటంతో యుద్ధప్రతిపాదికన రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు సత్వరమే సానుకూలంగా స్పందించి రాబోయే సెప్టెంబర్ నెల 6 వ తేదీనాడు రావలసిన యూరియా సరుకును వారం ముందుగానే రాష్ట్రానికి సరఫరా చేసినందుకు కేంద్రానికి మంత్రి అచ్చెన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో త్వరితగతిన యూరియా రాష్ట్రానికి చేరుకుంటుందని అన్నారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపియల్) కంపెనీ ద్వారా ఈ ఎరువులను గంగవరం పోర్టులో దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగుపరిస్థితి, వాటిదశలను బట్టి యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు చేసుకుంటూ, ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు, తక్షణ పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే ,వ్యవసాయ అధికారుల పూర్తి పర్యవేక్షణలో రైతులకు యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీ రావుకు మంత్రి ఆదేశించారు. సెప్టెంబర్‌నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్‌కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు. రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ఖరీఫ్ సీజన్‌కి యూరియా పుష్కలంగా లభిస్తుందని హామీ ఇచ్చారు, రైతులు వారి పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, వచ్చే రబీ సీజన్‌కు ముందుస్తు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని రైతులను మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర >>2


గురువారం ఎన్టీఆర్ జిల్లాలోని కాసరబాద్ రోడ్డులో క్యాజ్‌వేపై ప్రవహిస్తున్న నల్లవాగు

# తెరిపిలేని జడివాన

**ప్రకాశం బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి, మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

### పలు ప్రాంతాలకు రాకపోకలు బంద్
### వణికిపోతున్న మన్యం, కోనసీమ జిల్లాలు
### విరిగిపడుతున్న కొండ చరియలతో జనం బెంబేలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గత రెండురోజులుగా మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల పంట పొలాల్లో నీరు నిలిచి ఉంది. గురువారం ఉదయం వరకు పలు ప్రాంతాల్లో వానలు కురిసాయి. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో కృష్ణకు ఉప నదులైన మున్నేరు.పాలేరు, కీసర పొంగి ప్రవహిస్తున్నాయి. >>2


గురువారం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి దృశ్యం



## ట్రంప్ సుంకాలకు భారత్ కౌంటర్

### అమెరికా తిరోగమన విధానాలపై 40 దేశాల్లో ప్రచారం
### ఎగుమతులు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చిన వేళ భారత్ కౌంటర్ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ అదనపు టారిఫ్‌లు, జరిమానాలతో తక్షణం ప్రభావితమయ్యే రంగాలను రక్షించుకునేందుకు మోదీ సర్కార్ చర్యలు చేపట్టింది. ఇప్పటికే జీఎస్టీలోస ంస్కరణలు తెచ్చి పన్నుల రంగాన్ని కొంతమేర సరళీకృతంచేసి కేవలం రెండు శ్లాబులు మాత్రమే అమలులోకి తెస్తోంది. అలాగే భారత్ జౌళి వస్తువులు, దుస్తులు, జెమ్స్, ఆభరణాలు వంటి ఎగుమతులపై 40 దేశాల్లో ప్రత్యేక ప్రోగ్రామ్‌లు నిర్వహించ బోతున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇంగ్లాండ్, రష్యా, బెల్జియం, >>2

# అర్హులందరికి ఫ్యామిలీ కార్డులు

### త్వరలో జనాభా విధానం, స్కీంల రీడిజైన్
### కుటుంబాల సంక్షేమమే ప్రధాన లక్ష్యం
### ఆధార్ కార్డు తరహాలో ఫ్యామిలీ కార్డు వినియోగం: సిఎం చంద్రబాబు


గురువారం సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..” రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోరు కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు..పూర్తివివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి.” అని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి.. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ధి అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా.. సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను.” అని చంద్రబాబు వెల్లడించారు.
“ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీడిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చ డంతో పాటు.. కుటుంబాలు విడిపోకుండా చూస్తాం.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 4.9కోట్ల క్రీడాప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి ఏపీలోని క్రీడాకారులకు తీపికబురు చెప్పిందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా రూ. 4కోట్ల 9లక్షల 2వేలు బకాయిలను విడుదల చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. దీనివల్ల ఏపీలో 43మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూరిందని, తద్వారా వారు క్రీడల్లో మరింత రాణిచ్చేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని వివరించారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన సీఎం >>2


సచివాలయంలో గురువారం జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## రూ.53,922 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం

### ఏరోస్పేస్, ఐటి, ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు: సిఎం చంద్రబాబు
### 83,437 మందికి ఉద్యోగావకాశాలు
### నవంబరు 15లోగా ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు

**విజయవాడ, ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్పీడ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో త్వరగా అనుమతులిస్తున్నామన్నారు. అదే తరహాలో ప్రాజెక్టుల గ్రౌండింగ్ కూడా అంతే వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో గురువారం సీఎం అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమైంది. రూ. 53922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులకు సీఎం ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుంచి ప్రతీ నెలా సమీక్షస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల్లో స్థితిగతులపై క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ అనుమతులిచ్చిన ప్రాజెక్టుల వివరాలను, ఉత్పత్తి ప్రారంభించేందుకు ఎంత సమయం పట్టిందన్న అంశాలను విశ్లేషించాలని సీఎం సూచించారు. ఏ ప్రాజెక్టు అయినా ఆలస్యం అవుతుంటే సంబంధిత సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని.. అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలని సూచించారు. మహింద్రా ఈవీ వాహనాల ఉత్పత్తి ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదిస్తున్నానని.. >>2

## రూ.1,129 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు



### యేడాదిలోగా భవన నిర్మాణం.. కేంద్రం నుంచి 80 % మేర సాయం
### శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 భవనాలు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ఈ క్రమంలో 4,472 గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ లకు భారీ వ్యయంతో సొంత భవనాల్ని నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్మాణాల కోసం రూ.1129 కోట్లు వ్యయం చేయనుంది. 26 జిల్లాల్లో 10, 032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు వైద్య సేవల్ని అందిస్తున్నాయి. వీటిలో 1,086 విలేజ్ హెల్త్ క్లినిక్ లు( ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు) ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి. మిగిలిన వాటిలో ఎక్కువ భాగం అద్దె భవనాల్లో నడుస్తున్నందున ప్రజలకు వైద్య సేవలందించే క్రమంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.1129 కోట్ల వ్యయంతో 4,472 గ్రామాల్లో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు నిర్మించడానికి ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వం నిర్మాణ పనుల్ని చేపట్టి నిధుల విడుదలలో ఆలస్యం కారణంగా అసంపూర్తిగా మిగిలిపోయిన 2,309 భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తారు. దీంతో పాటు మరో 2,163 నూతన భవన నిర్మాణ పనుల్ని పిఎంఅభిం(696 భవనాలు), 15వ ఆర్థిక సంఘం నిధులతో(1467 భవనాలు) చేపడతారు. హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ప్రాధాన్యత దృష్ట్యా ఈ నిర్మాణ పనుల్ని ఏడాదిలోపు పూర్తి చేయాలని, ఈమేరకు నిర్మాణ పనుల్ని చేపట్టనున్న పంచాయితీరాజ్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. మొత్తం 8,946 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం 3,105 భవనాల్ని మాత్రమే నిర్మించింది. ఎన్ఆర్ ఇజియస్,ఎన్ హెచ్ఎం నిధులతో మరో 2,309 భవన నిర్మాణ పనులు ప్రారంభించి అర్థాంతరంగా నిలిపివేసింది. ఇలా చేపట్టిన >>2


గురువారం జమ్మూలో భారీ వర్షాలకు తావి వంతెన సమీపంలో కొట్టుకుపోయిన రోడ్డు

## కరిగిపోతున్న ఉత్తరాది


### హిమాచల్, జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్, యుపి రాష్ట్రాల్లో వరద విలయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఉత్తరభారతదేశాన్ని వరదలు వర్షాలు వణికించేస్తున్నాయి. జమ్ముకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఈ వరదల భయం మరింతగా ఉంది. కొండచరియలు విరిగిపడుతుండటంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోతుండటంతోపాటు పురాతన ఇళ్లుకూలి నివాసితులు కూడా చనిపోతున్నారు. రావి, బియాస్ నదులు భీకరరూపకం చూపిస్తున్నాయి. నిర్దేశిత నీటిమట్టాలను అధిగమించి మరీ ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మ్ముకాశ్మీర్‌లోని వైష్ణో దేవియాత్ర మార్గంలో >>2

## ఉల్లి రైతులకు నష్టం రానివ్వం

### -సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతుల నుంచి ఉల్లికొనుగోళ్లపై గురువారం >>2




### తెలుగు రాష్ట్రాల రైల్వే ఆసుపత్రుల్లో

## సిబిఐ దాడులు

### అదుపులో ఇద్దరు రైల్వే ఉద్యోగులు.. మరో వ్యక్తి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28,ప్రభాతవార్త:** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ) తెలుగు రాష్ట్రాలతో ప్రమేయం ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకుని విజయవాడలోని సిబిఐ కోర్టులో హాజరు పరిచింది. విశాఖపట్నం సిబిఐ ఏసిబికి విశ్వసనీయ వర్గాల ద్వారా అందించిన సమాచారం మేరకు సిబిఐ ప్రత్యేక బృందం విజయవాడ డివిజనల్ ఆసుపత్రిలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హాస్మత్ అలీ, దక్షిణ మద్య రైల్వే విజయవాడ డివిజన్‌లో సీనియర్ పాసింజర్ ట్రైన్ మేనేజర్(గార్డు)గా పనిచేస్తున్న శివనాగ ప్రసాద్‌లతో పాటు మరో ప్రైవేటు వ్యక్తిని అదుపులోకి తీసుకుంది. తనను మెడికల్ డీ-క్యాటగిరైజ్డ్ చేసేందుకు లక్ష రూపాయలు, ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంప్రకారం ముందుగా రూ.90వేలు నగదు, మరో రూ.10వేలను ఫోన్‌పే ద్వారా పంపాడు. ఈ సమయంలో నింధితులతోపాటు ఇద్దరుకూడా ఆర్థోడాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో సికింద్రాబాద్‌లోని రైల్వేసెంట్రల్ ఆసుపత్రి రూం. నెం.7లో విచారించారు. మెడికల్ >>2

29-08pg2exHMNWJQE.qxd:29-08pg2exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1





అమృత్‌సర్‌లో గురువారం భారీ వరదలు పోటెత్తడంతో లోతట్టు ప్రాంత ప్రజలను తరలిస్తున్న సహాయక సిబ్బంది.

## రూ.1,129 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

>> 5,414 భవన నిర్మాణాలకు ఒక్కోదానికి రూ.8.75 లక్షలు చొప్పున కేంద్రమిచ్చే ఎన్ఆర్ ఇజియస్ నిధులను వాడారు. 201920 నాటి రేట్ల ప్రకారం ఒక్కో భవనం నిర్మాణానికి రూ.20.80 లక్షలుగా అప్పట్లో నిర్ధారించారు. ఎన్ఆర్ ఇజియస్ నిధులకు అదనంగా ఒక్కో భవన నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఎం పథకం కింద రూ. 12.05 లక్షలను కేటాయించగా ఇందులో కేంద్రం 60 శాతం వాటాను అందించింది. అయినా నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థాపనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మున్నెన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం ప్రారంభం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సాయమందించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

గత ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణ పనులకు, ఇప్పుడు చేపట్టనున్న నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80 శాతాన్ని కేంద్రమే అందిస్తోందని మంత్రి తెలిపారు. హెల్త్ క్లినిక్ నిర్మాణాల కోసం ఎన్‌హెచ్‌ఎం మరియు పిఎంఅభిమ్ పథకాల కింద కేంద్రం 60 శాతం ఖర్చును భరిస్తుందని, దీంతోపాటు 100 శాతం గ్రాంటుగా లభించే 15వ ఆర్థిక సంఘం నిధులతో కూడా హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులను చేపడుతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఈ మేరకు ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణ పనులు, ఇప్పుడు ఆమోదించిన నిర్మాణ పనులకు మొత్తం రూ.2,254 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో రూ.1,808 కోట్లు కేంద్ర సాయమని మంత్రి తెలిపారు.

దరిమిలా... రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు అయ్యే మొత్తం ఖర్చులో 80 శాతం కేంద్రమే అందిస్తోందని మంత్రి విశదీకరించారు. రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్ల ఖర్చుతో నిర్మించాల్సి ఉందని, వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పూర్తి గ్రాంటుగా లభించే ఈ నిధులతో కలిపి రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవనాలకు అయ్యే మొత్తం ఖర్చులో 85 శాతం కేంద్రమే ఇచ్చినట్లవుతుందని మంత్రి వివరించారు. ఈ భారీ సాయానికి ప్రధాన మంత్రి మోదీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. రూ.1129 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భవన నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పడనున్నాయి. తరువాతి క్రమంలో నంద్యాల జిల్లాలో 272, ఏలూరు జిల్లాలో 263, కోనసీమ జిల్లాలో 242, కృష్ణా జిల్లాలో 240, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 239, చిత్తూరు జిల్లాలో 229, బాపట్ల జిల్లాలో 211, పార్వతీపురం మన్యం జిల్లాలో 205, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల్లో 203 చొప్పున, అనకాపల్లి జిల్లాలో 200 నూతన భవనాలు ఏర్పడతాయి. గుర్తించిన అవసరాల మేరకు...రాయలసీమలోని తిరుపతి, కర్నూలు, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఒక్కోచోట 100కి పైగా నూతన భవనాల్ని నిర్మిస్తారు.

### తెలుగు రాష్ట్రాల రైల్వే ఆసుపత్రుల్లో
## సిబిఐ దాడులు

>> డీ-క్యాటగిరైజేషన్ నిమిత్తం ఇద్దరు కూడా డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణపై తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. ఈ వ్యవహారానికి హస్మత్‌అలీ బావమరిది షేక్ రసూల్(ప్రైవేటు వ్యక్తి) ఇతను రైల్వేడాక్టర్లకు, రైల్వే ఉద్యోగులకు మధ్య సిక్‌నెస్, అన్‌ఫిట్, డీ-క్యాటగిరైజేషన్ వంటి లావాదేవీల వ్యాపాకాలకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

## ఉల్లి రైతులకు నష్టం రానివ్వం

>> ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాలపై అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లల్లో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

**రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు**

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 23 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి." అని సీఎం అన్నారు.

## రాష్ట్రానికి 10,350 మె.ట యూరియా దిగుమతి

>> వ్యాప్తంగా ఎరువులను ఇతర రాష్ట్రాలకు, పక్కదారి మళ్ళకుండా, అధిక ధరలకు అమ్మకుండా, నిఘా ఎన్ఫోర్స్మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేసి, కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీల ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీసు, విజిలెన్స్, రెవెన్యూ, పరిశ్రమల అధికారులతో సంయుక్త టీమ్‌లను ఏర్పరిచి తనిఖీలను చేస్తున్నామని తెలిపారు.

### ట్రంప్ సుంకాలకు
## భారత్ కౌంటర్

>> యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, నెదర్లాండ్స్, పోలండ్, కెనడా, మెక్సికో తదితర దేశాల్లో భారత్ ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించబోతోంది. ఈ దేశాల్లో మన ఉత్పత్తులకు మార్కెట్‌ను మరింత విస్తరించేలా ఈ ప్రోగ్రామ్‌లు ఉండనున్నాయి. మన వస్తువుల నాణ్యత, సుస్థిరత గురించి ఆయా దేశాలకు చాటిచెప్పేలా ఈ ప్రోగ్రామ్స్ డిజైన్ చేస్తున్నారు. సరికొత్త టెక్స్‌టైల్ ఉత్పత్తులతో ఆయా మార్కెట్లలో మన దేశం ప్రధాన పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఈ కార్యాచరణ ప్రతిపాదించారు. ప్రస్తుతం భారత్ 220 దేశాలకు ఎగుమతులు చేస్తోంది. ఇందులో ఈ ప్రతిపాదిత 40 దేశాలు కీలకమైనవి. ఈ దేశాలన్నీ కలిపి ఏటా 590 బిలియన్ డాలర్లకు పైగా విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ యూరోప్ దేశాల్లో మార్కెట్ షేర్ పెంచుకుంటే అది మన పరిశ్రమలకు విస్తృత అవకాశాలు కల్పించనుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మార్కెట్ మ్యాపింగ్, డిమాండ్ ఎక్కువగా ఉండే ఉత్పత్తులను గుర్తించడం, సూరత్, పానిపట్, తిరుపూర్, బదోహి వంటి ప్రాంతాల్లో పేరొందిన స్వదేశీ ఉత్పత్తులకు ఈ 40 దేశాల్లో ప్రచారం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ఇప్పుడు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లు, వాణిజ్య మేళాలు, అమ్మకం కొనుగోలుదారులతో సమావేశాలు, యునిఫైడ్ బ్రాండ్ ఇండియా విజన్ కింద ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబోతోంది భారత్. తద్వారా భారత వాణిజ్య రంగాన్ని రక్షించుకోవాలని చూస్తోంది.

### వారం - వర్జ్యం

29-08-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.8.22
స్వాతి ఉ.11.38
వర్జ్యం : సా.5.56-7.44
దు.ఉ.8.25-9.15, 2) మ.12.35-1.25
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయనప్పుడు జాగ్రత్తలు పాటించండి.

**వృషభం:** కారణం లేని చికాకులు ఉంటాయి. ఆర్థికంగా పొదుపు పాటించలేకపోతారు.

**మిథునం:** నూతన వ్యక్తులు పరిచయమై మారు సహాయం అందిస్తారు. వాహనయోగం.

**కర్కాటకం :** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**సింహం:** ఇంటాబయటా మీదే పై చేయిగా నిలుస్తుంది. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కన్య :** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. సోదరుల కలయిక.

**తుల :** నిదానమే ప్రధానమని నానుడిని గుర్తుపెట్టుకొని ఒకటి రెండుసార్లు ఆలోచించడం అన్నివిధాలా మంచిది.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగావకాశాలు లభిస్తాయి. బాకీలు వసూలవుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మకరం:** బంధువులనుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సేవా కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కుంభం:** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీపర్యటనలు ఉంటాయి. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎస్ఐపిబి ఆమోదం

>> దీనికి అనుగుణంగా అధికారులూ స్పందించాలని సీఎం అన్నారు.

**ఎఐపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలదే ప్రధాన భూమిక..**

వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలే కీలకమని.. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్టీకల్చర్ హబ్ గా రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలున్నాయని అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులు ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల్లో స్థానికంగా ఉన్న మ్యాంగో ప్రాసెసింగ్ పరిశ్రమల వల్లే రైతులకు ఎక్కువ ఇబ్బంది లేకుండా చూడగలిగామని అన్నారు. పొరుగున తమిళనాడు, కర్ణాటకలలో ఈ తరహా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు లేవన్నారు.

**బిజినెస్‌సెంటర్ల తరహాలో ఎంఎస్ఎంఇపార్కులతో ఎకోసిస్టం.**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన ప్రాంతాల్లో మినహా మిగతా నియోజకవర్గాల్లో 3 నెలల్లో ఈ పార్కులు అందుబాటులోకి రావాలన్నారు. ఈ పారిశ్రామిక పార్కులన్నీ బిజినెస్ సెంటర్లలా చేసి.. ఒక ఎకో సిస్టంను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, భూయజమానుల్ని కూడా ఈ పారిశ్రామిక పార్కుల్లో భాగస్వాములను చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా వారికి ఆదాయం వచ్చేలా చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో మెగా, మీడియం స్థాయిలో పారిశ్రామిక పార్కులను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ పారిశ్రామిక పార్కులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను అనుసంధానించటంతో పాటు వాటికి ప్రామాణిక మార్గదర్శకాలను నిర్దేశించాలన్నారు. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ఆర్టీఐహెచ్ ద్వారా జరిగే కార్యకలాపాలను సమీక్షించాలని సీఎం సూచించారు.

**10వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు..**

10వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు. చిత్తూరు జిల్లాలో మథర్ డెయిరీ లిమిటెడ్ రూ.427 కోట్లు పెట్టుబడులు, 180 మందికి ఉద్యోగాలు, ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రూ.786 కోట్ల పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు, అపోలో టైర్స్ రూ.1110 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు, తిరుపతిలో స్కైరూట్‌ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.400 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, మడకశిరలో హెచ్‌ఎఫ్‌సీఎల్ రూ.1197 కోట్ల పెట్టుబడులు, 870 మందికి ఉద్యోగాలు, అనకాపల్లిలో వరాహ ఆక్వా ఫార్మ్స్ రూ.32 కోట్ల పెట్టుబడులు, 3,500 మందికి ఉద్యోగాలు, జె.కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.237 కోట్ల పెట్టుబడులు, 5000 మందికి ఉద్యోగాలు, చిత్తూరులో అలీఫ్ సంస్థ, రూ.45 కోట్ల పెట్టుబడులు, 2,500 మందికి ఉద్యోగాలు, నెల్లూరులో ఇఫ్కో కిసాన్ సెజ్ రూ. 870 కోట్ల పెట్టుబడులు, 25,000 మందికి ఉద్యోగాలు, కృష్ణపట్నంలో ధీరూభాయ్ అంబానీ గ్రీన్‌టెక్‌పార్క్ రూ. 1843 కోట్ల పెట్టుబడులు, 19,000 ఉద్యోగాలు, భోగాపురంలో ఎన్.కామ్ వైజాగ్ హోటల్ రూ.178 కోట్ల పెట్టుబడులు, 250 మందికి ఉద్యోగాలు, అమరావతిలో మంజీరా హాస్పిటాలిటీ, రూ.276 కోట్ల పెట్టుబడులు, 225 మందికి ఉద్యోగాలు, మంత్రాలయంలో శ్రీ వెంకటేశ్వర లాడ్జి రూ.96 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, కొలిమిగుండ్ల, నంద్యాల జిల్లాలో సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) రూ.1500 కోట్ల పెట్టుబడులు, 950 మందికి ఉద్యోగాలు, రామగిరి, ముత్తవకుంట్ల, సత్యసాయి జిల్లా. సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రూ.800 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు, అనంతపురంలో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2000 కోట్లు పెట్టుబడులు, 320 మందికి ఉద్యోగాలు, .కర్నూలు.లో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2,400 కోట్ల పెట్టుబడులు, 380 మందికి ఉద్యోగాలు, కడప. హెక్సా ఎనర్జీ బీహెచ్ ఫైవ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ.1,200 కోట్ల పెట్టుబడులు, 400 మందికి ఉద్యోగాలు, శ్రీ సత్యసాయి జిలా రెఫెక్స్ సోలార్ ఎస్పీవీ ఫైవ్ లిమిటెడ్, రూ.480 కోట్ల పెట్టుబడులు, 345 మందికి ఉద్యోగాలు, అనంతపురంలో బ్రైట్ ఫ్యూచర్ పవర్ లిమిటెడ్, రూ.3,286 కోట్ల పెట్టుబడులు, 440 మందికి ఉద్యోగాలు, పాడేరులో నవయుగ ఇంజనీరింగ్ లిమిటెడ్, రూ.15,455 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, నాయుడుపేటలో . చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, రూ.15,050 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, కడప.,కుప్పంలో సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ రూ.1595 కోట్ల పెట్టుబడులు, 2,170 మందికి ఉద్యోగాలు,,. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.586 కోట్ల పెట్టుబడులు, 613 మందికి ఉద్యోగాలు, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, రూ.485 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు, అనకాపల్లి., అదాని విల్మర్ లిమిటెడ్, రూ. 578 కోట్లు, 285 మందికి ఉద్యోగాలు, నెల్లూరు జిల్లా.,. టైరోమెర్ టెక్నాలజీ లిమిటెడ్, రూ.85 కోట్లు పెట్టుబడులు, 120 మందికి ఉద్యోగాలు, చిత్తూరు.. ర్యామ్ శ్రీ బయో ప్రైవేట్ లిమిటెడ్, రూ. 356 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు, కడప జిల్లా., శ్రీ సర్వారాయా షుగర్స్ లిమిటెడ్, రూ.161 కోట్ల పెట్టుబడులు, 189 మందికి ఉద్యోగాలు, కోనసీమ.30. పట్టాభి ఆగ్రోఫుడ్స్, రూ.408 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు, కాకినాడ. ప్రాజెక్టులు ఉన్నాయి.

## రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలు

>> చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కిదాంబి శ్రీకాంత్, సాత్విక్ సాయిరాజ్, ధీరజ్ బొమ్మదేవర, షేక్ జాఫ్రిన్, షేక్ సాథియా ఆల్మస్, ఎ.అజయ్ కుమార్ రెడ్డి, డి.గ్రీష్మ, ఎం.సాహితి వర్షిని, ఏ శివనాగిరెడ్డి, రాయుడు అరుణ్ కుమార్, ఎ.సాయిసంహితి, కె.మోహన్ కిరణ్ కుమార్, కె.నారాయణ, కె.సంధ్య, ఎమ్.సత్యవతి, వి.రావణి, డి.వెంకటేశ్వర్, రియాజ్ సాబూ, గంపా ఆదిత్య వరుణ్, వి.మోనిక, నాగ జ్ఞానదివ్య, మొదలగు వారు ఉన్నారు.

**'ఆడుదాం ఆంధ్రా' పేరుతో 125 కోట్లు దోచేశారు**

గత ఐదేళ్ళ వైకాపా హయంలో క్రీడలను విస్మరించారని, ఆడుదాం ఆంధ్రా...పేరుతో రూ.125 కోట్లు దోచేశారని శాఫ్ ఛైర్మన్ రవినాయుడు ఆరోపించారు. ఆ నిధులు ఒక జిల్లాకు ఇస్తే చక్కటి మౌళిక సదుపాయాలు వచ్చేవన్నారు. విశాఖలో వీఎంఆర్‌డీఏతో కలిసి క్రీడా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కరణం మల్లేశ్వరి సహకారంతో విశాఖలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. 2029 నేషనల్ గేమ్స్‌కు మన రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా బిడ్ వేస్తున్నామని, 2027లో పారా అథ్లెట్ పోటీలకు విశాఖ ఆతిథ్యమిచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రో కబడ్డీని ప్రోత్సహిస్తున్నామన్నారు.

## తెరిపిలేని జడివాన

>> వాగులు, వంకల నుంచి భారీ వర్ష నీరు ఉపనదులకు చేరుతుంది. దాంతో కీసర దగ్గర కంచెల గ్రామ శివారుల్లోనికి వరద నీరు చేరింది. భారీగా పంట నష్టం చేరింది, 65వ జాతీయ రహదారికి దిగువ పంట చేలన్ని నీట మునిగాయి. పునాస పంటలు పూర్తి నాశనమయ్యాయి, పెసర, కంది, మొక్కజొన్నకు భారీ నష్టం వాటిల్లింది. ఇక మున్నేరు,. వైరా కలిసే ప్రాంతంలో దాములూరు వద్ద క్యాజ్‌వే పూర్తిగా వరద నీటిలో మునిగింది. దాంతో ఎన్టీఆర్ జిల్లాకు తెలంగాణాకు చెందిన మధిర తదితర ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. నందిగామ శివారులో జాతీమరహదారి అనుసంధాన కాసరబాద రోడ్డులో చందాపురం వద్ద, అటు రామన్నపేట రోడ్డులో అడవి రావుల పాడు వద్ద క్యాజ్‌వేలు నీట మునిగాయి. దీంతో ఈ దారుల్లో రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం ఉదయానికి కుడా వరద తగ్గుముఖం పట్టలేదు. విజయవాడలో ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. భారీ వర్షం కాకపోయినా ఎడతెరిపి లేకుండా కురుస్తుండటం వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బెంజ్ సర్కిల్, నిర్మలా సెంటర్, ఆటోనగర్ 100 అడుగుల సెంటర్, విద్యాధరపురం ప్రాంతాల్లో రోడ్లు కాలువల్లా మారాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తోడేస్తున్నారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రకాశం బ్యారేజీలో వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షం కారణంగా వినాయక ఉత్సవాల నిర్వాహణకు ఆటంకం ఏర్పడింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేని వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వినాయక చవితి పండుగ నిర్వహణకు కూడా ఇబ్బందులు తప్పటం లేదు. అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు స్తంభించాయి. పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఇనుపతీగల వద్ద కొండచరియ విరిగిపడింది. అదృష్టవశాత్తు గ్రామానికి కొద్ది దూరంలో పడటంతో ప్రాణ నష్టం తప్పింది. కొండచరియలు విరిగి పడటం వల్ల గిన్నెలకొట్ట -ఇనుపతీగల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. హుకుంపేట మండల కేంద్రంలో ఓ భారీ వృక్షం పాఠశాలపై పడింది. సెలవు రోజు కావడంతో ప్రమాదం తప్పింది. మారేడుమిల్లి మండలం బొడ్లంక వద్ద పెల్లిరేవు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాదాపు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెదబయలు మండలం కిమిడిపల్లి పంచాయతీ వద్ద గేదెగడ్డ పొంగి ప్రవహిస్తోంది. అనకాపల్లి జిల్లాలోని జీ కొత్తపల్లి తురువోలు మార్గంలో మిరాస గడ్డపై వంతెన కూలిపోయింది. కురుస్తున్న వర్షాలకు మిరాస గెడ్డలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఒకవైపు వంతెన వరద ఉధృతికి కోతకు గురైంది. ఆ తర్వాత వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. వంతెన కూలిపోవడంతో ప్రజల రాకపోకలతో పాటు పొలాలకు, పశువుల పాకలకు వెళ్లడానికి రైతులకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలంలో స్థిరంగా వరద ప్రవాహం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో మరో 2 గేట్లు ఎత్తారు. ప్రస్తుతం 8 గేట్ల ద్వారా నాగార్జున సాగర్ కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 2,84,436 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,09,806 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 26,867 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 8 స్పిల్ వే గేట్లను 10 అడుగులు ఎత్తి 2,17,624 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205.22 టీఎంసీలుగా కొనసాగుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఆలానే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపిల్లిని వర్షాల కారణంగా జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. చవితి ఉత్సవాలు వర్షాల్లో జరుపుకుంటున్నారు. వర్షాలు నేపథ్యంలో అమలాపురం కలెక్టరేట్‌తో సహా అమలాపురం, రామచంద్రపురం కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో తీవ్రఅల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ఇది రాబోయే 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ఒడిశా వైపు నెమ్మదిగా కదిలే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో రేపు ..రాష్ట్రంలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 4060కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్ళొరాదని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ ..మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు. సాయంత్రం 5 గంటల నాటికి మన్యం జిల్లా సీతంపేటలో 77మిమీ, కోనసీమ జిల్లా మలికిపురంలో 74.5మిమీ, భీమవరంలో 67.5మిమీ, విజయవాడ పశ్చిమలో 62.5మిమీ, విజయవాడ సెంట్రల్ లో 62మిమీ చొప్పున అధిక వర్షపాతం నమోదైందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఎగువ, మనరాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాలతో వివిధ ప్రాజెక్టుల్లోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీ పరివాహక లోతట్టు ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు... పొంగిపొర్లే నదులు, కాలువలు, వాగులు దాటే ప్రయత్నం/స్నానాలు చేయడం లాంటివి చేయరాదన్నారు. ..వినాయక నిమజ్జనాల్లో నదులు/కాలువల వద్ద హెచ్చరిక బోర్డులను పాటిస్తూ అధికారులకు సహకరించాలని.. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ విజ్ఞప్తి చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..బెజవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద కొనసాగుతున్నది మధ్యాహ్నంలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు,.ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.62 లక్షల క్యూసెక్కులుగా ఉంది. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.



విశాఖలో భారీ వర్షానికి రోడ్డుపై పడిపోయిన చెట్టు



విజయవాడలో దూండీ మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకున్న అనంతరం ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు

### గణనాథుని ఆశీస్సులతో రాష్ట్రం
## సుభిక్షంగా ఉండాలి

### అందరిలో ఐక్యాతా భావాన్ని పెంచే పండుగ వినాయక చవితి.

### రూ.30 కోట్లతో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం: సీఎం చంద్రబాబు

### విజయవాడలో దూండీ మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకున్న సీఎం

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఏపీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని గణపతిని ప్రార్థించానని చెప్పారు. విజయవాడ సితార సెంటర్‌లో దూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల దూండీ మహాగణపతిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... దేశంలో ప్రజలంతా ఘనంగా జరుపుకునే అతిపెద్ద పండుగ వినాయకచవితి అని అన్నారు. గణేష్ చతుర్థి అంటే తనకు చాలా ఇష్టమని, చిన్నతనం నుంచి ఈ పండుగను బాగా చేసుకునే వాళ్లమని అన్నారు. దూండీ గణేశ్ సేవా సమితి నిర్వహించినట్టే తామూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే వారమని సీఎం అన్నారు.. రాష్ట్రంలో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో గణేశ్ ఉత్సవాలు చేసుకోవాలంటే అన్నీ విఘ్నాలే. పండుగ చేసుకోవాలన్నా, మైక్ పెట్టాలన్నా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. కానీ మన ప్రజా ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు లేకుండా గణేశ్ మండపాలను ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీనివల్ల ప్రభుత్వంపై రూ.30 కోట్ల భారం పడుతుంది. అయినప్పటికీ భక్తుల సౌలభ్యం కోసం ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.

## కరిగిపోతున్న ఉత్తరాది

>> కొండచరియలు విరిగిపడటంతో మృతులసంఖ్య వరదల కారణంగా 11 మంది చనిపోయారు. 23 మంది గాయపడ్డారు జమ్ములో అయితే ఒక్కరోజులోనే 368 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయి 70 ఏళ్ల రికార్డులుబ్రేక్‌చేసింది. తావినది వంతెన కూలిపోవడంతో ఈ ప్రభావం జమ్ముగనగరంలో మరింతగా ఉంది. నదిలో ప్రవహిస్తున్న నీటి ఉధృతి కారణంగా వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. చీనాబ్, తావి, జీలం, బసంతర్ వంటి నదులు పొంది ప్రవహిస్తున్నాయి. మాధోపూర్ వంతెనపైకి నీరుచేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంజాబ్‌లో సాధారణం కంటే 1200శాతం వర్షపాతం ఎక్కువ నమోదయింది.

హరియాణాలో 700శాతం ఎక్కువ. హిమాచల్‌లో 550శాతం ఎక్కువ వర్షపాతం నమోదయింది. మరో రెండుమూడురోజులుఈ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక చండీగఢ్ కులు మనాలి జాతీయ రహదారిలో పలుచోట్ల రోడ్లు పైకి కొండచరియలు విరిగిపడ్డాయి. 50 కిలోమీటర్లమేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. రూ.50 కోట్ల విలువైన యాపిల్ పండ్ల వాహనాల్లో మురిగిపోతుండటంతో కుళ్లిపోతున్నాయని వ్యాపారులు, రైతులు వాపోతున్నారు.



# వినాయకచవితి పూజల్లో జగన్

**విజయవాడ. ఆగస్టు28,ప్రభాత వార్తప్రతి నిధి:**వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వినాయకచవితి పూజల్లో పాల్గొన్నారు.వైసిపి కేంద్ర కార్యాలయంలో నిన్న వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ అధినేత, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లంబోదరుడి తొలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నేషుడికి హారతి ఇచ్చి.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. వైఎస్ జగన్ షెడ్యూల్ ప్రకారం.. బుధవారం ఉదయం విజయవాడ రాణిగారితోట వద్ద జరిగే వినాయక పూజలో ఆయన పాల్గొనాల్సి ఉంది. అయితే భారీ వర్షాల కారణంగా ఆ పర్యటన రద్దు అయ్యింది. దీంతో తాడేపల్లి ఆఫీసులో జరిగే పూజలోనే ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్ సహా పార్టీ నేతలు హాజరయ్యారు.

# గోవిందుని వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం తిరుమలగిరులు వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారుచేసింది. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహిస్తారు. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై అన్నమయ్యభవనంలో ఇప్పటికే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి జిల్లా యంత్రాంగంతో కీలక సమావేశం నిర్వహించారు. ఆపదమొక్కులవాడు ..దేవ దేవుడు తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడుతామన్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో

- సెప్టెంబర్ 24న ధ్వజారోహణం
- తొలిరోజే ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు

భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్ఠంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు భక్తులు అశేష సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ప్రోటోకాల్ వివిపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరుచేస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొదలయ్యే తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 24వతేదీన ధ్వజా రోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి. పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.

# తిరుమల సమాచారం

## ఆధ్యాత్మిక భావనతోనే స్వీయనియంత్రణ, క్రమశిక్షణ అలవడుతుంది :మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్

**తిరుమల,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికతతో ఉన్నతమైన విలువలు పెంపొందుతాయని, ఆధ్యాత్మిక భావన తోనే స్వీయనియంత్రణ, క్రమశిక్షణ అలవడుతుందని మహారాష్ట్రగవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ తెలిపారు. కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంతో మనసు ఆధ్యాత్మికం వైపు మరింతగా దారిచూపుతుందన్నారు. స్వామివారి దర్శనం సకల శుభాలు కలుగజేస్తుందని ఆయన ప్రగాఢవిశ్వాసం వ్యక్తం చేశారు. రెండురోజుల తిరుమల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం నైవేద్య విరామ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట రాష్ట్రమంత్రి పి.నారాయణ, టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి, పి.రామమూర్తి, రాజశేఖరగౌడ్, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు. కాగా బుధవారం సాయంత్రం రాధాకృష్ణన్ శ్రీవారి ఉత్సవమూర్తులు మలయప్పస్వామి ఊరేగింపులో పాల్గొని స్వయంగా పల్లకీని మోశారు. పుష్కరిణి హారతిని వీక్షించారు.



EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**e-Tender Notice**

The APEPDCL invites e-Tender for the work of Maintenance of newly constructed APEPDCL Training Institute building at Sagar Nagar, Visakhapatnam by Providing Housekeeping services on floor Area based contract which includes mopping, care taking, Lenin, garden maintenance, electrical & Plumbing maintenance and other related works etc." for a period of Two(2) Years. Further details can be viewed in **www.apeprocurement.gov.in.** Contact Phone No: **0891-2582107**.

Advt-68 **Sd/- Chief General Manager/OCS & Civil**

# వోదాను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న బిఆర్‌నాయుడు

## - వైసిపి నేత భూమన విమర్శలు

**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** క్విడ్‌ప్రో క్రింద బిఆర్‌నాయుడుకి టిటిడి ఛైర్మన్ పదవి వచ్చిందని, ఆ హోదాను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని వైసిపి ఉమ్మడిచిత్తూరుజిల్లా అధ్యక్షుడు ,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. వైసిపి నేతలపై నిరంతరం దూషణలకు దిగుతున్నారని అన్నారు. ఈ పదవి శాశ్వతం కాదనే విషయం బిఆర్‌నాయుడు గుర్తుంచుకోవాలని తెలిపారు. గురువారం ఉదయం పద్మావతిపురంలో భూమన మీడియాతో మాట్లాడారు.తప్పుడు ప్రచారాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయన మారాడన్నారు. నాపైచేసే ఆరోపణలకు సిబిఐ విచారణకైనా సిద్ధమని కరుణాకర్‌రెడ్డి సవాల్ మరోసారి సవాల్ విసిరారు. టిటిడి భూములను పర్యాటకశాఖకు ఎందుకు బదలాయిస్తున్నారని ప్రశ్నించారు. అత్యంత విలువైన భూములను ఎందుకు ఇస్తున్నారన్నారు. నా ప్రశ్నలకు బిఆర్‌నాయుడు నుండి సమాధానాలు రాలేదన్నారు.

# సీనియర్ మహిళా ఐఎఎస్‌పై భూమన విమర్శలు మంచిదికాదు

## - రాజశేఖర్‌రెడ్డి, వైసిపి వల్ల ఆమె నష్టపోయింది - తిరుపతిలో డాక్టర్ చింతామోహన్





**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో అనుభవం, పరిజ్ఞానం ఉన్న సీనియర్ మహిళ ఐఎఎస్ అధికారిణిపై వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేయడం భూమనకు మంచిదికాదని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆమె గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఓ శాఖకు కార్యదర్శిగా పనిచేసిన సమయంలో వైఎస్ ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టడంతో జైలుకెళ్ళి మీ వల్ల నష్టపోయిందని చింతా తీవ్రంగా దుయ్యబట్టారు. ఆమె కులాంతర వివాహం చేసుకున్న గొప్ప ఐఎఎస్ అధికారిణి అన్నారు. గురువారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చింతా మాట్లా డుతూ ఐదేళ్ళు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేయాల్సిన ఆమె ఎంతో విలువైన అవకాశం కోల్పోయిందన్నారు. ఆమెపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తు న్నానన్నారు. టిటిడిలో పనిచేస్తున్న అర్చకులు, ఉద్యోగులకు అలిపిరి వద్ద ఒక్కొక్కరికి ఐదు సెంట్లు స్థలం ఇవ్వాలని 39సార్లు నిరసన తెలిపితే టిటిడి అధికారులు,కూటమి ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆకాశంలో తిరుగుతున్నాడని, భూమిపై ఉన్న మేము ఆయనకు కనిపించడంలేదన్నారు. చంద్రబాబునాయుడు మమ్మల్ని కాస్త చూడవయ్యా అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఊరిలో విమానాశ్రయాలు, సీపోర్టులు కడుతానని అంటున్నావని, తిరుపతిలో ఏం కడతావని చింతా ప్రశ్నించారు. అలిపిరి జూపార్కు రోడ్డులో ముంతాజ్‌కుగానీ, పర్యాటకశాఖకు గానీ భూమి ఇవ్వొద్దని, టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాల్టీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు 20వేలు ఇస్తున్నారని, రుయా ఆస్పత్రిలో పనిచేసే పారిశుధ్యకార్మికులకు ఈనెల నుండి 18,600 రూపాయలు ఇచ్చేందుకు అగ్రిమెంట్ జరిగిందన్నారు. టిటిడిలో పనిచేస్తున్న పారిశుధ్యకార్మికులకు 11,600 రూపాయలు ఇస్తున్నారని, ప్రతినెలా 18,600 రూపాయలువేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని చింతామోహన్ కోరారు.

DEBTS RECOVERY TRIBUNAL
VISAKHAPATNAM
Gr & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

I.A. No.1531/2025 in I.A. No.1532/2025, in I.A. No.1536/2025 in OA.478/2025

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules,**
**State Bank of India, SME, Dondaparthi Branch, Visakhapatnam, Rep.by it's Manager & Authorised Signatory ... Applicant**
**VS**
**M/s. Mani Industries, Rep.by it's Proprietrix: Smt. Chapala Raja Mani, and 2 others**
**To:**
**1. M/s. Mani Industries, Rep.by it's Proprietrix: Smt. Chapala Raja Mani,** W/o. Chapala Sudhakara Rao, Plot No.46 and 43, Gurrampalem Village, APIIC Lands, Pendurthi Mandal, Visakhapatnam - 531173.
**2. Smt. Chapala Raja Mani,** W/o. Chapala Sudhakara Rao, Proprietrix of M/s. Mani Industries, D.No.7-121/32, Sri Sai Nagar, RR Venkatapuram, Visakhapatnam - 530029.
**3. Andhra Pradesh Industrial Infrastructure Corporation Ltd., (APIIC), Rep.by it's Zonal Manager,** Regular Zone, APIIC, Visakhapatnam - 530007. **Regd. Office:** Parishrama Bhavan, 4th Floor, 5-9-58/B, B, Fateh Maidan Road, Basheerbagh, Hyderabad - 500004. **Corporate Office:** APIIC Towers, Plot No.1, IT Parks, Mangalagiri, Guntur District - 522503.

**SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION**

WHEREAS, **I.A. No.1531/2025 in I.A. No.1532/2025, in I.A. No.1536/2025 in OA.478/2025** was listed before Hon'ble Presiding Officer/Registrar on **22/09/2025.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.1,01,12,531.11 Ps** (Application along with copies of documents etc.annexed).
In accordance with sub-section (4) of the section 19 of the Act, you, the defendant are directed as under : -
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **22-09-2025** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this 07th day of July, 2025.**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**

# రాష్ట్రంలో వర్షాలు.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి : హోం మంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్లలో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్ బృందాను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు,కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు.

# త్వరితగతిన భూసేకరణను చేపట్టాలి

## కలెక్టర్ ఆనంద్ ఆదేశం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**జిల్లాలో అవసరమైన భూసేకరణను త్వరితగతిన చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ల్యాండ్ ఎక్విజేషన్పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడికుడి శ్రీకాళహస్తి బ్రాడ్ గేజ్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే భూమిని ఇచ్చిన వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. రైలు ఓవర్ బ్రిడ్జిలు రైలు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలన్నారు. బుచ్చి దగదర్తి రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఏర్పాటు, గిలకపాడు, వీరయ్యపాలెంలో మంచినీటి పైపులైను అదే విధంగా వినుమురులో మంచినీటి పైపులేని ఏర్పాటుపై సమీక్షించారు. ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు బద్వేలు నుంచి నెల్లూరు వర కు ఫేస్ వన్, ఫేస్ టు కింద నేషనల్ హైవే ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణ తదితర అంశాలను చర్చించారు. అవసరమైన చోట అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, రెవిన్యూ డివిజన్ అధికారులు పావని, అనూష వంశీకృష్ణ డిఐఈపిసి మెంబర్ భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VISAKHAPATNAM

Engineering Section /SE (Works-II) / EE (Works-IV)

EXPRESSION OF INTEREST

**Provide services to GVMC for a proposed "Provide Services to GVMC for the proposed "Study Tour for Hon'ble Ward Members on Developmental Activities taken up under Swachh Bharath Mission / Smart City** at Urban Local bodies Jaipur, Jodhpur, Jaisalmeer and Udaipur for a period of 8 days and 7 nights.

The documents containing terms & conditions may be downloaded from website of Further details at http://**www.apeprocurement.gov.in** **(Tender ID : 839798)**

Further details at **Superintending Engineer**, GVMC Main Office, Visakhapatnam, e-mail : **eegvmcpw3@gmail.com,**
**Cell No : 7729995941.** For COMMISSIONER (GVMC)

# సోమశిల, కండలేరు జలాశయాల్లో 100 టిఎంసిల నీటి నిల్వలు

## - మొదటి, రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చాం - నదుల అనుసంధానానికి సిఎం బృహత్తర ప్రణాళిక: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, ఆగష్టు28, ప్రభాతవార్త:** జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టీఎంసీల నీరు నిల్వ ఉండడం నెల్లూరు జిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలోని ప్రధాన జలాశయాలైన సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 90నుంచి 100 టీఎంసీల సమృద్ధి నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఇది రైతాంగానికి జిల్లా ప్రజలకు శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్ధవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నట్లు మంత్రి వివరించారు. దాదాపు ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు సత్యవేడు, శ్రీకాళహస్తిని కలుపుకొని మొదటి పంటకు దాదాపు ఆరు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్లు చెప్పారు. సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్లు అందించినా ఇంకా మిగులు నీళ్లు ఉన్నాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు శ్రీకాళహస్తి కలిపి రెండో పంటకు ఐదు లక్షల 24 వేల ఎకరాలకు , ఒక్క నెల్లూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్లు ఇచ్చినట్లు చెప్పారు. రెండో పంట చివరి దశకు వచ్చిందన్న మంత్రి, మరో 20 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయని చెప్పారు. సోమశిల జలాశయంలో 59 టీఎంసీలు, కండలేరు, తెలుగు గంగలో 35 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నట్లు చెప్పారు. ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. రైతన్నలు కూడా ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకోవాలి గాని అనవసరంగా వృధా చేయకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు.





# భక్తుడి సూచనలతోనే అరవింద్ కంటి ఆస్పత్రిలో నేత్రదానం కేంద్రం

## - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడికి ఓ భక్తుడు "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలో చేసిన అమూల్యమైన సూచనలతోనే తిరుపతిలోని ఎస్వీ అరవింద్ కంటి ఆస్పత్రిలో నేత్రదానం కేంద్రం ప్రారంభించడం జరిగిందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఈ ఆస్పత్రిలో 80శాతం కంటి సమస్యలకు అత్యల్ప ఖర్చుతో ఆధునిక వైద్యసేవలు అందిస్తున్నారని, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (హెచ్‌బిఎస్)అధ్యయనాలు కూడా అరవింద్ నేత్రాస్పత్రిని సామాజిక ఆరోగ్యసేవల్లో ఆదర్శంగా గుర్తించిందన్నారు. గురువారం ఉదయం అరవింద్‌కంటి ఆస్పత్రిలో నేత్రదాన కేంద్రాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ శ్రీవారి భక్తులు,ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదానం చేసి ఎంతోమందికి కొత్తజీవితాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అరవింద్ ఆస్పత్రి ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 9398358828ను విడుదల చేశారు. జాతీయ అంధత్వనివారణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25నుండి సెప్టెంబర్ 8వరకు 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఎస్వీ అరవింద్ కంటి ఆస్పత్రిలో జరుగుతున్నాయన్నారు. శరీరంలోని అన్ని ఇంద్రియాలలో కంటికి ఉన్న ప్రాధాన్యత అత్యంత ఉత్కృష్టమైనదనిఅన్నారు. 2019లో సిఎం చంద్రబాబునాయుడు దూరదృష్టితో శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల చెంత ఆరు ఎకరాల విస్తీర్ణంలో తిరుపతి నగరంలో ఈ సుప్రసిద్ధ కంటి ఆస్పత్రి ప్రారంభించబడినదని గుర్తుచేశారు. మనదేశంలో కంటి మార్పిడి(కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్)కోసం కనీసం ఒక లక్షకళ్ళు అవసరం ఉంటే కేవలం 25వేల కళ్ళే అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)

E Procurement Short Tender Notice

**NIT No. 75/MAU61/736/2025-LEG-MAU61, Dated: 26.08.2025**
Name of Work : Tenders are Invited for Empanelment of Legal Firms for a Period of Two Years

**NIT No. 80/Proc/MAU61-USI0HB(BG)/10/2025-HB-Part (1), Dated: 26.08.2025**
Name of Work : RFP for Selection of an Agency for Conceptualization, Installation and Operation of Experience Centre @ APCRDA Project Office, Amaravati

The bid can be downloaded on AP e-procurement portal from **28.08.2025 to 06.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **06.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **06.09.2025 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

E Procurement Tender Notice

**NIT No. 19/MAU61-USI0HB(OTH)/367/2025-HB Dt.28.08.2025.**
Name of Work: "Providing Un-Skilled workers for attending the services of cleaning and dusting the case records, placing in serial, making them available to the posting section and also other works in the High Court of Andhra Pradesh, Nelapadu, Amaravati for a period of 1 Year"– Estimate Cost **Rs.3,41,26,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025** to **12.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **12.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **12.09.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

E Procurement short Tender Notice (Third Call)

**NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2/3rd call Dt.26.08.2025.**
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units Installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year"– Estimate Cost **Rs.79,50,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025 to 02.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **02.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **02.09.2025 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

**Sd/- Commissioner, APCRDA, Vijayawada.**

# విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాల్లో ప్రజలకు విద్యుత్తు సరఫరా ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని గొట్టిపాటి రవికుమార్ మంత్రి ఆదేశించారు.విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

ఒకటి రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు.

వినాయక విగ్రహాల తరలింపు సమయం లోనూ సిబ్బంది అప్రత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

29-08pg6exHMNWJQEP.qxd/p:29-08pg6exHMNWJQEP.qxd 1/1/02 8:51 AM Page 1



# బసవ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వత పరిష్కారం చూపని డిఆర్ఎస్ఒ

## - బ్రేకింగ్ సమస్యతో గంటలకొద్ది ఆలస్యం
## - ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ప్రయాణికులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28,ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా మైసూరు-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడుతున్న బ్రేక్ ప్రెషర్ డ్రాపింగ్ సమస్య నాలుగు వారాలుగా ప్రయాణికులకు, రైల్వే యంత్రాంగానికి ఆందోళనలను గురిచేస్తోంది. రైల్వే శాఖ ఇంతవరకు యాంత్రిక లోపాన్ని పరిష్కరించకుండా కనీసం గుర్తించకపోవడాన్ని ప్రయాణిఇకులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఈ నెల 5న మైసూరు నుండి బాగల్‌కోట్‌కు బయలుదేరిన నెంబర్ 17307బసవ ఎక్స్‌ప్రెస్‌కు మాండ్యా, మద్దూరు స్టేషన్‌ల మధ్య రైలుకు చెందిన బ్రేక్ ప్రెషర్ డ్రాపింగ్ సమస్య తొలిసారిగా ఆటంకం వెలుగులోకి వచ్చింది. నాటి నుంచి ఈ రైలుకు అడపాదడపా ఈ యాంత్రిక సమస్యవాటిళ్లుతూనే ఉంది. తాజాగా ఈ నెల 26న మంగళవారం రాత్రి బసవ ఎక్స్‌ప్రెస్ అనంతపురం రైల్వే స్టేషన్‌లో మొరాయించడంతో రెండు గంటలపాటు అనంతపురంలోనే నిలిచిపోయింది. బసవ ఎక్స్‌ప్రెస్ 22బోగీలతో తిరుగుతుంది. ప్రాథమిక నిర్వహణ(ప్రైమరీ మెయింటైనెన్స్) మైసూరు కోచింగ్ డిపో,కాగా సెకండరీ మెయింటైనెన్స్‌ను బాగల్‌కోట్ సి అండ్‌డబ్ల్యూ డిపోలు నిర్వహిస్తున్నాయి. ఈ రైలుకు రెండు ఫార్మేషన్ రేక్స్ వినియోగిస్తున్నారు. ఒక రేక్‌ను ఐసిఎఫ్‌కు చెందిన బోగీలు సర్దుబాటు చేసి నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ ప్రయాణీకులకు, రైల్వే సిబ్బందికి అంతుబట్టని సమస్యగా మారిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను లక్నోలోని రైల్వే జాతీయ పరిశోధన సంస్థ అయిన ఆర్‌డిఎస్‌ఒ హుబ్లీ కోచింగ్ డిపోలో అనువణువునా క్షుణ్ణంగా పరిశీలించి రెండో బోగీలలో సమస్యను గుర్తించి మరమత్తుల నిర్వహణ నిమిత్తం హుబ్లీ కోచింగ్ డిపోలోనే ఉంచి,మిగిలిన బోగీలతో కూడిన రేక్‌ను నడిపేందుకు అనుమతించినట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. అయినా బసవ ఎక్స్‌ప్రెస్‌ను బ్రేకింగ్ సిస్టమ్ సమస్యలు పునరావృతం అవుతున్నాయి. యాంత్రిక విభాగంలో నిష్ణాతులైన ఆర్‌డిఎస్ ఒ మెకానికల్ ఇంజనీయర్ల నిపుణుల బృందం ఏం గుర్తించింది, ఏం నిర్ధారించింది, సమస్య పరిష్కారానికి ఏం సలహా సూచనలు చేసిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యాంత్రిక సమస్యతో రైలు గంటల కొద్ది ఆలస్యంగా నిలిపోవడం, అదృష్టవశాత్తు ప్రయాణికుల ప్రాణాలకు ఎలాంటి సమస్య ఏర్పడకుండా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లోకోపైలట్లు,గార్డులు,సిఅండ్‌డబ్ల్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో వ్యవహరించి రైలును ఎలాగోలా నెట్టుకొస్తున్నారు.

# సిఎం చేస్తున్న అభివృద్ధి కృషికి దేవుని ఆశీస్సులు కోరాను :మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమ,చేస్తున్న కృషికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లు ఉండాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని, ,ఇంకా పేదప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంద డానికి అవసరమైన మౌళిక సదు పాయాల కల్పనపై సిఎం పట్టుదలతో అమలుచేసేందుకు చూస్తున్నారన్నారు. గురువారం ఉదయం రవీంద్ర విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



:వినాయక ఉత్సవ పందిరిలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ

# రాష్ట్రంలో వాడ,వాడల గణపతి ఉత్సవాలు

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రవ్యాప్తంగా ఊరూరా, వాడవాడలా గణనాథులు అందంగా విభిన్న రూపాల్లో కొలువుదీరారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు వినాయకుని సేవలో తరించారు. గుంటూరు, విజయవాడలో భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. 16 టన్నుల మట్టితో: విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీనటరాజస్వామి ఆలయం, చిన్న రాజగోపురం ముందు కొలువైన గణపతి స్వామి వార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డూండీ గణేష్ సేవ సమితీ ఆధ్వర్యంలో 72 అడుగుల భారీ గణనాథుడిని విజయవాడ సితార సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఎంపీ కేశినేని చిన్ని కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజను నిర్వహించారు. వినాయకుని అనుగ్రహంతో మంచి కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి అన్నారు. విజయవాడ పటమట దత్తపీఠంలో సామూహిక వినాయక వ్రతాలు నిర్వహించారు. గుంటూరులో 99 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గంగా నది తీరం నుంచి తెచ్చిన 16 టన్నుల మట్టితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. తర్వాత వినాయక స్వామి వ్రతకల్పంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ వినాయకుడిని కర్నూలులో వేడుకున్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో సుప్రసిద్ధ శ్రీ దశభుజ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 14 వ శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయంలో వినాయకుడు 15 అడుగుల ఎత్తు, 12 అడుగుల వెడల్పు, 10 చేతులు కలిగిన ఒకే రాతిలో చెక్కబడి ఉంటది. 1100 ఏళ్ల చరిత్ర కలిగిన స్వామివారు: విశాఖ ఎంపీ సిటీ అతి పెద్ద గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న స్థానికులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాకుళం విజయగణపతి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. దేవాలయంలో రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు శ్రీలక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

# రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదు

## - రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్




**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేయడం సరికాదని ఏపీ మీడియా( ప్రెస్) అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ వ్యాఖ్యానించారు.సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్దాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్దాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. రాజ్యాంగం పేరుతో భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కొన్ని భావస్వేచ్ఛ హక్కుల ద్వారా వచ్చిన హక్కులే మీడియాకు కూడా వర్తిస్తున్నాయని, ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టుబడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టీ. సునీల్ చౌదరి మాట్లాడుతూభారత రాజ్యాంగం ఇచ్చిన భావప్రకటన స్వేచ్ఛతో పాటు దానికి సంబంధించిన బాధ్యతలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

# పోలీస్ కస్టడీకి నిడిగుంట అరుణ



**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఒంగోలు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న లేడీ డాన్ నిడిగుంట అరుణను కోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం కోవూరు పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఈ మేరకు మూడు రోజుల పాటు అరుణను కోవూరు పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులు కీలక సమాచారం చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా రౌడీ షీటర్ జీవిత ఖైదు అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్ ఘటనలో అరుణ కీలకంగా పనిచేయడం విధితమే. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరుణ దగ్గర పూర్తిస్థాయిలో సమాచారం రాబట్టేందుకు కోవూరు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మూడు రోజుల పాటు శ్రీకాంత్ పెరోల్‌కు సంబంధించిన కీలక సాక్ష్యాన్ని సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# కాణిపాకంలో త్వరలో వేదపాఠశాల ప్రారంభం

## - రాష్ట్రంలో 300 ఆలయాలకు పాలక మండలి ఏర్పాటు : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాషంలోని వైధిక యూనిర్సిటీ అనుమతులు తీసుకుని కాణిపాకం దేవస్థానంలో వేదపాఠశాలను ప్రారంభిస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం సుమారు 4 కోట్లు రూపాయలతో అధునాతనంగా నిర్మించిన అన్నప్రసాద వితరణ భవన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం సనాతన ఆచారాలకు, సనాతన ధర్మానికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈమేరకు వైదిక యూనివర్సిటీ అనుమతులు తీసుకుని కాణిపాకంలో త్వరలో వేదపాఠశాల ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో 600 ఆలయాలకు పాలకమండళ్ళను నియమించడం జరిగిందన్నారు. మిగిలిన మరో 300 ఆలయాలకు కూడా పాలక మండలిల ఏర్పాటు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలైన కాణిపాకం,శ్రీకాళహస్తి, శ్రీశైలం, అన్నవరం, దుర్గగుడి, ద్వారకా తిరుమల, సింహాచలం ఆలయాలకు పాలకమండలిల ఏర్పాటుకు సీఎం ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలో ఈఆలయాలకు పాలకమండలిలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే దేవాదాయశాఖలో ఖాళీగా వున్న 500 పోస్టులను త్వరలో భర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాష్ట్రంలోని 5,250 ఆలయాలకు ధూపదీప వైవేద్యం కోసం ప్రతి నెలా 10 వేల రూపాయలు వంతును నిధులను ఆలయాలకు చెల్లిస్తున్నట్లు మంత్రి రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో జరిగే నిత్యకైంకర్యాలు, పూజాధి కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారమే జరగాలని, ఇందులో పాలకమండలిలు, అధికార యంత్రాంగం, ప్రభుత ం కాని జోక్యం చేసుకోకూడదని ప్రభుత్వం జీఓ విడుదల చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా రాష్ట్రం సర్వతోముఖాభివృది సాధించే విధంగా ఆశీర్వాదం అందించాలని స్వామివారికి తాము వేడుకున్నట్లు మంత్రి ఆనం తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్, ఆలయ ఈఓ పెంచల కిషోర్ పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో వేడుకగా వినాయక చవితి ఉత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 28, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం వినాయకచవితి ఉత్సవాలను వేడుకగా నిర్వహించారు. శ్రీ నటరాజస్వామి వారి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ గణపతి స్వామి వారి ఆలయం నందు, కొండపైన చిన్న రాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి స్వామివారికి (మృత్తికా గణపతిని ఇక్కడ ఏర్పాటు), చేసి ఉత్సవాలు ప్రారంభించారు. 27న ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం కార్యక్రమాలను చిన్నరాజగోపురం వద్ద నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరపగా ఇఓ వికె శీనానాయక్ పాల్గొన్నారు. 28 ఉదయం 8 గంటలకు శ్రీ గణపతి హోమం సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరిపించారు. 29 ఉదయం 9.30 గంటలకు పూర్ణాహుతి, సాయంత్రం 5 గంటలకు మృత్తిగా గణపతి స్వామివార్లను నిమజ్జనం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని శ్రీ స్వామివార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలకుసంబంధించిన పనులను గురువారం ఇఓ వికె శీనానాయక్ ప్రారంభించారు. దుర్గాఘాట్ వద్ద నుండి అండర్‌గ్రౌండ్ బ్రిడ్జివద్ద నూతన వాటర్ ప్రూఫ్ రేకుల షెడ్డును నిర్మించారు. దీంతో భక్తులు దుర్గాఘాట్ నుండి కేశఖండనశాలకు సులువుగా చేరుకొనే వసతి కలిగింది.

# రూ.4 కోట్లు నూతన అన్నదాన భవన్ ప్రారంభం

**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా అధునాతనంగా నిర్మించిన అన్నదాన భవన్‌ను మంత్రి ఆనం రామరామనారాయణ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం సుమారు 4 కోట్లు రూపాయలతో అధునాతనంగా నిర్మించిన అన్నప్రసాద వితరణ భవనాన్ని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్‌లతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి నూతన అన్నదాన భవన్‌లోనే అధికారులు, ఎమ్మెల్యేలతో కలసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని అలయాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# కాణిపాకంలో వైభవంగా ధ్వజారోహణం

**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ధ్వజారోహణం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఆలయంలో 21 రోజులుపాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణం, అంకురార్పణ జరిగింది. ఈమేరకు ఉదయం స్వాతినక్షత్రం, శుభ తులాలగ్నం నందు ఉదయం 9.30 గంటల నుండి 10.10 గంటల మధ్య ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాదిదేవతలను ఆహ్వానించేందుకు ధ్వజారోహణం చేయడం ఆనవాయితీ. దుష్ట శకునాలు తగలకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి అంకురార్పణ చేస్తారు. ఉదయం ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి అర్చకస్వాములు ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ప్రధాన ఆలయంలలోని నూతన బంగారు ధ్వజస్థంభం వద్ద విఘ్నేశ్వరపూజ, అనుజ్ఞ, స్థలశుద్ధి, పుణ్యాహావాచనం, వాస్తుశాంతి, నవసంధిబలి, కలశపూజ, మూషికయాగం, ధ్వజపటపూజ, న్యాయాభిషేకం, భావనాభిషేకం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరగడానికి, ఉత్సవాలకు బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ బంగారు ధ్వజస్థంభంపై మూషికపటాన్ని ఎగురవేశారు. అనంతరం బంగారు ధ్వజస్థంభానికి పాలు, పెరుగు వంటి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు చతుర్వేద పారాయణం చేసి మరోమారు ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈమేరకు అర్చకులు గ్రామ సమీపంలో పుట్ట మన్ను సేకరించి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో అంకురార్పణ గావించారు. ఈ యాగశాలలో నవరాత్రి దీక్షాహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చక స్వాములు అష్టోత్తర కలశాలను (108) ఏర్పాటు చేసి పూజలు చేసి కలశస్థాపన, అగ్నిప్రతిష్టహోమం నిర్వహించారు.

అనంతరం బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడానికి కంకణబద్ధులై ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు ఆచార్య రక్షాబంధనాన్ని ధరించారు.

# ఎపి - ఒరిస్సామధ్య స్తంభించిన రవాణా

## చింతూరు ఏజెన్సీలో అధికారుల హై అలర్ట్ - భద్రాచలం వద్ద మళ్లీ పెరుగుతున్న గోదావరి



చింతూరు వద్ద శబరి నది ఉగ్రరూపం

**చింతూరు ఆగస్టు 27 ప్రభాతవార్త** గత మూడురోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న కుంభ వృష్టితో చింతూరు వద్ద శబరి నది ఉగ్రరైపం భయపెడుతుంది.గురువారం ఉదయం ఆరుగంటల చింతూరు వద్ద 38.5అడుగులు ఉన్న శబరి నది నీటి మట్టం సాయంత్రానికి కాస్త తగ్గి 36.5అడుగులకు చేరింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం క్రమ క్రమంగా పెరుగుతుంది.గురువారం సాయంత్రం భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 38.3అడుగులు ఉండగా తెల్లవారే కల్ల భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 48 అడుగులు దాటవచ్చని ప్రచారం జరుగుతుంది. శబరి నది వరద స్థాయి భయపెడుతుంటంతో అ ది . క ా ం ి ు ల ు అప్రమత్తమయ్యారు.ఎపి-ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 వరద నీటిలో మునిగిపోయింది.రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి. చింతూరు మండలం నిమ్మలగూడెం-కుయుగూరు గ్రామాల మధ్య జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై లారీ వరదనీటిలో మునిగిపోయింది.శబరి ఎగువ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజాము నుండి రాత్రి 8గంటల వరకు,గురువారం కూడా ఎడతెరిపి లేకుండా కుంభ వృష్టి కురిసింది.ఇప్పటికే శబరి నది ఎగువ ప్రాంతాల్లో ఉన్న ఒరిస్సా తీరానికి ఆనుకోని వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఎర్పడింది.దాంతో ఒరిస్సా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.తెలంగాణాలోని దాదాపు అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం కేవలం పెరుగుతుండటంతో శబరి పరివాహ ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉంది.శబరినదిలో ప్రమాదకరస్థాయిలో వరదనీరు వచ్చిచేరుతుండటంతో అదే స్థాయిలో గోదావరిలో వరదనీరు పెరుగుతుండటంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది.అయితే మహారాష్ట్రతో పాటు గోదావరి ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టి కారణంగా గోదావరి ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి.ఛత్తీస్‌ఘఢ్‌లో ఇంద్రావది నది ప్రమాదకర స్థాయిలో జగ్దల్‌పూర్ వద్ద 5.40మీటర్లు కాగా ప్రస్తుతం 5.20 నుంచి కాస్త తగ్గుముఖం పట్టినట్టు స్థానికులు తెలిపారు.అయితె శబరి నది ఉగ్రరూపంతో చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాన్ని కలిపే రహదారి మొత్తం నీటమునిగిపోయింది.దాదాపు వంద గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.శబరి నదికి ఉపనది అయిన సీలేరు నదిపై ఉన్న దాదాపు ఆరు భారీ ప్రాజెక్టుల్లో పెద్దగా నీటి నిలువలు లేవని,ప్రస్తుతానికి ప్రమాదం ఏమి లేదని అధికారులు సూచిస్తున్నారు.అయినా గురువారం శబరి నది వరద స్థాయిని పరిశీలిస్తున్న అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతె సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళలని ఉదయం నుంచి మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.2006లో కూడా ఇదే స్థాయిలో శబరి నదికి వరదపోటు రావటంతో ప్రజలు సామాన్లు తరలించే అవకాశం లేకుండా పోవటంతో అప్పట్లో ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూశారు.అలాంటి పరిస్థితి పునఃరావృతం అవుతుందేమో అనే భయం ఈ ప్రాంత ప్రజలను భయపెడుతుంది.అయితె 5రోజుల పాటు దాదాపు తెలంగాణా,మహారాష్ట్రా, ఛత్తీస్‌ఘఢ్,ఒరిస్సా,ఎ పిలకు భారీ వర్ష సూచనను వాతావరణ శాఖ ఇప్పటికే జారీ చేసింది.గోదావరి ఎగువ ప్రాంతాల నుంచి దిగువ ప్రాంతానిక వరద చేరటానికి రెండు మూడు రోజులు పట్టే అవకాశం ఉండటంతో వరద ప్రమాదం ప్రస్తుతానికి ఉండక పోవచ్చని ముంపు ప్రాంతాల ప్రజలు అంచనా వేస్తున్నారు.

# భారీ వర్షాలపై తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ ఆందోళన

## సహాయకచర్యలు చేపట్టాలని కెటిఆర్‌కు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** రాష్ట్రంలో అతి భారీ వర్ష సూచన తెలంగాణలో కురుస్తున్న కుండపోత వర్షాలు, వరదల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులను ఆదేశిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కీలక సూచనలు చేశారు. వరద తీవ్రత ఎక్కువగా ఉన్న పలు జిల్లాల పార్టీ నేతలతో ఆయన స్వయంగా ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా నిలిచి, అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులను వెంటనే రంగంలోకి దించాలని కేటీఆర్‌కు స్పష్టం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం సహా అనేక జిల్లాల్లో వరదల కారణంగా నివాస ప్రాంతాలు నీట మునగడం, రహదారులు తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు, చెరువుల నుంచి నీరు పోటెత్తడంతో వందలాది ఎకరాల్లో పంటలు నాశనమై ఇసుక మేటలు వేశాయని, ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు, రాష్ట్రంలో నేడు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

29-8Pg5.qxd:29-8Pg5.qxd 1/1/02 6:36 AM Page 1




# 'నోబెల్' కోసం ట్రంప్ స్వయంగా లాబీయింగ్!

## ఆయనను శాంతి దూతగా చిత్రించేందుకు నడుం బిగించిన కేబినెట్ సభ్యులు



**వాషింగ్టన్, ఆగస్టు 28:** ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన కేబినెట్‌సభ్యులు మునుపెన్నడూ లేని విధంగా తీవ్రంగా ప్రయత్నిస్తుండటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. బహుమతి కోసం ఏకంగా అధ్యక్షుడే రంగంలోకి దిగి బహిరంగంగా లాబీయింగ్ చేయడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అక్టోబర్‌లో విజేతను ప్రకటించేందుకు నోబెల్ కమిటీ చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ట్రంప్‌ను ఒక శాంతి దూతగా చిత్రీకరించేందుకు ఆయన కేబినెట్ సభ్యులు నడుం బిగించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ నోబెల్ బహుమతికి మీరే అత్యంత అర్హులైన అభ్యర్థిఅని ట్రంప్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు, లేబర్‌సెక్రటరీ లోరి ఛావేజ్ డి రేమర్ తన కార్యాలయంలో ట్రంప్ భారీ ఫ్లెక్సీని ఏర్పాటుచేసి ఆయనను అమెరికా కార్మికుల కోసం వచ్చిన పరివర్తనాత్మక అధ్యక్షుడని కొనియాడారు. ట్రంప్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించిందని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. ఈ ప్రశంసల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ లాబీయింగ్ మరో స్థాయికి చేరింది అనడానికి ట్రంప్‌స్వయంగా చేసిన ఫోన్ నిదర్శనం. గతనెలలో ఆయన నార్వే ఆర్థిక మంత్రికి ఫోన్ చేసి టారిఫ్ చర్చల మధ్యలో నోబెల్ నామినేషన్ గురించి నేరుగా ప్రస్తావించినట్లు నార్వేజియన్ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు, ట్రంప్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ ఘాటుగా స్పందిస్తూ అమెరికన్ పౌరులపై మెరైన్లను ప్రయోగించిన వ్యక్తికి శాంతి బహుమతి ఇవ్వడం సరికాదు. ఆయన దేశానికి శాంతిని కాదు, యుద్ధ వాతావరణాన్ని తెచ్చారని ఆరోపించారు. ఇజ్రాయెల్ జర్నలిస్ట్ గిడియాన్ లేవీ మరో అడుగు ముందుకేసి ట్రంప్ స్థానం నోబెల్ అవార్డు వేదికపై కాదు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులోనని ఎద్దేవాచేశారు. ఈ విమర్శలకు బలం చేకూరుస్తూ, నార్వే నోబెల్ కమిటీలోని ఐదుగురిలో ముగ్గురు సభ్యులు ట్రంప్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ట్రంప్ తన రెండవ సారిపదవీకాలంలో అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారు, మీడియాపై వందకు పైగా దాడులు చేశారని కమిటీచైర్మన్ జోర్గెన్ ఫ్రైడ్నెస్ పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్‌కు శాంతి బహుమతి దక్కే అవకాశాలు దాదాపు లేనట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఒక బహుమతి కోసం అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి, ఆయన కేబినెట్ ఇంత బహిరంగంగా లాబీయింగ్ చేయడం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.



# భారత్ సరే అంటే 25 శాతం సుంకాలే!

## రష్యానుంచి చమురు కొనుగోలును నిలిపివేయాలంటున్న అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 28:** రష్యానుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సుంకాల మోత మోగిస్తున్న అమెరికా తన అక్కసు వెళ్లగక్కింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఇండియానే కారణమని శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. దీనిని 'మోడీ యుద్ధంగా' అభివర్ణించారు. రాయితీపై భారత్ ముడిచమురు కొనుగోలు చేయడమే మాస్కో దూకుడుకు ఆజ్యం పోసిందని ఆయన విమర్శించారు. భారత్ చర్యల వల్ల అమెరికా పన్ను చెల్లింపుదారులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తే.. అమెరికా విధిస్తున్న సుంకాలను 25శాతం తగ్గించుకోవచ్చని చెప్పారు. భారత్‌పై అమెరికా విధించిన 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో బ్లూమ్‌బెర్గ్ టెలివిజన్‌తో పీటర్ నవారో మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ.. ఇరు దేశాల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే.. భారత్ కూడా అందుకు సహకరించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒకవేళ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును నిలిపివేస్తే.. 25 శాతం సుంకాలను పునరుద్ధరిస్తారా? అని ప్రశ్నించగా.. భారత్ ఆ దిశగా చర్యలు తీసుకున్న తర్వాతి రోజు నుంచే 25 శాతం సుంకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. భారత్ తీరు ఆశ్చర్యంగా ఉందని, ప్రధాని మోడీ వంటి పరిణతి చెందిన నాయకుడు ఎందుకలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యాకు భారత్ పరోక్షంగా సాయం చేస్తోందని పీటర్ ఆరోపించారు. రాయితీపైపెద్ద మొత్తంలో ఇండియా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ మొత్తాన్ని మాస్కో ఉక్రెయిన్‌ను అణిచివేసేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. పీటర్ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఇదే తొలిసారి కాదు. రష్యా ముడి చమురును శుద్ధి చేస్తూ న్యూఢిల్లీ రిఫైనరీ భారీ లాభాలను ఆర్జించిందని గతవారం నవారో విమర్శించారు. భారత్ అమెరికాకు విక్రయిస్తున్న వస్తువుల ద్వారావచ్చిన సొమ్మును రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు వినియోగిస్తోందని తద్వారా భారీ లాభాలు ఆర్జిస్తోందని ఆరోపించారు. రష్యా ఆ సొమ్మును ఉక్రెయిన్ వినాశనానికి వాడుతోందని దుయ్యబట్టారు.

## 17వ బిడ్డకు జన్మనిచ్చిన రాజస్థాన్ మహిళ

**జైపూర్, ఆగస్టు 28:** ఒక మహిళ 55 ఏళ్ల వయస్సులో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ బిడ్డను ప్రసవించింది. ఆమెకు 17వ కాన్పు అని తెలుసుకుని డాక్టర్లు షాకయ్యారు. అయితే 17 మంది సంతానంలో పుట్టిన వెంటనే ఐదుగురు పిల్లలు మరణించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లీలావాస్ గ్రామానికి చెందిన కవారా రామ్ భార్య అయిన 55 ఏళ్ల రేఖ బుధవారం జాడోల్ బ్లాక్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. కాగా, కవారా, రేఖ దంపతులు ఇప్పటి వరకు 17 మంది పిల్లలను కన్నారు. అయితే నలుగురు మగ, ఒక ఆడ బిడ్డపుట్టిన వెంటనేమరణించారు. ప్రస్తుతం ఈ దంపతులకు 12 మంది పిల్లలు ఉన్నారు. ఏడుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. 11 మందికి పెళ్లిళ్లు కావడంతోపాటు ఒక్కొక్కరికి ఇద్దరు నుంచి ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీంతో 17వ బిడ్డకు రేఖ జన్మనివ్వకముందే ఆమెకు మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు.

# కీవ్‌పై 598 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా



**కీవ్, ఆగస్టు 28:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఆగడం లేదు. ఆ రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ఓ వైపు అమెరికా ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఫలితం పెద్దగా కనిపించడం లేదు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంపై గురువారం రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 598 డ్రోన్లు, 31 తేలికపాటి క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్సు వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో 12మంది ప్రాణాలు కోల్పోగా.. 48 మందికి గాయాలైనట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మృతుల్లో 2, 14, 17 యేళ్ల వయసున్న ముగ్గురు చిన్నారులుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. మూడేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయతానలు చేస్తున్నారు. ఇరు దేశాల అధ్యక్షులతో మంతనాలు సాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్న క్రమంలో ఇటీవల రష్యా చేపట్టిన అతిపెద్ద దాడి ఇదే. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. తాజా ఘటనను ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. చర్చలకు రాకుండా రష్యా బాలిస్టిక్ క్షిపణులను వినియోగిస్తోందని మండిపడ్డారు. 'శాంతిని కోరుకునే యావత్ ప్రపంచం తాజా ఘటనపై స్పందించారు. గతంలో చాలామంది శాంతి మంత్రం జపించారు. ఇప్పుడు మాత్రం మిన్నకుండిపోతున్నారు.' అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

కీవ్ నగరంలోని దాదాపు 20 ప్రాంతాల్లో డ్రోన్ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. సుమారు 100 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. మరోవైపు 563 డ్రోన్లను, 26 క్షిపణులను విజయవంతంగా నేల కూల్చినట్లు ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ వెల్లడించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పెంపు సహా, మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ కూడా ప్రస్తావించారు. 'యుద్ధాన్ని ముగించేందుకు ఇచ్చిన అన్ని గడువులను రష్యా ఇప్పటికే అతిక్రమించింది. ఇరు దేశాల మధ్య శాంతి కుదిర్చేందుకు చేసిన దౌత్య ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి' అని అన్నారు. జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా చేసిన ప్రతిపాదనను పుతిన్ తిరస్కరించడంపై ఇటీవల ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యక్ష చర్చలకు షెడ్యూలు ఖరారు కాకపోతే రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని గత శుక్రవారం ట్రంప్ వ్యాఖ్యానించారు.

మరోవైపు గురువారం రాత్రి ఉక్రెయిన్‌కు చెందిన 102 డ్రోన్లను నేల కూల్చినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలోని నైరుతి భాగమే లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు దిగుతున్నట్లు పేర్కొంది. క్రాస్‌నోడార్ ప్రాంతంలోని అఫిప్‌స్కీ చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికారణంగా మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమర రీజియన్‌లోని మరో చమురు శుద్ధి కేంద్రంపైనా ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసినట్లు తెలుస్తోంది. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసేందుకు..చమురుశుద్ధి కేంద్రాలనే ఉక్రెయిన్ ప్రధానంగా ఎంచుకుంటోంది.

## స్కూటీపై పడిన కంటైనర్.. ముగ్గురు మృతి

**అమ్మదాబాద్, ఆగస్టు 28:** హైవేపై వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ అదుపుతప్పి అటుగా వెళ్తున్న స్కూటర్‌పై పడింది. దీంతో స్కూటర్‌పై ఉన్న ముగ్గురు యువకులు దానికింద నలిగి నుజ్జయి మరణించారు. గుజరాత్‌లోని కచ్‌జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం ముంద్రా-అంజార్ హైవేలోని ఖేడోయ్ గ్రామం సమీపంలో వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ బోల్తా పడింది. ట్రాలీ వాహనంనుంచి ఊడిన కంటైనర్ అటుగావెళ్తున్న యాక్టివా స్కూటర్‌పై పడింది. దానిపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు భారీ కంటైనర్ కింద నలిగి నుజ్జునుజ్జయి మరణించారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. క్రేన్‌ను రప్పించి కంటైనర్‌ను తొలగించారు. దాని కింద పడి నలిగి మరణించిన ఇద్దరిని నాయిక్తి, అభిషేక్‌గా గుర్తించారు.

## బీహార్ మంత్రిని వెంటాడిన గామస్తులు!

**పాట్నా, ఆగస్టు 28:** మంత్రి తీరుపై జనం ఆగ్రహించారు. గ్రామ సందర్శనకు వచ్చిన ఆయనపై దాడికి ప్రయత్నించారు. తప్పించుకుని పారిపోయిన మంత్రిని కిలోమీటరు దూరం వరకు వెంబడించి తరిమారు. ఎన్డీయే పాలిత బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. గతవారం రోడ్డు ప్రమాదంలో 9 మంది వ్యక్తులు మరణించారు. ఈ నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి బుధవారం ఉదయం జోగిపూర్ మలవాన్ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపేందుకు వారి ఇళ్ల వద్దకు వెళ్లారు. కాగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేను వారు చుట్టుముట్టారు. గ్రామాన్ని ఆలస్యంగా సందర్శించడం, బాధిత కుటుంబాలపట్ల సానుభూతి చూపకపోవడం, ఎలాంటి పరిహారం ఇవ్వకపోవడంపై జనం ఆగ్రహించారు. అధికారజెడియూనేతలపై దాడికి ప్రయత్నించారు. జనందాడినుంచి మంత్రి తప్పించుకోగా ఆయన బాడిగార్డు గాయపడ్డాడు. అనంతరం మంత్రి శ్రావణ్ కుమార్ తన కాన్వాయ్ వరకు పరుగెత్తారు. వాహనాల్లో పారిపోతున్న మంత్రి, ఎమ్మెల్యేను కిలోమీటరు దూరం వరకు గ్రామస్తులు వెంబడించి తరిమారు. అప్రమత్తమైన పోలీసులు జనాన్ని చెదరగొట్టారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

# గల్వాన్ తర్వాత తొలిసారి జిన్‌పింగ్, మోడీ ద్వైపాక్షిక భేటీ!



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఆదివారం ఈ ద్వైపాక్షిక భేటీ జరగనుంది. జపాన్‌లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోడీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసి) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు.

ఈ సమావేశం అనంతరం ప్రధాని మోడీ స్పందిస్తూ, గతేడాది అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నానని 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు. ప్రధాని మోడీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జూఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేసినట్లు పిఎంఓ వెల్లడించింది.

# సంక్షిప్తంగా..

## నేపాల్‌లో పెరుగుతున్న కలరా కేసులు



**ఖాట్మండు:** నేపాల్‌లోని పార్సా జిల్లాలో కలరా వ్యాధి వ్యాపిస్తున్నది. వారం నుంచి ఆ కేసులు ఎక్కువయ్యాయి. ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందారు. సుమారు 300 మంది అతిసారంతో అస్పత్రి పాలయ్యారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నది. శుక్రవారం నుంచి బిర్‌కుంజ్ మెట్రోపాలిటన్ సిటీ ఆస్పత్రిలో డయేరియా వ్యాధి లక్షణాలతో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ర్యాపిడ్ టెస్టుల ద్వారా కలరా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. యాంటీజెన్ పరీక్షలో విబ్రియో కలరా 01 పాజిటివ్‌గా వస్తున్నారు. కాఠ్మాండులోని సెంట్రల్ ల్యాబ్ కూడా ఈ వ్యాధిని ధ్రువీకరించింది. కలరాకు చెందిన సీరో టైప్ బ్యాక్టీరియా వల్ల బంగ్లాదేశ్‌లోనూ తీవ్ర స్థాయి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నట్లు బిర్‌గుంజ్ ఆస్పత్రి డాక్టర్లు అంచనా వేశారు. బిర్‌గుంజ్‌లోని కొన్ని వార్డుల్లో కేసులు అధికంగా ఉన్నాయి. కొందరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురవుతున్నట్లు తెలుస్తోంది.

## అమెరికా ఉత్పత్తుల విక్రయాలపై పంజాబ్ వర్సిటీ బ్యాన్!

**అమృత్‌సర్, ఆగస్టు 28:** అమెరికా విధించిన భారీ దిగుమతి సుంకాలకు వ్యతిరేకంగా పంజాబ్‌కు చెందిన ఓ ప్రముఖ విశ్వవిద్యాలయం సంచలన నిర్ణయం తీసుకుంది. తమ క్యాంపస్‌లో కోకాకోలా, పెప్సీ వంటి అమెరికన్ శీతల పానీయాల అమ్మకాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్ష వైఖరికి నిరసనగా దీనిని స్వదేశీ 2.0 ఉద్యమంగా అభివర్ణించింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారతీయ వస్తువులపై అమెరికా ఏకంగా 50 శాతం సుంకాలను విధించింది. పెంచిన ఈ సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పియూ) ఈ నిరసనకు పిలుపునిచ్చింది. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ వర్సిటీలలో ఒకటైన ఎల్‌పియూ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వర్సిటీ ఛాన్సలర్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ స్పందించారు. అమెరికా చర్యను ఆర్థిక దౌర్జన్యంగా ఆయన అభివర్ణించారు.

## కిడ్నాప్ కేసులో కేరళ నటికి ఊరట!

**తిరువనంతపురం, ఆగస్టు 28:** కిడ్నాప్, దాడి కేసులో ప్రముఖ నటి లక్ష్మీ మీనన్‌కు కేరళ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఓ ఐటీ ఉద్యోగిని అపహరించి, దాడి చేశారన్న ఆరోపణలపై ఆమెతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 17 వరకు ఆమెను అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశిస్తూ ఉన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కొచ్చిలోని వెలాసిటీ అనే పబ్‌లో లక్ష్మీమీనన్ స్నేహితులకు, ఓ ఐటీ ఉద్యోగికి మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం పబ్ నుంచి బయటకు వచ్చిన ఆ ఉద్యోగి కారును రైల్వే బ్రిడ్జి సమీపంలో అడ్డగించి, వాహనంలో నుంచి బలవంతంగా బయటకు లాగారని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనను దుర్భాషలాడుతూ వారి కారులోకి ఎక్కించుకుని, దాడికి యత్నించి, ఆ తర్వాత అర్ధరాత్రి వదిలిపెట్టారని ఆరోపించాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు లక్ష్మీమీనన్‌తో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అదే సమయంలో ఈ గొడవకు సంబంధించిందంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## బిక్షాటనను నిషేధించిన మిజోరం

**ఐజ్వాల్, ఆగస్టు 28:** మిజోరం రాష్ట్రాన్ని యాచకులు లేని ప్రాంతంగా మార్చే దిశగా అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ రూపొందించిన మిజోరం యాచక నిషేధ బిల్లు, 2025ను అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. కేవలం నిషేధించడమే కాకుండా, యాచకులకు పునరావాసం కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న సైరంగ్‌సిహ్ము రైల్వే లైన్ ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబర్ 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలు మార్గాన్ని ప్రారంభించనున్నారు. కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే ఇతర రాష్ట్రాల నుంచి యాచకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ముందస్తు చర్యగా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం, ప్రభుత్వం ఒక రిలీఫ్ బోర్డును, ఒక రిసీవింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. భిక్షాటన చేస్తూ పట్టుబడిన వారిని ఈ కేంద్రంలో తాత్కాలికంగా ఉంచి, 24 గంటల్లోగా వారి స్వస్థలాలకు లేదా వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపిస్తారు. పునరావాసం కల్పించి, రాష్ట్రాన్ని యాచక రహితంగా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు.

# భారత్‌పట్ల ట్రంప్ వైఖరిపై డెమొక్రాట్ల ఫైర్!

**వాషింగ్టన్, ఆగస్టు 28:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై స్వదేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న చైనా వంటి దేశాన్ని వదిలేసి, కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడంపై డెమొక్రాటిక్ పార్టీకి చెందిన హౌస్ ఫారిన్ అఫైర్స్ కమిటీ తీవ్రంగామండిపడింది. ట్రంప్‌నిర్ణయాలు అమెరికా ప్రయోజనాలకు, భారత్‌తో దశాబ్దాలుగా నిర్మించుకున్న సంబంధాలకు హానికరమని ఆరోపించింది. భారత దిగుమతులపై ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అమెరికన్లనే నష్టపరుస్తున్నాయని, రెండు దశాబ్దాలుగా ఇరు దేశాలు నిర్మించుకున్న బలమైన సంబంధాలను దెబ్బతీస్తున్నాయని డెమొక్రాట్లు ఆరోపించారు. ఇదంతా చూస్తుంటే అసలు సమస్య ఉక్రెయిన్ కాదేమో అనిపిస్తోందంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక ప్రకటనలో విమర్శించారు. రష్యా నుంచి అత్యధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి, కేవలం భారత్‌పైనే దృష్టి పెట్టడం గందరగోళ విధానమని వారు వెల్లడించారు. చైనా ఇప్పటికీ రాయితీధరలకు రష్యా చమురును కొనుగోలు చేస్తూనే ఉందని, కానీ ఆ దేశంపై ఎలాంటి చర్యలు లేవని వారు గుర్తుచేశారు. రష్యా చమురు వాణిజ్యానికి ముడిపెడుతూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరాయి.

ఈ నిర్ణయంతో సుమారు 48.2 బిలియన్‌డాలర్ల విలువైన భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతుందని మోదీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ చర్య వల్ల అమెరికాకుజరిగే ఎగుమతులు వాణిజ్యపరంగా లాభదాయకం కావని, ఇది దేశంలో ఉద్యోగ నష్టాలకు, ఆర్థిక వృద్ధి మందగమనానికి దారి తీయవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్ వస్తువుల వంటి కొన్ని కీలక రంగాలకు ఈ అదనపు సుంకాల నుంచి అమెరికా మినహాయింపు ఇవ్వడం భారత్‌కు కొంత ఊరటనిచ్చేఅంశం. గత కొన్నేళ్లుగా భారత్‌అమెరికా వాణిజ్య సంబంధాలు విస్తరిస్తున్నప్పటికీ, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయ, డెయిరీ రంగాల్లో తమకు మరింత ప్రాధాన్యత కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తుండటంతో వాణిజ్య ఒప్పంద చర్చలు నిలిచిపోయాయి.

## విదేశీ విద్యార్థులకు నాలుగేళ్లవరకే అనుమతి!

### స్టూడెంట్ వీసాలపై ఆంక్షలు పెంచిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 28:** అమెరికాలో చదువుకుంటున్న, ఉన్నత చదువుల కోసం వెళ్లే ప్రయత్నాల్లో ఉన్న విద్యార్థులకు ట్రంప్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే వీసాలపై పలు ఆంక్షలు అమలు చేస్తున్న అమెరికా తాజాగా మరో కీలక సవరణకు ప్రతిపాదనలు చేసింది. విదేశీ విద్యార్థులు తమ దేశంలో ఎక్కువ కాలం ఉండిపోకుండా కట్టడి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, ఎక్స్చేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీచేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. స్టూడెంట్ వీసాపై వచ్చిన వారు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా నిబంధనలకు సవరణ చేయనుంది. ప్రస్తుతం ఎఫ్1, జే-1 వీసాలకున్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటును కుదించనున్నట్లు సమాచారం. ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్‌వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. విదేశీ విద్యార్థులకు డ్యూరేషన్ ఆఫ్ స్టే వెసులుబాటు వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు, అమెరికన్ల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని పేర్కొంది.

# ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరు

## 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**పాట్నా, ఆగస్టు 28:** 'ఓట్ చోర్ - గద్దీ ఛోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్‌యాత్ర' చేపట్టిన కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపి, ఎన్నికల సంఘంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తమ ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరన్నారు. ఓటర్ల జాబితా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆక్షేపించారు. అందులో ఎక్కువ మంది బడుగు బలహీన వర్గాల వారే ఉన్నారని అన్నారు. సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో ఆయన మాట్లాడుతూ 'ఓట్ చోరీ' గురించి రానున్న రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని అన్నారు. ఎన్నికల సంఘం, బిజెపి కుమ్మక్కైఓట్లను దొంగిలించాయి. గతంలో మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటకలో ఇదే పంథా కొనసాగించారు. ఇప్పుడు బీహార్ వంతు. కానీ, ఇక్కడి ప్రజలు దీన్ని సహించరు అని అన్నారు. యాత్రలో భాగంగా స్థానిక సీతాదేవి ఆలయాన్ని రాహుల్ సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధాన మంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు.

Main tab page 8_Main tab page 8.qxd 8/29/2025 12:13 AM Page 1



## విద్యార్థినీలపై లైంగిక వేదింపులు సహించేది లేదు

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయిపాటి శైలజ**



**అనకాపల్లి, ఆగస్ట్ 28, ప్రభాతవార్త**

విద్యార్ధినీలపై లైంగిక వేధింపులకు పాల్పడితే సహించేది లేదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయిపాటి శైలజ అన్నారు. గురువారం ఆమె అనకాపల్లి జిల్లా పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ కళాశాలలో విద్యార్థిని పట్ల లెక్చరర్ అనుచితంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. బాధిత విద్యార్థినిని స్వయంగా కలిసి మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసారు. సదస్సులో మహిళా కమిషన్ చైర్పర్సన్ మాట్లాడుతూ విద్యార్థినీలు ఇలాంటి సంఘటనలు కాలేజీలలో కాని తమ పరిసర ప్రాంతాలలో కాని వేరెక్కడైన ఎదురైనప్పుడు ధైర్యముగా వుండాలనీ, చట్టాలపై అవగాహన ఉన్నట్లయితే ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని, కావున ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహనకల్పించుకోవాలని అన్నారు. అలాగే మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా అందించే సేవలు గురించి, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ద్వారా కల్పించబడే చట్టాలు గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే భేటీ బచావో భేటీ పడావో ప్రాముఖ్యత గురించి, బాల్య వివాహాల నిర్మూల గురించి అవగాహన కల్పించారు. మహిళలకు భద్రత విషయంలో ఏ రకమైన ఇబ్బంది కలిగి వారి ఇబ్బందిని బట్టి ఏ ఏ డిపార్ట్మెంట్స్ ఎలాంటి సర్వీసెస్ ఇస్తున్నాయి అనే విషయాల మీద అవగాహన కల్పించారు. ఇదిలా ఉండగా బాధితరాలిని పరామర్శించే సమయంలోనే మరో ఇద్దరు విద్యార్థినులు లెక్చరర్ వేధింపులు, ప్రవర్తనపై శైలజకు ఫిర్యాదు చేశారు. అతనికి అత్యంత కఠిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని చైర్ పర్సన్ ని విద్యార్థినులు కోరారు. అయితే ఇప్పటికే ఆ లెక్చరర్ పై పోక్సో కేసును నమోదు చేశామని శైలజ తెలిపారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆమె ఆదేశించారు. బాలికలు సైతం అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సమస్య వచ్చినా మహిళా కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం, ఆగస్టు 28,ప్రభాతవార్త**

జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర గురువారం విశాఖలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. అల్లూరి విగ్రహమును బహుకరించారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు సూర్యచంద్ర తెలిపారు.

## నర్సీపట్నం శ్రీసూకాంబిక అమ్మవారి ఆలయ కమిటీ ఏర్పాటు



**నర్సీపట్నం,ఆగస్టు 28,ప్రభాతవార్త**

నర్సీపట్నం అబీద్ సెంటర్లో గల శ్రీశ్రీశ్రీసూకాంబిక అమ్మవారి ఆలయ కమిటీని గురువారం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, దేవాదాయ శాఖ ఈవో సాంబశివరావు సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ కండవాలు. కప్పి కమిటీ సభ్యులను పరిచయం చేశారు. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ గా కొరుప్రోలు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్గా దాడి శ్రీను బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులందరినీ ఈవో సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

## బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతాం



**నర్సీపట్నం,ఆగస్టు 28,ప్రభాతవార్త**

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమంలో పోలీస్ కాల్పుల్లో వీర మరణం పొందిన కామ్రేడ్ రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిలకు పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ 2000 ఆగస్టు 28న ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం రాజధాని హైదరాబాద్లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నేటికీ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమైందన్నారు. సిపిఎం నాయకులు ఎల్.గౌరి మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపుకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటం చంద్రబాబును గద్దె దింపిందన్నారు. నేడు అదే చంద్రబాబు ఎన్నికల్లో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి అధికారంలో కి వచ్చేక అమలకు పూనుకోవడం సరికాదన్నారు, ఈ స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని విరమించుకోకపోతే మరో విద్యుత్ పోరాటాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సీపీఎం నాయకులు కేవి.సూర్యప్రభ, డి.శివ, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. గురుబాబు, జీ. ఫణీంద్ర, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో రికార్డు సృష్టించిన గణనాథుడు
## అనకాపల్లిలో 126 అడుగుల భారీ విగ్రహం ఏర్పాటు



**అనకాపల్లి, ఆగస్ట్ 28, ప్రభాతవార్త**

అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో 126 అడుగు లభారీ గణనాధుడుని ఏర్పాటు చేసారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఇంత భారీ విగ్రహం ఏర్పాటు చేయడం ఇదే ప్రధమంగా చెప్పవచ్చు. వాతావరణం సహకరించనప్పటికీ ఒక రికార్డు సృష్టించాలనే ధ్యేయంతో నిర్విరామంగా వందలాది మంది కష్టించి పని చేసి వినాయక చవితి నాటికి భారీ విగ్రహాన్ని సిద్ధం చేశారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. సంపత్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో గల ఎన్టీఆర్ స్టేడియంలో భారీ లక్ష్మీ గణపతి విగ్రహం చూడటానికి వేలాదిగా తరలి వస్తున్నారు. ప్రముఖ శిల్పి కామదేవ ప్రసాద్ భారీ వినాయక విగ్రహం తయారీ కోసం నాలుగు టన్నుల మట్టి, మండపం ఏర్పాటు కోసం తొంభై టన్నుల సరుగుడు బాదులు వినియోగించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 126 అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని నెలకొల్పిన రికార్డు అనకాపల్లికే దక్కుతుందని నిర్వాహకులు బుద్ధ భువనేశ్వరరావు, భాను తెలిపారు. విగ్రహం తయారీకి సుమారు రూ.80 లక్షల ఖర్చు అయిందని వీరు తెలిపారు. ఈ రికార్డు నెలకొల్పడానికి ఎంపీ సీఎం రమేష్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాడి రత్నాకర్ తమ వంతు సహకారం అందించారని తెలిపారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయంలో
## జర్నలిజం విద్యార్థులకు డిజిటల్ శిక్షణ తరగతులు



**విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త**

జర్నలిజం విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే దిశగా డిజిటల్ శిక్షణ తరగతులను నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ప్రారంభించారు. కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించిన విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం, నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న మీడియా రంగంలో విద్యార్థులను తాజా డిజిటల్ సాధనాలతో సాంకేతిక పరిజ్ఞానంతో సన్నద్ధం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రొఫెసర్ ప్రేమానందం మాట్లాడుతూ, సాంప్రదాయ జర్నలిస్టిక్ పద్ధతులు మరియు ఆధునిక డిజిటల్ డిమాండ్ల మధ్య అంతరాన్ని తగ్గించడం ఈ చొరవ లక్ష్యమన్నారు. "డిజిటల్ యుగంలో, జర్నలిస్టులు మంచి కథకులుగా ఉండటమే కాకుండా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్, డేటా విశ్లేషణ సాధనాలు మరియు మల్టీమీడియా కంటెంట్ సృష్టిలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలి. విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే సమయానికి పరిశ్రమకు సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి క్రమం తప్పకుండా ఆచరణాత్మక శిక్షణ అందించబడుతుంది" అని ఆయన అన్నారు.పాఠ్యాంశాల్లో ఇప్పుడు కంప్యూటర్ ఆపరేషన్స్, డిజిటల్ ఫోటోగ్రఫీ, పాడ్‌కాస్టింగ్, ఎడిటింగ్, ఆన్‌లైన్ కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ మరియు సోషల్ మీడియా అనలిటిక్స్‌లో ఆచరణాత్మక శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడానికి మరియు అధిక పోటీతత్వ ఉద్యోగ మార్కెట్‌లో విద్యార్థుల ఉపాధిని మెరుగుపరచడానికి రూపొందించబడింది. జర్నలిజం విద్యార్థులు మీడియా యొక్క డైనమిక్ ప్రపంచంలో సంబంధితంగా ఉండటానికి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను పొందవలసిన తక్షణ అవసరాన్ని బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ నొక్కి చెప్పారు. "మీడియా పరిశ్రమ సాంకేతిక విప్లవంలో ఉంది. సాంప్రదాయ జర్నలిజం ఇకపై సరిపోదు. సమాచారాన్ని సమర్థవంతంగా నివేదించడానికి, సవరించడానికి మరియు వ్యాప్తి చేయడానికి ఆధునిక సాధనాలు మరియు వేదికలను ఉపయోగించడంలో మా విద్యార్థులు బాగా ప్రావీణ్యం కలిగి ఉండాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. టిటిప డాక్టర్ జి.కె.డి.ప్రసాద రావు , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి...సంక్షేమం...మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**: ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్**

**గాజువాక,ఆగస్టు 28,ప్రభాతవార్త**



నియోజకవర్గంలో ప్రతీ వార్డులో అభివృద్ధి,సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 66వ వార్డులో జీవీఎంసీ నిధులు సుమారు రెండు కోట్ల ఎనభై లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని అజిమాబాద్, సున్ని జామా మసీదు వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ 66వ వార్డులో సీసీ రోడ్లు, సిసి డ్రైనేజీ, అలాగే సీసీ కల్వట్లకు రెండు కోట్ల 85 లక్షలతో వర్కులు పెట్టడం జరిగిందని, అలాగే గాజువాకలో అతి పురాతనమైన అజిమాబాద్ సున్ని జామా మసీదు పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి తో మాట్లాడి ప్రత్యేకమైన నిధులు తీసుకొస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా 66 వ వార్డులో ఇంకేమైనా పనులు పెండింగ్లో ఉంటే అవి కూడా తమ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పల్లాతెలియజేసారు. ఈ కార్యక్రమంలో 66 వ వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,66 వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ , జీవీఎంసీ డిఈ ఏఈ, కూటమినాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## 30న ఒబిసి మహిళాల కోట పై ఒకరోజు రిలే నిరాహార దీక్ష

**జగదాంబ, ఆగస్టు 28, ప్రభాతవార్త**



ఒబిసి మహిళాల కోట పై ఒక రోజు రిలే నిరాహార దీక్ష ఈ నెల 30న జి.వి.ఎమ్.సి కార్యాలయం ఎదురు గాంధీ బొమ్మ దగ్గర ఉదయం 10గం"నుంచి సాయంకాలం 5గం" వరకు రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపు మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ ఆధ్వర్యంలో ఒక రోజు "నిరాహార దీక్ష" నిర్వహిస్తునట్టు ఉత్తరాంధ్ర కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు తెలిపారు. గురువురం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోట ఇస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును సవరణ చేసి తర్వాత అమలు పరచాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు అనేది అగ్రకుల మహిళా రాజకీయ న్యాయకత్వం కోసమే కానీ అన్నీ వర్గాల మహిళల న్యాయకత్వం కోసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి స్టడీ సర్కిల్ ఉద్యోగులు, అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు, ఎన్ని శ్రీనివాస్ రావు,గొర్లె శ్రీనివాస నాయుడ, జిల్లా అధ్యక్షులు పల్ల రమణ యాదవ్, మహిళా నాయకురాలు విశాఖ మహిళా కమిటీ దీప్తి, ఇళ్ల గాయత్రి దేవి, నాగమణి, వెంకటేష్ గౌడ్ శివప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు

## ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగిఉండాలి

**: మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**

**గాజువాక,ఆగస్టు 28,ప్రభాతవార్త**



జీవీఎంసీ 87 వ వార్డులో పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గురువారం దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని,మన సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయాలని కోరారు. వినాయక మండప నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ వార్డు ప్రెసిడెంట్ బొడ్డ. గోవింద్, గ్రామ కమిటి చైర్మన్ ప్రగడ. శ్రీనివాసరావు, బి. సి. సెల్. ప్రెసిడెంట్ చిత్రాడ. వెంకటరమణ, ఎన్నేటి. రమణ, ముద్దపు.దామోదరావు, బొడ్డ. సన్యాసిరావు, కళింగ వీధి రామాలయం, పద్మశాలి శివాలయం, తెలుకుల సేవా సంఘము పార్క్, తెలుకుల వీధి యూత్, ఎకలవ్య 2. స్టేజి, రజక వీధి పార్క్, విశ్వాబ్రమణ స్టేజ్, అప్పికొండ పార్క్, నాయిబ్రమణ స్టేజ్, యూత్, కణితి యస్. సి. కాలనీ, అప్పికొండ యస్. సి. కాలనీ, లక్ష్మిపురం కాపు వీధి, కాశీపాలెం స్టేజ్, దుగ్గాపూవానిపాలెం గుడి, వడ్లపూడి కాపు వీధి, యన్. టీ. ఆర్. కాలనీ, పాత వడ్లపూడి, లష్మిపురం రాజుల పార్క్,ఆయా మండపల ప్రతినిధులు, యూత్ లీడర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన నగర మేయర్

**విశాఖపట్నం అక్టోబర్ 28 ప్రభాతవార్త**



సేనతో సేనాని" బహిరంగ సభకు విశాఖ నగరానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా విశాఖ పట్నం విమానాశ్రయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో గురువారం కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. విశాఖలో ఈ బహిరంగ సభ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

## వినాయక చవితి విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లపై
## డీసీపీ 2 మేరీ ప్రశాంతి ఆకస్మిక తనిఖీ

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక చవితి విగ్రహాల నిమజ్జనం ప్రదేశాలను, పెందుర్తి పెద్ద చెరువు, పెనుగాడి పెంటవాని చెరువు, సరిపల్లి పిన్న చెరువు ప్రాంతాలను విశాఖ శాంతి భద్రతల జోన్ 2 డీసీపీ మేరీ ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా చర్యలు సక్రమంగా అమలు చేయాలని పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తగు సూచనలు అందజేశారు. విగ్రహ నిమజ్జనం జరుగుతున్నప్పుడు భక్తులు ఎవరూ నీటిలోకి దిగకుండా చూడాలని,శిక్షణ పొందిన స్విమ్మర్లు మాత్రమే నీటిలో విగ్రహాలను అణపాలని, ఎవరినీ బలవంతపెట్టి డబ్బులు వసూలు చేయరాదని,అశ్లీల నృత్యాలు, డీజే సౌండ్స్ పూర్తిగా నిషేధమని కఠినంగా ఆదేశించారు.పెందుర్తి పోలీసులు ప్రజలను శాంతి, భద్రతతో వినాయక నిమజ్జనం కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ

*- రేపటి నుంచి ప్రో కబడ్డీ లీగ్*

*- 12వ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ*

**వైజాగ్, ఆగస్టు 28 ప్రభాతవార్త**



కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠ భరితమైన పోరాటాలతో కనువిందు చేయబోతున్న ఈ సీజన్‌కు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సాగర తీర నగరం వైజాగ్‌లో అట్టహాసంగా తెరలేవనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు తిరిగి వస్తున్న ఈ లీగ్ జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండటం మరో విశేషం. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. అదే రోజు జరిగే రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి.

## అమానుషం..!

*- మధురవాడలోని శ్రీ తనుష్ పాఠశాలలో దారుణం*

*- 8వ తరగతి విద్యార్థిపై టీచర్ దాడి - మూడు చోట్ల విరిగిన ఎముకలు..!*

*- విద్యార్థి చేయి విరగగొట్టిన ఉపాధ్యాయుడు - మూడు చోట్ల విరిగిన బాలుడి ఎముకలు*

*- పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన - పోలీసుల అదుపులో రాక్షస ఉపాధ్యాయుడు*

*- పాఠశాలకు చేరుకొని విచారణ జరిపిన పోలీసులు, విద్యాశాఖ అధికారులు*

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖలోని ఓ పాఠశాలలో అమానుష ఘటన వెలుగు చూసింది..విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే విచక్షణ కోల్పోయాడు. విద్యార్థిపై విరుచుకు పడి ఏకంగా చేయి విరగగొట్టాడు.. విశాఖపట్నం మధురవాడలోని శ్రీ తనుష్ పాఠశాలలో జరిగిన ఈ క్రూరమైన ఘటన నేపథ్యంలో విద్యార్థి తల్లిదండ్రులు, కాలనీవాసులు ఆగ్రహావేశంతో పాఠశాల వద్ద ధర్నాకు దిగారు.. ఈ ఘటనకు బాధ్యుడైన ఉపాధ్యాయున్ని చూపించాలని నిలదీశారు.. ఘటన జరిగి రెండు రోజులు కావడంతో అప్పటికే విద్యార్థిపై దాడి చేసిన ఉపాధ్యాయున్నీ తప్పించారు.. దీంతో మీడియా రంగ ప్రవేశం చేయడంతో



ప్రభుత్వ అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనకు గల కారణాలపై తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. వివరాల్లోకి వెళితే మధురవాడ, డాక్ యార్డ్ కాలనీకి చెందిన ఎడ్ల ఆదినారాయణ(29) తన ఇద్దరు పిల్లలు శ్రావణి (15),నరేష్ (13) లను కూలి పనులు చేసుకొంటూ మధురవాడలో ఉన్న శ్రీ తనూస్ విద్యానికేతన్ చదివిస్తున్నారు. ఈ మేరకు వారిలో ఎనిమిదో తరగతి చదివే నరేష్ ఎప్పటిలాగానే ఈ నెల 26వ తేదీ ఉదయం 8. 45 గంటలకు స్కూల్ కి వెళ్ళాడు. మొదటి పిరియడ్ జరుగుతున్న సమయంలో అనగా మంగళవారం ఉదయం 11.30 గంటలకు పిల్లలు అల్లరి చేస్తున్నప్పుడు సోషల్ టీచర్ మోహన్ అక్కడికి వచ్చి నరేష్‌ను చితకబాదాడు.. ఆ తర్వాత ఇనుప టేబుల్ కేసి కొట్టాడు. పాపం విద్యార్థి నరేష్ నొప్పిని బరాయిస్తూనే స్కూల్లోనే ఉన్నాడు. తర్వాత సాయంత్రం ఇంటికి వచ్చి జరిగిన విషయాన్నీ తల్లిదండ్రులకు తెలియజేసాడు. వెంటనే వారు తమ బిడ్డను స్థానిక ఆసుపత్రికి తరలించి ఎక్స్ రే తీయించగా చేతి ఎముక మూడు చోట్ల విరిగినట్టు వైద్యులు చెప్పారు .వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం వెంకోజీ పాలెం వద్ద ఉన్న మెడికవర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.. అక్కడ వైద్యులు ఆపరేషన్ చేయాలనీ ఏడాది పాటుగా బాబు బెడ్ పైనే ఉండాలని తెలియజేసారు. దీంతో ఈ విషయాన్ని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పిళ్ళా శివ సత్యనారాయణ కు తెలియజేశారు. ఈ ఘటనకు కారణమైన మోహన్ మాస్టర్ ని పిలిపించి వివరణ ఇప్పించాలని కోరారు. అప్పటికే ఘటనకు కారణమైన మాస్టర్ పరారయ్యాడు. దీంతో తమకు న్యాయం చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు, కాలనీవాసులు గురువారం పాఠశాల వద్ద ధర్నాకు దిగారు.. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ తర్వాత మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలకు చేరుకొని జరిగిన ఘటనపై విచారణ చేశారు. ఈ ఘటనకు కారకుడైన ఉపాధ్యాయుడు మోహన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## విశాఖ సిటీకి అరుదైన ఘనత
## మహిళలకు రక్షణ కల్పించడంలో మొదటి స్థానం

*- మహిళల విషయంలో జాతీయ భద్రతా స్కోరు 65 శాతం*

*- షీ టీమ్స్, డ్రోన్ సర్వేలెన్సు ద్వారా నిఘా - శక్తి యాప్, బీచ్ పాట్రోలింగ్ తో పాటు నవసమాజ నిర్మాణం వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విశాఖ అవగాహన*

*- మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన సిపి శంఖబ్రత బాగ్చి*

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ నగరానికి అరుదైన ఘనత దక్కిందనీ, దేశంలోనే మహిళలకు రక్షణ కల్పించడంలో ముంబై, భువనేశ్వర్ నగరాలతో పాటు విశాఖ మొదటి స్థానంలో నిలిచిందనీ విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. గురువారం రాత్రి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారి 2025 నిర్వహించిన సర్వేలో స్మార్ట్ సిటీ విశా ఖమొదటి స్థానం కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు..కోహిమా, ఆయిజోల్, గాంగ్టక్, ఇటానగర్ కూడా టాప్లో నిలిచాయన్నారు. ఢిల్లీ, పట్నా, రాంచీ, జైపూర్, ఫరీదాబాద్, కోల్ కతా, శ్రీనగర్లు జాబితాలో దిగువన ఉన్నాయనీ,దేశ వ్యాప్తంగా 31 నగరాల్లో 12,770 మంది మహిళలపై నిర్వహించిన ఓ సర్వే ఆధారంగా ఈ జాబితా వెల్లడైందన్నారు. మహిళల విషయంలో జాతీయ భద్రతా స్కోరు 65 శాతంగా ఉందన్నారు. షీ టీమ్స్, డ్రోన్ సర్వేలెన్సు ద్వారా నిఘా, శక్తి యాప్, బీచ్ పాట్రోలింగ్తో పాటు నవ సమాజ నిర్మాణం వంటి వినూత్న కార్యక్రమా లద్వారా విశాఖ పోలీసులు అవగాహన కల్పించినట్లు చెప్పారు. కాలేజీల వద్ద, స్కూలు వద్ద ఈవిటీజ ర్లఆగడాలకు సీపీ చెక్ పెట్టామన్నారు .రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో మెరుగైన భద్రతా నెట్వర్క్ పెంచామన్నారు.విశాఖ నగరానికి అరుదైన ఘనత దక్కడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా విద్య, ఆరోగ్యం, ఉపాధి, రాకపోకల విషయంలో మహిళా భద్రత ఎంతో కీలకమని జాతీయ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ విజయ రహత్కర్ పేర్కొన్నట్టు సిపి చెప్పారు. శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగానే కాకుండా డిజిటల్ పరంగానూ భద్రత అవసరమన్నారనీ తెలిపారు. మహిళల భద్రత అందరి బాధ్య తఅని పేర్కొన్నట్టు చెప్పారు.. అవగాహన కార్యక్రమాలు, హెల్ప్ లై న్లవినియోగంకు మద్దతు ఇవ్వడం వంటి చర్యల ద్వారా దీనికి సహకరించాలని ప్రజలకు విజయ రహత్కర్ పిలుపునిచ్చారన్నారు.

## బాధిత కుటుంబానికి 10 లక్షల చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే వెలగపూడి

**ఆరిలోవ, ఆగస్టు 28, ప్రభాతవార్త**



ఫిషింగ్ హార్బర్ వద్ద వెల్డింగ్ షాపులో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రమాదంలో 12వ వార్డు తాండ్రంగి సన్యాసిరావు మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయం 10 లక్షల రూపాయల చెక్ ను సన్యాసిరావు భార్య తాండ్రంగి సంతోషి కు స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, తహసీల్దార్ పాల్ కిరణ్ చేతుల మీదగా గురువారం చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతి చెందిన సన్యాసిరావు టిడిపి సభ్యత్వం తీసుకున్నందున పార్టీ ద్వారా త్వరలోనే 5 లక్షల రూపాయలు చెక్ ను అందజేస్తామని, అదేవిధంగా పిల్లల చదువు నిమిత్తం స్కూల్ యాజమాన్యం తో మాట్లాడి సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆ కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, గోపల్లి రామకృష్ణ, రాపర్తి గణపతి పాల్గొన్నారు.

## ఆర్ఎంపిలు ఆరునెలలకొకసారి రేవిడి పిహెచ్‌సిలో శిక్షణ తీసుకోవాలి

**పద్మనాభం, ఆగస్టు 28, ప్రభాతవార్త**



మండలంలో పలు గ్రామాలలో ఉన్న ఆర్ ఎం పి వైద్యులు ఆరునెలలకొకసారి రేవిడి పి హెచ్ సిలో ప్రభుత్వ వైద్యాధికారులతో శిక్షణ తీసుకోవాలని ఎంపీపీ కె.రాంబాబు గ్రామీణ వైద్యులకు సూచించారు.మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం రేవిడి పి హెచ్ సి వైద్యాధికారి లీలాప్రసాదు ఆర్ ఎం పిలకు ఏర్పాటు చేసిన వైద్యం నిర్వాహణ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ వద్దకు వస్తున్న ప్రజలకు పరిధి మించి మందులు ఇవ్వకూడదని ఆయన హెచ్చిరించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యం అందించడంపై ఆయన గ్రామీణ వైద్యులను ఆయన అభినందించారు. మానవతా దృక్పధంతో ప్రజలకు మంచి వైద్యంను అందించి మన్నలను పొందాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదు అందితే కఠిన చర్యలు తీసుకుంటారని పి హెచ్ సి వైద్యాధికారి లీలాప్రసాదు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## దేవుడు విగ్రహాలతో దోపిడికి పాల్పడటం దుర్మార్గచర్య

**- రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**

**గాజువాక,ఆగస్టు 28,ప్రభాతవార్త**



భక్తి పేరుతో అతిపెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసి దేవుడు సేవను వ్యాపారం చేసి ప్రయోజనం పొందాలనుకోవడం గౌరవప్రదమైన చర్య కాదని ఏపీటీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అన్నారు. గురువారం గాజువాక టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పల్లా మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని కానీ...క్యూలైన్ పేరుతో కలెక్షన్లు. పార్కింగ్ పేరుతో కలెక్షన్లు,షాపులు పేరుతో,అన్నదానం పేరుతో కలెక్షన్లు చేస్తే కఠిన చర్యలు అధికార యంత్రాంగం తీసుకోవాలని కోరారు. సెక్యులర్ భావాలన్న నేను హిందువుగా వినాయకన్ని దర్శించుకోవాలని ఆ కార్యక్రమానికి హాజరయ్యారని, ఆ నిర్వాహకులతో మాకు గాని కూటమి పార్టీలకు గాని, ఎటువంటి సంబంధం లేదని ఇప్పటికైనా నిర్వాహకులు అధికారులు ఇచ్చే నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,87వ కార్పొరేటర్ బోండా జగన్,75 వ డివిజన్ ఇన్చార్జి పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వినాయక ఉత్సవాలు

విశాఖపట్నం ఆగస్టు 28 ప్రభాతవార్త

వినాయక చవితి వేడుకలు సంపత్ వినాయక ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు చవితినాడు సంపత్ వినాయక అలంకరణ లో స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా. రెండో రోజు బాలగణపతిగా దర్శనమిచ్చారు. మధ్యాహ్నం నారాయణ సేవలో సుమారు 1800 మంది ప్రసాదం స్వీకరించారు.



# మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం




## అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

విశాఖపట్నం ఆగస్టు 28 ప్రభాతవార్త

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. గురువారం సాయంత్రం విశాఖ పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలను కలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి.. వివిధ సమస్యలపై వారి నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రతి విజ్ఞప్తిని పరిశీలించారు. ఆయా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

9వ పేజీలో

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ -మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం -ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖకు ఇది తలమానికం -డేటా సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు -వైసిపి హయాంలో విశాఖను విధ్వంసం చేస్తే నేడు ఐటీ హబ్‌గా మార్చుతున్నాం -డేటా సెంటర్ ఏర్పాటు కృషిచేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు తరపున కృతజ్ఞతలు -మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి




8లో

## క్రీడాకారుల ప్రోత్సాహానికి కూటమి ముందడుగు

### సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్పీకర్ ధన్యవాదాలు

విశాఖపట్నం, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఏపీ క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించిందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.4.90 కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను బకాయిలు గా పెట్టిందని, ఆ నిధులను కూటమి ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసి క్రీడాకారులకు అండగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్ర" అంటూ, చివరికి నిధులను కాజేసిందని విమర్శించారు. క్రీడల పట్ల, క్రీడాకారుల పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి ప్రశంసనీయమని స్పీకర్ అన్నారు. 43మంది అంతర్జాతీయ క్రీడాకారులు లబ్ధి



పొందేలా రూ.4.9 కోట్లు విడుదల చేయడం ద్వారా క్రీడాకారులను మరింత ప్రోత్సహించే ప్రభుత్వముగా కూటమి నిలిచిందని తెలిపారు.

## స్పోర్ట్స్ డే సందర్భంగా క్రీడాకారులను గౌరవిస్తాం

### శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



8లో

## ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన రెండవ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం



8లో

తిరుపతికి ఉదయం విమానం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తాం -పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు, ఇతర అధికారులు

## జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం



విశాఖపట్నం ఆగస్ట్ 28 ప్రభాతవార్త

'సేనతో సేనాని సభకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రాంగణంగా నామకరణం చేశారు. సభా స్థలి వద్ద ఏర్పాటు చేసిన ఐదు ప్రధాన ద్వారాలకు ఉత్తరాంధ్ర మహనీయుల పేర్లు పెట్టేందుకు తుది నిర్ణయం తీసుకున్నారు . జనసేన పార్టీ ఎల్లప్పుడు జాతీయ నాయకులను, మహనీయులను స్మరించుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మూడు రోజుల సమావేశాలతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నిండుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 28 నుంచి 30 వరకు జరిగే సమావేశాల్లో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు అని చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీశ్రేణులు హాజరవుతారు అన్నారు. గురువారం వైఎంసీఏ సమావేశ మందిరంలో జరిగే జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొని.. తాజా రాజకీయ పరిణామాలు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించామన్నారు. మధ్యాహ్నం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 320 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. 29వ తేదీన ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న 10 మందిని ఎంపిక చేసి.. వారితో వివిధ అంశాలపై అధినేత స్వయంగా మాట్లాడతారని ఆయన వివరించారు

## గాజువాకలో గణేష్ ఉత్సవాల పేరిట పైసా వసూల్

### భక్తి ముసుగులో టిక్కెట్ దందా -పోలీసుల సమక్షంలోనే దోపిడీ -సిపి శంఖబ్రత బగ్చి ఆదేశాలు బే ఖాతరు





గాజువాక, ఆగస్టు 27, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా గాజువాకలో బుధ వారం ఏర్పాటుచేసిన 89 అడుగుల శ్రీ సుందర వస్త్ర మహాగణపతి వద్ద అక్రమ వసూళ్లు జరుగు తున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఎస్.వి. ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవ కమిటీ, భక్తుల నుండి టిక్కెట్ రూపంలో రూ.50 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తోంది. మొదట ఉచిత దర్శనం 8వ పేజీలో

## మెగా డీఎస్సీతో నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

### విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, ఆగస్టు 28 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకొనిఅధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం నారా చంద్ర బాబు నాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టటమే కాకుండా మెగా డీఎస్సీని పారదర్శకం గా నిర్వహించి, వారాల వ్యవధిలో ఫలితాలు 8వ పేజీలో

## ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం : ఎంపీ శ్రీభరత్




విశాఖపట్నం, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. గురువారం 8వ పేజీలో

## భీమిలిలో మహిళ ఎస్.ఈ.జెడ్.

### మహిళలే టీడీపీకి వెన్నెముక : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మధురవాడ, ఆగస్టు 28 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో ప్రత్యేక మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ. జెడ్.) ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 8వ పేజీలో

## డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

హాప్ ఆఫ్– హాప్ ఆన్ డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆర్కే బీచ్ వద్ద ప్రారంభిం చనున్నందున సంబంధిత ఏర్పాట్లను జీవీఎంసీ కమిషనర్ 8వ పేజీలో

























# విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

విశాఖపట్నం, ఆగస్టు 28 ప్రభాతవార్త

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గురువారం నాడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖకు డేటా సెంటర్ తలమానికంగా మారుతుందన్నారు. డేటా సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్రలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో విశాఖను భూ కబ్జాలు, అరాచకాలు, అక్రమాలు, గంజాయితో విధ్వంసం చేస్తే కూటమి ప్రభుత్వం కంపెనీలను తీసుకొచ్చి ఐటి హబ్ గా మార్చుతుందన్నారు. డేటా సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఐటీ మంత్రి నారా లోకేష్‌కి విశాఖ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# మెగా డీఎస్సీతో నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

7వ తరువాయి ..

ప్రకటించడం చారిత్రకం ఘట్టమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ పరీక్ష ద్వారా ఒకేసారి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసారని, తద్వారా రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద రిక్రూట్‌మెంట్ చేపట్టారని తెలిపారు.

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

7వ తరువాయి ..

ఉత్తర నియోజకవర్గంలోని సాగరమాల కన్వెన్షన్‌లో జరిగిన స్త్రీ శక్తి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ ఆధ్వర్యం వహించగా, ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేలాది మంది మహిళలు ఉత్సాహంగా హాజరై సభ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ "మహిళల శక్తి సమాజ నిర్మాణానికి మార్గదర్శక శక్తి అని తెలిపారు. వారి శక్తి ప్రేరణతోనే కుటుంబం, సమాజం ముందుకు సాగుతాయి అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు పథకం లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తోంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోంది అని తెలిపారు. విశాఖ అభివృద్ధి పట్ల కూడా తాము కట్టుబడి ఉన్నాము" అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ "మహిళలు సమాజానికి వెన్నెముక అని. వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 'సూపర్ సిక్స్' హామీలను సాకారం చేస్తూ ప్రజల అంచనాలను అందుకుంటున్నారు అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు నిజమైన వరం అని దీని వల్ల కుటుంబాలకు గణనీయమైన ఆదా లభిస్తోంది అని చెప్పారు. భవిష్యత్తులో మహిళల ఆత్మవిశ్వాసం పెంచే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, మహిళా నాయకులు , కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

7వ తరువాయి ..

కేతన్ గార్గ్ గురువారం ఆర్కే బీచ్ వద్ద పరిశీలించి, అవసరమగు ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కార్యక్రమాలపై శుక్రవారం విశాఖ నగరానికి విచ్చేయనున్నారని, ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో విశాఖ నగరంలో ప్రథమంగా ప్రవేశపెడుతున్న హాప్ ఆఫ్-హాప్ ఆన్ డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించ నున్నారన్నారు. ఈ ప్రారంభోత్సవానికి అవసరమగు కార్యక్రమాలను కమిషనర్ పరిశీలిస్తూ స్టాళ్లను, టికెట్ కౌంటర్, పోడియం, పగోడా ,మైక్ సిస్టమ్, బ్యాక్ డ్రాప్ , ఫ్లాగ్ , క్యాప్స్, టి షర్ట్ లు, అలాగే బస్సు డ్రైవర్ ,గైడ్ లకు యూనిఫామ్ మొదలైనవి ఏర్పాటు చేయాలని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజుకు, డిస్ట్రిక్ట్ టూరిజం అంటే కల్చర్ ఆఫీసర్ మాధవి కు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అప్పలరాజుకు ఆదేశిస్తూ, వెంటనే ఏర్పాట్లు చేపట్టాలని ఏర్పాటులో ఎక్కడ ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని కమిషనర్ వారికి ఆదేశించారు. అనంతరం డబల్ డెక్కర్ బస్సులో ఇవ్వనున్న టిక్కెట్లను, టికెట్లకు సంబంధించి పి ఓ ఎస్ (పాయింట్ ఆఫ్ సేల్ )మిషన్ ను పరిశీలించారు. నగరంలో శుక్రవారం ముఖ్యమంత్రి పర్యటిస్తున్నందున బీచ్ రోడ్ల పై, ఫుట్పాతులపై వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టి రోడ్లను, సమీప ప్రదేశాలను అందంగా తీర్చిదిద్దాలని జోనల్ కమిషనర్లు కె .శివప్రసాద్ మల్లయ్య నాయుడు లకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారులు కృష్ణంరాజు, బి.ప్రసాద్‌రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ నర్సింగరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వర రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో గణేష్ ఉత్సవాల పేరిట పైసా వసూల్

7వ తరువాయి ..

పేరుతో ప్రచారం చేసిన నిర్వాహకులు, ఇప్పుడు "అన్నదానం" పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు, పార్కింగ్, చెప్పులు, లక్కీ డ్రా పేర్లతోనూ ప్రత్యేకంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. ఒక్కో స్టాల్ నుంచి 30 వేల నుంచి లక్ష వరకు వసూలు చేశారని వ్యాపారులు చెబుతున్నారు. భక్తుల రద్దీ కారణంగా గాజువాక ప్రధాన రోడ్లంతా ట్రాఫిక్‌తో స్తంభించిపోయాయి. ఉచిత దర్శనాల కోసం గంటల తరబడి క్యూలైన్‌లో భక్తులు ఇరుక్కుపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. లంక గ్రౌండ్ తగిన స్థలం కాదని తెలిసినప్పటికీ పోలీసులే అనుమతులు ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ వసూళ్లపై మీడియా ప్రతినిధులు నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేసి విచారణ ప్రారంభించారు. ట్రాఫిక్ సమస్యలు పెరగడంతో ట్రాఫిక్ సీఐ స్వయంగా మైదానంలో పర్యవేక్షణ చేపట్టారు. కాగా గత వారం నుంచి వినాయక ఉత్సవాల నిర్వాహకులకు నగర పోలీస్ కమీషనర్ శంక బ్రత బగ్చి నిబంధనలతో కూడిన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. విశాఖ లోని ప్రతీ పోలిస్టేషన్ కు నిర్వాహకులకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసారు. అయినా కుక్క తోక వంకర అన్నట్లు నిర్వాహకులు మాత్రం తమ వంకర బుద్ధికి పదును పెడుతూనే ఉన్నారు. సాక్షాత్తు సీపీ ఆదేశాలను సైతం భే ఖాతరు చేస్తూ దేవుడు పేరుతో దోపిడికి సిద్ధమవుతున్నారు. భక్తుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ప్రత్యక్ష సాక్షులు సీపీ కి తెలిపిన కట్టడి చేయక పోవడం, చర్యలు తీసుకోక పోవడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. నిర్వాహకులపై చర్యలు తీసుకోలేని పోలీసులు అసాంఘిక శక్తులను,గంజాయి మూకలను, రౌడీ షీటర్స్ ను ఎలా నియంత్రించ గలరు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత మైన విశాఖలో ఈ తరహా పోకడలతో నగరం ఎటువైపు వెళ్తుంది అని పలు ప్రజా సంఘాలు ప్రశ్ని స్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని, సి పి శంక బత్ర బ్యాగచి నిర్వాహకులు పై చర్యలు తీసుకోవాలని,దేవుడు పేరుతో దోపిడీ ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన రెండవ ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 28 ప్రభాతవార్త

విశాఖ ఎయిర్‌పోర్టులో శుక్రవారం జరిగిన రెండవ ఎయిర్‌పోర్ట్ సలహా కమిటీ సమావేశానికి ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ పురుషోత్తం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు, నేవీ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, విశాఖ నుంచి తిరుపతి వెళ్లే భక్తులు ఉదయం విమానం లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తిరుమలలో ఉదయం సమయంలోనే శ్రీవాణి దర్శన టిక్కెట్లు కేటాయించ బడుతున్నందున, విశాఖ భక్తులు అవకాశాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఉదయం తిరుపతి విమానం తక్షణ అవసరం" అని ఎంపీ స్పష్టం చేశారు.

# భీమిలిలో మహిళ ఎస్.ఈ.జెడ్.

7వ తరువాయి ..

చెప్పారు. మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ ప్రతిపాదన తీసుకువెళ్లగా తన అంగీకారాన్ని తెలియజేశారన్నారు. మధురవాడ వి - కన్వెన్షన్ లో గురువారం నిర్వహించిన స్త్రీ శక్తి పథకం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆవిర్భావం నుంచి మహిళలకు టీడీపీ అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఆస్తిలో సమాన వాటా హక్కు.. మహిళ రిజర్వేషన్లు.. వంటి విప్లవాత్మక సంస్కరణలతో మహిళ సంక్షేమం దిశగా పాటుపడిన తెలుగుదేశానికి తెలుగింటి ఆడపడుచులు వెన్నెముకగా అభివర్ణించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాల విజయం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

# స్పోర్ట్స్ డే సందర్భంగా క్రీడాకారులను గౌరవిస్తాం

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

స్పోర్ట్స్ డే సందర్భంగా ముఖ్యమైన క్రీడాకారులు గుర్తించే విధంగా గెలుపొందే క్రీడాకారులకు బహుమతులతో పాటు నగదు బహుమతి కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఇప్పటికే ప్రతి కనబరిచిన క్రీడాకారులను ఆహ్వానిస్తున్నామన్నారు. క్రీడామంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా వస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులను ఏ స్థాయిలో గుర్తిస్తున్నది ఒక చరిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 440 మంది క్రీడాకారులకు మెడల్స్ ఇస్తున్నట్టు చెప్పారు.


మనోరమ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టాభి రెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించిన దృశ్యం (విశాఖపట్నం-ప్రభాతవార్త)





VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, GONNABATTULA APPALA RAJU S/O PAIDAYYA, previously called GUNNABATTULA APPALA RAJU R/O 4-134, SIVALAYAM VEEDHI, RRV PURAM, VIZAG now changed my name from GUNNABATTULA APPALA RAJU to GONNABATTULA APPALA RAJU . Henceforth I will be called as GONNABATTULA APPALA RAJU for all purposes.
(Ro.No.20440)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**ఇండియన్ బ్యాంక్** | **సీతమ్మధార బ్రాంచ్**
డి.నెం: 50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాట్ నెం. ఎమ్ఐజి-23 ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుకవైపు, సీతమ్మధార, విశాఖపట్నం-530013.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX - IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డు క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీ కంటిమహంతి నాగేంద్ర, తండ్రి: కె.ఎల్. ప్రసాదరావు, డి.నెం. 50-1-57/2, ప్లాట్ నెం. 160, ఎయస్ఆర్ నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013 మరియు సహ-ఋణగ్రహీత: శ్రీమతి కంటిమహంతి రాధిక, భర్త: కంటిమహంతి నాగేంద్ర, డి.నెం. 50-1-57/2, ప్లాట్ నెం. 160, ఎయస్ఆర్ నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013 వారు తేది. 27.08.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 2,48,55,880/- (అక్షరాల రెండు కోట్ల నలభై ఎనిమిది లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది 28.08.2025 నాటికి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్ అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది. 30.09.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి :

| ఆస్తి యొక్క పూర్తి వివరణ | రిజర్వు ధర | ఇఎమ్‌డి (ధరావత్తు) | ఇ-వేలం తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| శ్రీ కంటిమహంతి నాగేంద్ర & శ్రీమతి కంటిమహంతి రాధిక గార్ల పేరున ఉన్న ఆస్తి : విశాఖపట్నం ఉమ్మడి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, భీమునిపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, భీమునిపట్నం గ్రామం యొక్క సర్వే నెం.809 నందు విస్తీర్ణం 846 చ॥గ॥లు లేదా 707.365 చ॥మీ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 2000 చ॥అ॥లు & మొదటి అంతస్తు విస్తీర్ణం 550 చ॥అ॥లుతో ఆర్‌సిసి ఇల్లు డి నెం.15-11-6, అసెస్‌మెంట్ నెం.1089000369, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 116680B005004682 తో కలదు. ఆస్తికి హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : బీచ్ రోడ్డు, దక్షిణం: డోర్ నెం.15-11-18 గల ఆస్తి, పడమర : శ్రీ పి. అచ్యుత రావు గారి ప్రహారీ గోడ, ఉత్తరం : పి. మోహన రావు గారికి చెందిన డోర్ నెం.15-11-16 తో ఉన్న ఆస్తి. భౌతిక పరిశీలన ప్రకారం : తూర్పు : బీచ్ రోడ్డు, దక్షిణం : ఇతరుల ఆస్తి, పడమర : ఇతరుల ఆస్తి, ఉత్తరం : హోటల్ అతిథి బీచ్. | రూ. 3,88,41,000/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | రూ. 38,84,100/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) | తేది: 30.09.2025 సమయం: ఉ॥ 11 నుండి సా॥ 4 గం॥ల వరకు బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/- (అక్షరాల లక్ష రూపాయలు) | బ్యాంక్‌కు తెలిసిన మేరకు లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB30450024388 | | | | |
| ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం: 29.09.2025 & సాయంత్రం 5:00 గం॥ల వరకు | | | | |

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ www.psballiance.com నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్ డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించండి. M/s PSB Alliance రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.in ను సందర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాలకోసం హెల్ప్ లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి చూడగలరని బిడ్డర్లకు సూచించడమైనది.

గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టపరమైన / నాన్ స్టాట్యుటరి బకాయిలు, పన్నులు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు విజయవంతమైన బిడ్డరు/కొనుగోలుదారే భరించవలెను.

ప్రదేశం: విశాఖపట్నం, తేది: 28.08.2025 | సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

























# మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం








వినాయక చవితి సందర్భంగా గాజువాక నియోజకవర్గంలో గల వార్డుల్లో వినాయక విగ్రహాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి (విశాఖపట్నం - ప్రభాతవార్త)




## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టం, ఆగస్టు 28 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జీఎం హనుమా నాయక్, ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ అన్షుమలి బాజ్ పాయి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో గురువారం ఉదయం సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లపై సమీక్షించి పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యటన షెడ్యూల్ ను వివరిస్తూ శుక్రవారం ఉదయం 11.15 గంటలకు కోస్టల్ బ్యాటరీకి ముఖ్యమంత్రి చేరుకుంటారని, నోవాటెల్, రాడిషన్ బ్లూ రిసార్ట్ లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. కోస్టల్ బ్యాటరీ వద్ద విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, నోవాటెల్ వద్ద కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ, రాడిషన్ బ్లూ రిసార్ట్ వద్ద భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ ఇన్చార్జులుగా వ్యవహరిస్తారని, వారితో అధికారులు సమన్వయం చేసుకొని సంబంధిత ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ దగ్గర ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, దుమ్ము, ధూళీ రేగకుండా వాటరింగ్ చేయాలన్నారు. వీఐపీల లిస్టును సిద్ధం చేసుకోవాలన్నారు. నోవాటెల్ హోటళ్లో జరిగే ఫుడ్ మానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి భాగస్వామ్యం అవుతారని, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాడిషన్ బ్లూ రిసార్ట్ వద్ద జరిగే గ్రిఫిన్ ఫౌండర్ నెట్ వర్కింగ్ కార్యక్రమానికి సంబంధించి కూడా ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. రెండు చోట్లా సమావేశాల నిర్వహణ, ముఖ్యమంత్రి గ్రీన్ రూమ్ ఏర్పాటు, సీటింగ్, వీఐపీ ప్రోటోకాల్ తదితర అంశాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యుత్, వైద్యారోగ్య, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ పరిధిలో చేయాల్సిన పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని, ఎలాంటి అంతరాయాలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.జేసీ, డీఆర్వో, ఆర్డీవోలతో పాటు కేజీహెచ్ సూపరింటెండెంట్ ఐ.వాణి, జీవీఎంసీ ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, అగ్నిమాపక శాఖ అధికారి రేణుకయ్య, ఐఅండ్ పిఆర్ డీడీ కె. సదారావు, తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలి

### ఆటో స్టాండ్‌ల యూనియన్ ప్రెసిడెంట్ గొలగాని అప్పలరాజు -గాజువాకలో నిరసనలు హోరు



గాజువాక,ఆగష్టు 28,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో స్త్రీ శక్తి ఆర్టీసీ ఉచిత బస్సు పథకం వలన రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి పడిందని డ్రైవర్లకి ఆర్థిక భరోసా కల్పించాలని గాజువాకలో 86 ఆటో స్టాండ్ ల యూనియన్ నాయకుడు గొలగాని అప్పలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆటో డ్రైవర్స్ నిరసనల కార్యక్రమాన్ని చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా డ్రైవర్లకు 15000 రూపాయలు ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని,నెలవారి భృతి కల్పించాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తూ గాజువాక దువ్వాడ మల్కాపురం పరిసర ప్రాంగణాలలో స్వచ్ఛందంగా ఆటోలు ఆపి నిరసనలు తెలిపారు. యూనియన్ ప్రెసిడెంట్ గొలగాని అప్పలరాజు (నాయుడు) మాట్లాడుతూ డ్రైవర్లు చదువుకున్న ఉద్యోగాల రాక ఆత్మ గౌరవంతో జీవన విధానం కొనసాగించాలని అసంఘటిత కార్మికులు గా స్వచ్ఛందంగా ఆటోలు వేసుకుంటూ ప్రభుత్వానికి భారం కాకుండా ఉన్న వారిపై ఇలా ప్రభుత్వాలు వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు. వాహన రంగంపై ఆధారపడిన వారు చాలామంది ఉన్నారని వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి డ్రైవర్ల ఆర్థిక భరోసాకి ప్రణాళిక చేపట్టాలని వినయపూర్వకంగా కోరుతున్నామని ఆయన అన్నారు. అనంతరం గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓకి వినతిపత్రం అందజేశారు. గాజువాక 86 ఆటో స్టాండ్స ఆటో కార్మికులు,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు తెలిపారు.


























































Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/29/2025 12:13 AM Page 1






## గణపతి ఆలయాన్ని దర్శించుకున్న వైసిపి నేత జగతా శ్రీనివాస్ దంపతులు

**పాయకరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఒడ్డిమెట్ట లో స్వయంభూ గా కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని వైయస్సార్సీపి నాయకులు, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా భవాని శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని తరించారు.

## తెలుగు భాషపై మాధుర్యాన్ని పెంపొందించుకోవాలి

**పాయకరావుపేట ఆగస్టు 28 ప్రభాతవార్త**



శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, పెద్దాపురం మహారాణి కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జోస్యుల కృష్ణబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీయాలని, మాతృభాష పట్ల మమకారం కలిగి ఉండాలని, గ్రాంధిక భాషను వ్యవహారిక భాషలోనికి తీసుకురావడానికి గిడుగు రామమూర్తి అహర్నిశలు కృషి చేశారని, గిడుగు వెంకట రామమూర్తి జీవిత విశేషాలను, ఆధునిక కవులు, వివిధ సాహితీ ప్రక్రియలను విద్యార్థులకు పరిచయం చేసి,తెలుగుబాష పట్ల మాధుర్యాన్ని, అభిమానాన్ని, విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలని అందుకోసం, ఆహారపు అలవాట్లను సైతం మార్చుకోవా లని వివరించారు. పోతన పద్యాలను విద్యార్థులందరూ ఆలపించిన తీరు, సుమతి శతక పద్యాలను ఆలపించిన విధానం చాలా బాగుందని, సామెతలతో జరిగిన సరదా సంభాషణ తనను ఎంతగానో ఆకట్టుందని విద్యార్థులను కొనియాడారు. ఈ విద్యాసంస్థ తెలుగు భాషకు ఎంతగా ప్రాముఖ్యతనిస్తుందో తెలుసుకునేందుకుజరుపుకున్న ఈ తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం నిదర్శనమని చెప్పారు. ప్రతి ఒక్కరూ కుమారి శతకం, కృష్ణ శతకము, సుమతీ శతకం లోని పద్యాలు రోజుకు ఒకటి చొప్పున తప్పక నేర్చుకోవాలని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి విద్యార్థులకు బాల గేయాలు, శతక పద్యాల పోటీలు, కథా రచన వంటి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు అకడమిక్ ఇంచార్జిలు డి.వి.శ్రీనివాస్, అపర్ణ, నీళాదేవి, సంధ్యారాణి తదితరులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని తెలుగు భాష పట్ల వారికున్న మమకారాన్ని చాటుకున్నారు.

## ఒడ్డిమెట్ట వినాయకుని ఆలయానికి బారులు తీరిన భక్తులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఒడ్డిమెట్ట గ్రామం లో కొలువైన లక్ష్మీ గణపతి ఆల యానికి వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొండపై స్వయంవ్యక్తమైన స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా, కాకినాడ జిల్లాల నుంచి అనేక మంది భక్తులు ఒడ్డిమెట్ట తరలివచ్చారు. హైవేపై ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు ఆలయాన్ని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. మండలంలోని అనేక గ్రామాల్లో వీధి,వీధినా గణేష్ మండపాల ను ఏర్పాటు చేసి నవరాత్రి పూజలు చేస్తున్నారు. సందర్భంగా ఆలయ నిర్వహకులు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ ,జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం బుజ్జి రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, సర్పంచి గొర్ల రాఘవ కుమారి, నరసింహమూర్తి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, దండు బలరామరాజు, సుధా డెవలపర్స్ ఇందుకూరి రవి రాజు, సుధా రాజు తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వారిని సత్కరించారు.



## పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షునిగా "అలంక"

**కసింకోట, ఆగస్టు 28, ప్రభాతవార్త**



కసింకోట మండలం పి ఆర్ టి యు మండల శాఖ కార్యవర్గం ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యవర్గ ఎన్నికలు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి. గోపీనాథ్ ఆధ్వర్యంలో జరిగాయి. కసింకోట మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా అల్లంక ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గొర్లి కేశవకుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా మై చర్ల శంకర్రావు, ఉపాధ్యక్షులుగా గాడి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలుగా గుంటుకు హేమ కుమారి, మహిళా కార్యదర్శిగా పెంటకోట కమల, కార్యదర్శి 1, చిలకపాటి విమల, కార్యదర్శి 2, రెడ్డి గౌరీ శంకర వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మిగతా కార్యవర్గ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## గణపతి ఆలయాన్ని దర్శించుకున్న వరహాలుబాబు దంపతులు

**పాయకరావుపేట ఆగస్టు 28 ప్రభాతవార్త**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఒడ్డిమెట్టలో స్వయంభూ గా కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని టిడిపి నాయకులు యాళ్ల వరహాలు బాబు దంపతులు దర్శించుకుని తరించారు. శ్రీ గణపతినవరాత్రి మహోత్సవాలలో భాగం గా మండల కేంద్రం పాయకరావుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు వరహాలు బాబు దంపతులు శ్రీ గణేశుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వరహాలు బాబు దంపతులకు ఆలయ అర్చకుల వేద ఆశీర్వచనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భక్తులు పలువురు శ్రీ గణేశుని దర్శించుకున్నారు.

## అగనంపూడి ఆటో డ్రైవర్లు శాంతియుతమైన నిరసన ర్యాలీ

**అగనంపూడి ప్రభాతవార్త**

అగనంపూడి శ్రీ శ్రమశక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ విజయవంతంగా పూర్తయింది. కార్యక్రమానికి ఉద్దేశించి ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఆర్థికఇబ్బందులు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల్ని ఆదుకోవాలని సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కి విజ్ఞప్తి చేశారు.

## పసుపు వర్ణంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వయంభూ

**చోడవరం,ఆగస్టు 28, ప్రభాతవార్త**



చోడవరంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా స్థానిక స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం స్వామివారు దుర్వా సహిత పసుపు వర్ణంలో కార్యసిద్ధి గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి రోజు స్వామి వారు రోజుకోవర్ణంలో భక్తులకు దర్శనమిస్తారు.

# ఫలించిన రామకృష్ణ ప్రయత్నం..

- నిరాహార దీక్షను విరవింపజేసిన బత్తుల తాతయ్య బాబు
- సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు..
- నియోజవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రామకృష్ణ

**ఎలమంచిలి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



పట్టణంలో గత రెండు రోజుల నుండి 23వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ కొక్కిరాపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడం లేదంటూ, మున్సిపల్ పాలకవర్గం గానీ అధికారులు గానీ కనీసం నాలుగున్నర సంవత్సరాలుగా కొక్కిరాపల్లి వార్డును పట్టించుకోలేదంటూ చేపట్టిన నిరాహార దీక్ష గురువారం జిల్లా పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ మున్సిపల్ మంత్రి నారాయణతో మాట్లాడామని నారాయణ ఇచ్చిన హామీ మేరకు కొక్కిరాపల్లి గ్రామానికి సుమారు కోటి రూపా యల నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పడంతో రామకృష్ణను దీక్ష విరమింప చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర రోడ్డు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో 24 వార్డుల్లోనూ ఒక్క23వ వార్డులో రామకృష్ణ మాత్రమే గెలుపొందారని, అప్పటి వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం కౌన్సిలర్‌గా ఉన్న కొక్కిరాపల్లి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయలేదని దీంతో గత రెండు రోజులుగా రామకృష్ణ నిరాహారదీక్ష చేపట్టారని దీనిని మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సుమారు కోటి రూపాయల నిధులతో ఆ వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడంతో దీక్షను విరమింప చేసామని అన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో రామకృష్ణ వార్డును పూర్తిగా అభివృద్ధిని మర్చిపోయారని ఇప్పుడు అదే పాలకవర్గం పార్టీలు మారిన అభివృద్ధి విషయంలో మాత్రం రామకృష్ణ వార్డును పట్టించుకోవడం లేదంటూ రామకృష్ణ చేపట్టిన దీక్షకు మంత్రి నారాయణ స్పందించి అభివృద్ధికి హామీ ఇచ్చారని అన్నారు. ఈ నిరాహార దీక్ష ప్రభుత్వం మీద కాదని ఇక్కడ ఉన్న పాలకుల మీద మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పట్టణ కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొటారు సాంబ, రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు బొద్దపు రమణ, క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, సేనాపతి నాగేశ్వరరావు, కాండ్రకోట చిరంజీవి, ఆడారి రమణబాబు, కడియం అనురాధ, రేపాక మాలతి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కొక్కరాపల్లి గ్రామ యువత మహిళలు పాల్గొన్నారు.

## వమ్మవరం గ్రామంలో మహాలక్ష్మీ అమ్మవారి జాతర..

### - హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక పూజలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం వమ్మవరం గ్రామంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి జాతర సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అమ్మవారిని దర్శించుకొని, అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన హోం మంత్రి అనితకు మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం వినోద్ రాజు పల్లెలు బుజ్జి తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. వందలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జై బోలో గణేష్ మహారాజ్‌కి..
## గ్రామ గ్రామాన గణేష్ మండపాలు

**గొలుగొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త**



వినాయక చవితి మండపాలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి గణనాథుడిని నిలిపి గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలో గణేష్ పూజలు ఎంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులంతా మండపాల గణనాథుడికి ప్రత్యేక పూజలు జరిపించారు. భారీ విగ్రహాలతో పాటు బుల్లి గణపయ్యలు కూడా ప్రతి ఇంటి దగ్గర పూజలు జరిపారు. ఒక పెద్ద పండగల మొదటి పూజ నిర్వహించి ఆశీస్సులు పొందారు. మండలంలో 27 గ్రామపంచాయతీలో గ్రామంలో ఒకటి నుంచి మూడు మండపాల వరకు ఏర్పాటు చేసి ఘనంగా కొల్చారు. భారీ అలంకరణలు, విద్యుత్ తోరణాలతో అలంకరించారు. చీడిగుమ్మలలో మొట్టమొదటిసారిగా నూతన రామాలయంలో వినాయక చవితి పూజలు నిర్వహించారు. ప్రధాన గ్రామాలైన ఏ ఎల్ పురం, చోద్యం, గొలుగొండ, కొత్త మల్లంపేట, ఏటి గైరంపేట, పాకలపాడు, కొత్త ఎల్లవరం, పాతకృష్ణాదేవపేట గ్రామాల్లో భారీ విగ్రహాలను నిలిపారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో ఒక్కరోజు పూజలు అనంతరం సాయంత్రం నిమగ్నం భారీ ఊరేగింపుగా నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో నవరాత్రులు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల కమిటీ సభ్యులు పెద్దలు మహిళలు పిల్లలు ఎంతో సంతోషంగా గడిపారు. ప్రభుత్వం కూడా ఉచిత కరెంట్ అందించడంతో విద్యుత్ శాఖ నుండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. అలాగే మండపాలకు అనుమతులు కూడా ఉచితంగా అందించడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గొలుగొండ,కృష్ణాదేవిపేట ఎస్సైలు రామారావు, తారకేశ్వరరావు సిబ్బందితో గ్రామాల్లో పర్యటించి ఉత్సవ కమిటీలకు సూచనలు చేస్తూ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేది విధంగా చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా బోడపాటి జన్మదిన వేడుకలు.. హాజరైన మంత్రి "నాదెండ్ల"

**నక్కపల్లి,ప్రభాతవార్త**




రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు జన్మదిన వేడుకలు పాయకరావుపేట నియోజకవర్గం లోని నక్కపల్లి నక్కపల్లి కేంద్రం తోపాటు విశాఖపట్నంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడపాటి శివ దత్ జన్మదిన వేడుకలకు జనసేన పార్టీ శాసనసభ్యులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. శివ దత్తు జనసైనికులు ఘనంగా సత్కరించారు. నక్కపల్లి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యేలు రమేష్ బాబు, శ్రీధర్, వంశీకృష్ణ యాదవ్ బొలిశెట్టి శ్రీనివాస్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోన తాతారావు, తోట నగేష్, ఆకేటి గోవిందరావు, కురుందాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, ఎలమంచిలి చంద్రరావు తో పాటు పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నవరాత్రులు ప్రారంభం

**అగనంపూడి, ప్రభాతవార్త**



సంపత్ వినాయక నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా పెద్ద మడక మీ సంపత్ వినాయక ఆలయంలో పూజలు అత్యంత వైభవంగా నిర్వహించిన సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాల్ని విజయవంతం చేసి అనంతరం ఆలయం వద్ద ప్రసాద వితరణ కూడా జరిగింది ఈ కార్యక్రమాలు సంపత్ వినాయక ఆలయ కమిటీ మరియు అర్చకులు ఘనంగా జరిగాయి కమిటీ వాళ్ళు ఆలయాన్ని ముస్తాబు చేసి అన్ని సౌకర్యాలు భక్తులకు సమకూర్చడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మూటూరు వెంకట రమణ, కార్యదర్శి మడుగుల నర్సింగరావు విందుల నారాయణరావు మజ్జి శ్రీనివాసరావు నెల్లి శ్రీను మడుగుల జగ్గారావు అమర పిన్ని సోమేశ్వరరావు అప్పలరాజు చిన్నారావు గంగరాజు వరహాలు రావు తదితరులు పాల్గొన్నారు

## కరెంట్‌షాక్‌తో విద్యుత్ కార్మికుడు మృతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు గణేష్ మండపానికి లైటింగ్ కడుతుండగా విద్యుత్ వైర్లు ఒక్కసారిగా కలిసిపోయి షాక్ తగలడంతో ఒక విద్యుత్ కార్మికుడు మృతి చెందిన సంఘటన.! మండలంలోని కాగిత గ్రామానికి చెందిన జిగటాల విజయ్ కుమార్ (23) వినాయక చవితి సందర్భంగా నక్కపల్లి పట్టణంలోని ఈ ఎన్టీఆర్ నగర్ లో లైటింగ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యాడు. ఆ లైటింగ్ కడుతుండగా విద్యుత్ వైర్లు చేతికి తగలడంతో ఒక్కసారిగా కిందికి పడిపోయాడు .పరిస్థితి గమనించిన నిర్వాహకులు నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ విజయ్ కుమార్ మృతి చెందాడు. విజయ్ కుమార్ కు గత సంవత్సరమే వివాహమైంది. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు సీఐకే. కుమార్ స్వామి కేసులు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాడ వాడలా గణనాథులు..

**ఎలమంచిలి, ఆగస్టు 28, ప్రభాతవార్త**





వినాయక చవితి పర్వదినం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని ప్రతి వీధిలోను మండపాలను ఏర్పాటు చేసి వివిధ రూపాలలో గల గణనాథులను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ద్వారకా నగర్, కొత్తపేట, మిలటరీ కాలనీ, స్టేషన్ రోడ్డు, గాంధీనగరం, తులసీ నగర్, పాత వీధి, సైతార పేట రోడ్డు జంక్షన్ వద్ద వినాయక మండపాలును ఏర్పాటు చేసి మండపం వద్ద ప్రత్యేక దీపాలంకరణ ఏర్పాటు చేయడంతో భక్తులు గణనాథులను చూసేందుకు బారులు తీరారు.మండపాలు ఏర్పాటుచేసిన వాటిని పోలీసు సిబ్బంది సూచనల మేరకు ముందస్తు జాగ్రత్తలను తీసుకున్నారు.

## ఒడ్డిమెట్ట వినాయకుడికి లడ్డు బహూకరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ, కోస్తా జిల్లాల భక్తుల ఆరాధ్య దైవం మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వినాయకునికి ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా నక్కపల్లి కి చెందిన మేడేటి శంకర్ 11 కేజీల లడ్డు స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి మొత్తం ఉంచారు ఇదే కాకుండా వచ్చిన భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదాన్ని శంకర్ పంపిణీ చేశారు. ముందుగా మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ చేతుల మీదుగా ఈ లడ్డూను శంకర్ అందజేశారు.

## స్ట్రీట్ వెండర్స్ అందరూ జోన్ విధానాలు సక్రమంగా పాటించాలి

### - కమిషనర్ ప్రసాద్ రాజు

**ఎలమంచిలి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మన్ గా ఉన్న మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ స్వీట్ వెండర్స్ అందరూ జోన్ విధానాలను సక్రమంగా పాటించాలని, గ్రీన్ జోన్ గా ఉన్న ప్రదేశాలలో మాత్రమే అమ్మకాలు కొనసాగించాలని, మెయిన్ రోడ్ లో ఉన్న వెండర్స్ కి కొన్ని నియమాలు పాటించాలని రోడ్డు వెనక్కు జరిగి పాదాచారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. వీధుల్లో, రోడ్డు పక్కన అమ్మకాలు జరిపే వారందరికీ సర్వే నిర్వహించడం జరిగిందని అందరికీ త్వరలో గుర్తింపు కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఎవరైనా సమస్యలతో ఇబ్బంది పడితే వారు ఉన్న ప్రదేశాలకు స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ ఫీల్డ్ అధికారులు పాల్గొన్నారు. బ్యాంకులు స్ట్రీట్ వెండర్స్‌కి ఇచ్చే రుణాలు గురించి సిబిల్ ప్రాధాన్యత గురించి వివరించారు. మెప్మా సీఎం ఎం పద్మావతి మాటాడుతూ ముద్ర రుణాలు, స్ట్రీట్ వెండర్ గ్రూప్స్ గురించి వివరించారు. వారికి ఇచ్చే రుణాలు సక్రమంగా వినియోగించుకుని ఆర్థిక భరోసా పొందాలని చీటీ వ్యాపారుల లోన్స్ నుండి బయటపడి సిఐజి గ్రూప్స్ ద్వారా లోన్స్ పొందాలని తెలియజేశారు. డిజిటల్ సర్వీస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రోలర్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన విద్యార్థిని అనన్య

**నక్కపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గ్రామానికి చెందిన రైడ్ అండ్ రైజ్ స్కూల్ 6వతరగతి విద్యార్థిని వి. నయన్ అనన్య రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచింది. కాకినాడలో ఆగస్టు 22 నుంచి 25వ తేదీ వరకు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 2వ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్లో పాల్గొని, రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అవినాష్ మాట్లాడుతూ "రైడ్ అండ్ రైజ్ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఆటలలోనూ ప్రతిభ కనబరుస్తుండటం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో విద్యతో పాటు ఆట, పాటలలో శిక్షణ కల్పిస్తూ, వారి ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల కృషి చేస్తుంది. రాష్ట్ర స్థాయి పోటీలలో మా విద్యార్థి విజయం సాధించడం పాఠశాలకు గర్వకారణం" అని అభినందించారు. ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ విజయినిని అభినందించారు.

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్‌గా "గుమ్మళ్ళ"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్‌గా పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం కాగిత గ్రామానికిచెందిన గుమ్మళ్ళ గోవిందరావును నియమిస్తూ ఎపి స్టేట్ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కె. ప్రభాకర్ రావు ఆదేశాలు జారీ చేసారు. కాంగ్రెస్ పార్టీ అభిమానిగా, పార్టీ కష్టకాలంలో పార్టీతోనే ఉంటూ, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న గోవిందరావు సేవలను గుర్తించి కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గా నియమించినట్లు ప్రభాకర్ రావు తెలిపారు.

## మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఎస్పీ ఆర్థిక సాయం

**అనకాపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వి.ఈశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 2,12,200/ ఆర్థిక సహాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ ఆర్థిక సాయం డెత్ రిలీఫ్ ఫండ్, కోఆపరేటివ్ థ్రిఫ్ట్ ఫండ్, మంత్లీ సబ్‌స్క్రిప్షన్ సంబంధించిన నగదు చెక్ ను దివంగత హెడ్ కానిస్టేబుల్ సతీమణి వి.పద్మకి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కన్నుమూయడం బాధాకరమని పేర్కొంటూ, పోలీసు శాఖ పూర్తిగా అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బి.రామకృష్ణ పాల్గొన్నారు.




## పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అరకులోయ, ఆగస్టు 27, ప్రభాతవార్త**



అరకులోయ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుక, అన్న సమారాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వినాయక చవితి సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం లో వినాయక చవితి వేడుకను భక్తి, శ్రద్దలతో జరిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందు గణనాథుడికి సిఐ, ఎస్ ఐ, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం గణేష్ ని ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమగ్నం చేశారు. అన్న సమారాధన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, టిడిపి నాయకులు, శెట్టి బాబు రావు, నాగరాజు, వెంకట్, చందు పాడి, జనసేన పార్టీ నాయకుడు చిరంజీవి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, మోటార్ యూనియన్ ప్రతినిధులు, స్థానికులు పెద్ద ఎత్తు లో పాల్గొన్నారు.

## ఆదాని విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వ్యతిరేక పోరాటం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భోనంగి చిన్నయ్య పడాల్**

**చింతపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు ట్రూ ఆఫ్ చార్జీ కు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. గురువారం చింతపల్లి విద్యుత్ సబ్స్టేషన్ ఎదురుగా తుపాకీ కాల్పుల్లో మరణించిన విద్యుత్ పోరాట యోధులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ఆనాటి ప్రభుత్వ హయాంలో కాల్చి చంపబడ్డారన్నారు. వారి 25వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరిగ్గా 25 సంవత్సరాల క్రితం 2000వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను ప్రభుత్వం కాల్చి చంపిందని ఆయన గుర్తు చేశారు. వారి 25వ వర్ధంతిని జ్ఞాపకం చేసుకుంటూ, ఆ విద్యుత్ పోరాటయోధుల స్ఫూర్తితో ఆదానీ స్మార్ట్ మీటర్లకు ట్రూ ఆఫ్ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజల్ని ధన్య వంతులను గా చేసి మళ్లీ అటువంటి పోరాటం చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ అధికారులు షాపు యజమానులకు, విద్యుత్ గృహ వినియోదారులకు తమ దగ్గర ఉన్న విద్యుత్ మీటర్లు తీసివేసి దౌర్జన్యంగా అదానీ స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగిస్తున్నారని ఆరోపించారు. ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతను ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. విద్యుత్ గృహ మరియు షాపు యజమానులు వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి రాంగి ధనంజయ్ మాట్లాడుతూ విద్యుత్ మృతవీరుల పోరాటాల స్ఫూర్తితో రక్తంతో తడిసిన నేల ఎప్పుడు వారి పోరాటాలకు రుణపడి ఉంటుందని ఆ పోరాటాలను వారసత్వంగా కొనసాగిస్తామని మృత వీరులకు జోహార్ లభిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు మహిళలు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు భోజనాలు ఏర్పాటు చేసిన అన్నదాత జమాల్ ఖాన్

**చింతూరు ఆగస్టు 28 ప్రభాతవార్త**



మన్యంలో అకాల వర్షాలు దంచి కొడుతున్నాయి దాంతో ఏపీ ఒరిస్సా లను కలిపే రహదారితో పాటు చింతూరు విఆర్ పురం మండలాలను కలిపే రహదారి నీట మునిగిపోయింది. దాంతో రవాణా సౌకర్యాలు స్తంభించి రోడ్ల వెంబట వందలాది లారీలు నిలిచిపోయాయి. చింతూరు మీదుగా ఒరిస్సా కు వెళ్లే జాతీయ రహదారి కుయుగూరు వద్ద వరద నీటితో ముంపుకు గురికావడంతో భారీ సంఖ్యలో వాహనాలు రహదారిపై నిలిచిపోయాయి. గత రెండు రోజులుగా రోడ్లపై నిలిచిపోవడంతో చట్టిజాతీయ రహదారి 30 వద్ద వందల సంఖ్యలో లారీలు నిలిచిపోవడంతో డ్రైవర్లు అవస్థలు పడుతున్నారు. వారి ఇబ్బందిని గమనించి జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ వెంటనే తన సిబ్బందితో భోజనాలను వండించి ఆటోల్లో ఒరిస్సా రహదారిపై ఉన్న లారీ డ్రైవర్లకు, చట్టి జాతీయ రహదారిపై నిలిచిపోయిన లారీ డ్రైవర్లు ఉచితంగా భోజనాలు అందజేశారు. ఆయుర్వేద వైద్యం తో పాటుగా అన్నదాతగా ప్రజల్లో జమాల్ ఖాన్ నిలిచినారు. ప్రతి ఏటా వరదల సమయంలో జాతీయ రహదారులపై చిక్కుకున్న లారీ డ్రైవర్లకు భోజనాలు వండించి స్వయంగా సిబ్బంది చేత అందజేయడం చేస్తున్నారు. లారీ డ్రైవర్లు జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా చేసిన సేవా కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెకెసి ట్రస్ట్ ఛైర్మన్ జమాల్ ఖాన్. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, సభ్యులు అబ్రార్ ఖాన్, రియాజ్, అజీజ్, ఎస్కె సమీర్, యాకుబ్ పాషా, పాల్గొన్నారు.

## మాడగడలో ఘనంగా బలి పారోబ్ పండగ

**- గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**అరకు రూరల్, ఆగస్టు 28; ప్రభాతవార్త**



అరకులోయ మండలం గ్రామంలో స్నేహ భావాన్ని పెంపొందించే ఆదివాసి సాంప్రదాయ పండగ బలి పారోబ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా మాడగడ గ్రామస్తులకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఒకే గ్రామ పరిధిలో జరిగే బలి పారోబ్ 12 రోజుల పాటు జరగనుంది. గ్రామంలోని వివిధ కుటుంబాలకు చెందిన 12 మంది అన్నదమ్ముల భార్యలు ఇసుకతో ఊరేగింపు భీమరాజు గ్రామ దేవుడి గుడి దగ్గరకు గ్రామస్తులతో కలిసి ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఊరిలో ఇద్దరు మహిళా పూజారులు భక్తి, శ్రద్ధలతో పూజలు చేసి 12 మంది మహిళలకు గోధుమ విత్తనాలు అందించారు. వీటిని ఇసుక లో కలిపి పండగ జరిగే 12 రోజులు పాటు గుడి వద్ద ఉంచడం ఆనవాయితీ. అనంతరం వాటి నుంచి వచ్చే పూలు బలి పుష్పాలుగా పరిగణిస్తారు. వీటిని ఆ మహిళలు ఎవరికైతే అందిస్తారో అప్పటినుంచి వారిని స్నేహితులుగా భావిస్తారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా స్నేహితులను భావించడం ఈ పండగ సాంప్రదాయం. ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మారగల గ్రామస్తులకు సామాజిక మాధ్యమం యాక్స్ ద్వారా శుభాకాంక్షలు తెలపడంతో మాడగడ గ్రామస్తులు యువత ఆనందం వ్యక్తం చేశారు. కాగా ఈ పండగ ఈనెల 25న ప్రారంభమై, వచ్చే నెల 5వ తేదీ వరకు జరగనుంది.

## నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యం

**పాడేరు,ఆగస్టు28, ప్రభాతవార్త**



పాడేరు తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యారల కొరకు మినిమమ్ లెర్నింగ్ స్టడీ మెటీరియల్స్ ను తయారు చేసే ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు సబ్జెక్టు వారీగా రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జి.జాన్సన్ దేవరాజ్ అవగాహన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు అర్థం అయ్యేలా సులభ శైలిలో తెలుగులో కుడివైపు ఇంగ్లీష్ మేటర్లో తెలియజేసారు.స్వామ గ్రాహక మైన విషయ పరిజ్ఞానాన్ని గిరి విద్యార్థులకు అందించే లక్ష్యంతో కొత్త పాఠ్యపుస్తకాలకు అనుగుణంగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా మెటీరియల్స్ ఉండాలని ఉపాధ్యాయులకు ఉద్బోధించారు.తక్కువ పేజీలలో పాస్ గ్యారంటీ మెటీరియల్స్ తయారు చేయాలని జాన్సన్ దేవరాజ్ సూచించారు.గిరిజన సంక్షేమ డైరెక్టర్ సదా భార్గవి ఈ మెటీరియల్స్ పుస్తకాలను అందరికీ అందించేందుకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

# భారీవర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులు

**- గిరిజన గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు స్తంభించిన రవాణా వ్యవస్థ**

**- వర్షాల కారణంగా ఇల్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్రా త్రినాథ్ డిమాండ్**





**ముంచంగిపుట్టు, ఆగస్టు 28, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కుండపోత వాన కురవడంతో వాగులు వంకలు గెడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో పాటు ఆయా గ్రామాలకు రవాణా వ్యవస్థ రాకపోకలుస్తంభించిపోయాయి. అంతేకాకుండా భారీ వర్షాల కారణంగా చాలా గ్రామాల్లో మట్టి ఇల్లులు నేలకూలిపోవడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. అంతేకాకుండా రైతులు ఎంతో కష్టపడి పండించుకున్న ధాన్యం రాగులు సామలు వంటి పంట సైతం నీట మునిగిపోయాయి అదేవిధంగా ఇళ్లల్లో దాచుకున్న ఆహార ధాన్యాలు, నిత్యవసర వస్తువులు సైతం తడిసి ముద్దయి తినేందుకు పనికిరాకుండా పోయాయని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్రా త్రినాథ్ మాట్లాడుతూ గత వారం రోజులుగా బారి వర్షం కారణంగా జబడ గ్రామస్థురాలు పాంగి ముత్తురా ఇల్లు కూలి పోయిందని, ఆ ఇంట్లో ఉన్న ధాన్యం, నిత్యావసర వస్తువులు మొత్తం తడిసి పనికిరాకుండా పోయాయని ఆమె నిరాశ్రయురాలు అయిందని అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో సైతం ఇదే పరిస్థితి నెలకొని ఉందని చాలా గ్రామాల్లో భారీ వర్షాల కారణంగా ఇంటి గోడలు కూలిపోయి గిరిజనులు నిరాశ్రయులు అవుతున్నారని దానితో చాలా ఇబ్బందులు పడుతున్నారనీ, అందుకు ప్రభుత్వం స్పందించి ఇల్లు కోల్పోయిన బాధితులకు కొత్త ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేయాలని, తక్షణమే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. టి.గోపాల్, టి.గణపతి, పురుసుత్తి, మహదేవ్ ప్రజలు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ డైరెక్టర్లకు ఘనసన్మానించిన కూటమి నాయకులు

**ముంచంగిపుట్టు, ఆగస్టు 28, ప్రభాతవార్త**



పార్టీ అధిష్టానం నూతనంగా నియమించిన పిఎసిఎస్ ఛైర్మన్ సామల బాబూజీ, డైరెక్టర్లుగా బొగడాయత్ బలరాం రొబ్బ. గణపతి లు బాధ్యతల స్వీకరణ సందర్భంగా మండల అధ్యక్షురాలు కె సన్యాసమ్మ ఆధ్వర్యంలో గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ముంచంగిపుట్టు కూటమి నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభ కార్యక్రమంలో ముఖ్య అతిధులు కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు పాల్గొని శాలువా కప్పి కండువ వేసి పూలదండతో ఘన సన్మానం చేశారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ మండలం పరిధిలో పిఎసిఎస్ సభ్యుతం కలిగిన రైతులు కేవలం 1336మంది మాత్రమే ఉన్నారని రైతులు 10వేల పై చిలుకు చేయాలని సంస్థ అభివృద్ధికి కృషి చేసే బాధ్యత తీసుకోవలని, నిత్యం రైతులతో అందుబాటులో ఉండాలిని, పార్టీ పట్ల నిబద్ధతతో ఉంటూ పార్టీ నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తేవాలని, ఎటువంటి అవకతవకలు తావు లేకుండా మెరుగైన సేవలు అందించాలని కూటమి నాయకులు సూచించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ మాట్లాడుతూ సామల బాబూజీ రావుకు పిఎసిఎస్ ముంచంగిపుట్టు మండల చైర్మన్గా ఇవ్వడం, అదే విధంగా పిఎసిఎస్ డైరెక్టర్లుగా బోగాడాయత్ బలరాం, రోబ్బ గణపతి లకు పదవులు ఇవ్వడం ఎంతో సంతోషదాయకమని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్, అరకుపార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రవణ్ కుమార్, అరకు అసెంబ్లీ ఇంచార్జ్ దొన్ను దొర, గుర్తించి పిఎసిఎస్ చైర్మన్గా ఇవ్వడం మంచి పరిణామంగా భావిస్తూ ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా రైతులకు వ్యవసాయ రుణాలు, పనిముట్లు, పవర్ టిలర్, తోడ్పాటును కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి అన్ని విధాల సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటూ ప్రజాసేవలో మంచి గుర్తింపు తెచ్చుకొని పిఎసిఎస్ సంఘ అభ్యున్నతికి కృషి చేయాలని, సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధికి కృషి చేసి ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఈ సందర్భంగా అమెకోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి గడ్డంగి. రామమూర్తి, జనసేన పార్టీ అధ్యక్షులు రేయ్యాల. శ్రవణ్ కుమార్, మాజీ అధ్యక్షులు కిల్లో. బలరాం, వి. రామారస్వామి, పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి. శాస్రిబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. మత్యారావు, సర్పంచ్లు పి పాండురంగస్వామి, వి లక్ష్మణ్, కె శివశంకర్, టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కె. జాగత్రాయ్, ఉపధ్యాసుడు, పి కామేశ్వరరావు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించవద్దు ఆదివాసుల అడవి,భూమి,నీరుపర్యావరణము నాశనం చేయవద్దు

**హుకుంపేట, ఆగస్టు 28,ప్రభాతవార్త**



పంచాయతీ గ్రామంలో మరియు పెదకోట, చిట్టంపాడు, గుజ్జెలి ప్రాంతంలో అదని, నవయుగ ప్రైవేటు కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని కోరుతూ గురువారం మజ్జి వలస ఆదివాసీ గ్రామ సభ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం భుర్జ పంచాయతీ మజ్జి వలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ఆగస్టు 28 తేదీన గ్రామ సభ ఏర్పాటు చెయ్యాలనీ నోటీస్ ఇచ్చినందు న భుర్జ పంచాయతీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణము జరిగితే 14 గ్రామంలో 5 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారనీ పంచాయతీకి చెందిన వందలాది మంది ఆదివాసులు గ్రామసభలో హాజరయ్యి నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సభ సందర్భంగా భారీ గర్జన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ భుర్జ పంచాయతీలో 14 గ్రామ పరిధిలోని 5 వేల మంది ఆదివాసులు జలసమాధి చేస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు వేయాలనీ డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి నిర్మిస్తున్న సర్వే రాళ్ళు పగలుగొట్టాలని ఆదివాసులకు పిలుపిచ్చారు. ఆదివాసీలకు 5 వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులైన పీసా చట్టం, అటవి హక్కుల, 1/70 చట్టన్నీ ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి వేల ఎకరాల అటవి, జీరయితి భూములు కేటాయించడాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి బలదేవ్, హుకుంపేట మండల కార్యదర్శి టి కృష్ణారావు. భుర్జ పంచాయతీ ఎంపీటీసీ మజ్జి హరి, చర్పంచ్ కె. మొత్తి, ఉప సర్పచ్ లక్ష్మీ, పిసా అధ్యక్ష విజయకుమార్. కార్యదర్శులు ప్రసాదు సురేష్ కుమార్, పరుశురాం, పంగి హరి, సొనపటి వార్డు నెంబర్ గాసన్న వరునకుమర్ బాలరాజు హుకుంపేట మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వి.లక్మణ్, గిరిజన సంఘం మండల నాయకులు కె. రామారావు, అనంతగిరి మండలం టోకురు పంచాయతీ చర్పంచ్ కిల్లో మోసియా మజ్జి వలస యువత కృష్ణం రాజు తోపాటు వివిధ గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అతిది అధ్యాపక పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**అరకులోయ, ఆగస్టు 28, ప్రభాతవార్త**



202526 విద్యా సంవత్సరానికి గాను అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మాథమాటిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టులు బోదించుటకు అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పీజీ, ఏపి సెట్, నెట్ లేదా పిహెచ్ డి పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 1 న డెమో క్లాస్ ఇవ్వవలసిన ఉంటుందని చెప్పారు.

## జిల్లాలో 3 వేల మలేరియా పాజిటివ్ కేసులు

**- జిల్లా వైద్యాధికారి టి. విశ్వేశ్వరనాయుడు**

**రాజవొమ్మంగి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు వేల మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కాగా మూడు మరణాలు జరిగినట్లు జిల్లా వైద్యాధికారి టి. విశ్వేశ్వరనాయుడు అన్నారు. గురువారం మండలంలో మూడు పి. హెచ్. సి లను అయన ఆకస్మిక తనిఖీలను చేసి సమస్యను గుర్తించారు. అనంతరం జడ్డంగి పి. హెచ్.సి లో ప్రభాతవార్తతో అయన మాట్లాడుతూ జిల్లాలో 65 పి. హెచ్.సి లో ప్రతీ నెలా 1, 200 ప్రసవాలు జరుగుతున్నాయని, శిశుమరణాలు కూడా జరుగుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 4.80 లక్షలు మందికి సికిల్ సెల్ పరీక్షలను చేయడం జరిగిందన్నారు. రెండో దశ పరీక్షలు 14 వేలు చేయాలన్నారు. 1,800 మందికి సికిల్ సెల్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. జిల్లాల్లో గల చింతపల్లి, పాడేరు, కూనవరం, చింతూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చంటి పిల్లలు వైద్యులు అవసరమన్నారు. ఒక్కో వైద్యాధికారికి నెలకు రూ. 2.50 లక్షలు వేతనం ఇస్తామన్నారు. చింతపల్లి రంపచోడవరం, రాజవొమ్మంగి, కూనవరం, చింతూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అవసరమన్నారు. ఒక్కొ వైద్యాధికారికి నెలకు రూ. 53, 695లు వేతనంగా ఇస్తామన్నారు. జిల్లాలో 297 హెల్త్ సబ్ సెంటర్స్ ఉన్నాయన్నారు. జిల్లాలో గల 65 ఆసుపత్రుల ఒక్కొ ఆసుపత్రికి రూ. 4 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 30 మంది వైద్యాధికారులు భర్తీ కావాలన్నారు. వి. ఆర్. పురం, చింతూరు మండలాల్లో ప్రజలకు దోమతెరలను స్వచ్ఛంద సంస్థలు పంపిణీ చేశాయన్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, సర్పంచులు లోతా రామారావు, కొంగర మురళీకృష్ణ, యంపి హెచ్. ఇ ఓ గొడుగు నాగవాసు, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, స్టాఫ్ నర్స్ శిరీష, పార్మాసిస్ట్ దుర్గ, ఎల్ టి బొరగా తమ్మన్నదొర, జిల్లా ఇ. ఓ లక్ష్మణరావు, యు. డి. సి కిరణ్, డ్రైవర్ ప్రకాష్ పాల్గొన్నారు.

## 31 వరకూ ఫసల్ బీమా గడువు పెంపు

**రాజవొమ్మంగి, ఆగస్టు 28, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన లో చేరడానికి ఈనెల 31 వరకూ గడువును పెంచినట్లు మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు. ప్రదాన్ మంత్రి ఫసల్ బీమ యోజన పథకంలో 2025 ఖరీఫ్ సీజన్ కి గాను వరి పండించె రైతులు అందరు పంటల బీమా చేయించు కోవాలన్నారు. రూ.647లు ఎకరానికి ప్రీమియంను బ్యాంక్, సి. ఎస్.సి సెంటర్, పోస్టాఫీస్ లో కాని జాతీయ పంట బీమా పోర్టల్లో ప్రీమియం చెల్లించవచ్చునని అ న్నారు. ప్రీమియం నిమిత్తం ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్ / కౌలు కార్డ్, బ్యాంకు పాస్ బుక్, ఏరియా సౌన్ సర్టిఫికెట్,. ఫోన్ నెంబర్ను తీసుకొని వెళ్ళాలన్నారు.

## సూపర్ 50లో ఆశ్రమోన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ

**రాజవొమ్మంగి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమ బాలురు, బాలికో న్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు రంపచోడవరం డివిజన్ స్థాయిలో 35 ఆశ్రమోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలను ఈ నెల 28 తేదీన పరీక్షలను నిర్వహించారు. డివిజన్ స్థాయిలో అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలకు చెందిన 117 మంది విద్యార్థులు, 147 మంది విద్యార్ధినులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 50 మంది విద్యార్థి నులు, 50 మంది విద్యార్థులు ప్రతిభను చాటా రు. ప్రతిభను చాటిన 50 మంది విద్యార్థినులను కె. యర్రంపాలెం బాలికొన్నత పాఠశాల, 50 విద్యార్థులను దేవరపల్లి ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రత్యేకంగా విద్యాబ్యాసం చేయించి రాష్ట్ర స్థాయిలో గిరిజన విద్యా ప్రతిభను చాటాలని ఐ. టి. డి. ఏ లక్ష్యం గా తెలుస్తోంది. ఈ పరీక్షల్లో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఈ ఆశ్రమోన్నత పాఠశాల కు చెందిన వాసా నదీప్ ప్రధమస్థానంలో ప్రతిభను చాటాడు. ద్వితీయంలో బొంకు జ్యుపేటర్, తృతీయంలో వాసంశెట్టి జస్వంత్, కలింకోట సుబ్బారావు, ఆవుగడ్డ రాజేష్, చెంబుల లోవరాజు, కుడుముల అభి వాల్మీకి ప్రతిభను చాటారు. రాజవొమ్మంగి బాలికొన్నత ఆశ్రమ పాఠశాలకు చెందిన ముర్ల అను, పొత్తూరి వైష్టవి, పాము సుస్మిత, సింగంపల్లి బాలికొన్నత ఆశ్రమ పాఠశాల విద్యార్థి నులు గెమ్మెల తేజారాణి, సోముల శారదాదేవి, వీకా జోషిత, అమినాబాద్ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల నుండి మైలబోయిన ఉమా మహేశ్వరి, కోమాకుల అలేఖ్యశ్రీ, మొండెం సంధ్య ఎంపికయ్యారు.

## 390 బి.ఎస్.ఎన్ఎల్ టవర్స్ ఏర్పాటు పూర్తి..

**- మరో 27 టవర్స్ నిర్మాణానికి సన్నాహాలు**

**- జిల్లా ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ రాజు**

**రాజవొమ్మంగి, ఆగస్టు 28, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో 390 బి. ఎస్. ఎన్ ఎల్ టవర్స్ ఏర్పాటు జరిగిందని, మరో 27 టవర్స్ నిర్మాణాలకు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నట్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బి. ఎస్. ఎన్. ఎల్ జిల్లా జనరల్ మేనేజర్, ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు తెలిపారు. ఒక్కో టవర్ నిర్మాణానికి రూ. కోటి లు వ్యయం అయినట్లు ఆయన అన్నారు. రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి, రాజవొమ్మంగి, లాగరాయి, దుర్గానగర్ గ్రామాల్లో టవర్స్ ఉండగా మరో 34 టవర్స్ నిర్మించడం జరిగిందన్నారు. నెలకు కనీసం రూ. 10 లక్షలు ఆదాయం రావాల్సి ఉందన్నారు. బి. ఎస్. ఎన్. ఎల్ టవర్స్ నిర్వహణ బాధ్యతలను పేసి డి. జి. టెక్ సంస్థకు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రతీ టవర్ వద్ద ఆప్రాంతం వారితో మేళా ఏర్పాటు చేసి సిమ్ లు అమ్మకాలు చేయనున్నట్లు వెల్లడిం చారు. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ప్రజలు సహకారం అవసరమని అన్నారు.

# 31 కేజీల గంజాయి పట్టివేత

**- గంజాయి అక్రమ రవాణాకు ఉపయోగించిన షిఫ్ట్ కార్ సీజ్**

**- మూడు సెల్ ఫోన్లు, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం**

**- ముగ్గురు నిందితుల అరెస్ట్ రిమాండ్, ఒడిస్సాకు చెందిన మరో ముద్దాయి పరార్**

**ముంచంగిపుట్టు, ఆగస్టు 28, ప్రభాతవార్త**



ఒడిస్సా నుండి ఆంధ్రాకు అక్రమంగా తరలిస్తున్న ఒక లక్ష 55 వేల రూపాయల విలువ చేసే 31 కేజీల గంజాయిని ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ తన సిబ్బందితో కలిసి బుధవారం పట్టుకున్నారు. అందుకు సంబంధించి ఎస్సై జె రామకృష్ణ గురువారం స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఒడిశా నుండి ఆంధ్ర ప్రాంతానికి అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు తమకు విశ్వసనీయ సమాచారం అందడంతో బుధవారం ముంచంగిపుట్టు మండలం కుజ్జంగి జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో కుజ్జంగి జంక్షన్ మీదుగా విశాఖ వైపు వెళుతున్న ఏపీ 30 ఏజే 5344 నెంబరు గల షిఫ్ట్ కారును తనిఖీ చేయగా అందులో ఒక లక్ష 55 వేల రూపాయల విలువ చేసే 31 కేజీల గంజాయిని గుర్తించడం జరిగిందన్నారు. ఈ గంజాయిని నిందితులు ఒడిశా నుండి విశాఖ పట్నంకు తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. నిందితులు ఈ గంజాయిని విశాఖపట్నంలో గంజాయి కి అలవాటు పడిన వ్యక్తులకు విక్రయించేందుకు తీసుకు వెళ్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. విజయనగరం జిల్లా ఆముదాలవలస మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన వనప గణేష్, అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ నందివాడ గ్రామానికి చెందిన తాంగుల బుద్ధు, డుంబ్రిగూడ మండలం కొండ్రం పంచాయతీ సర్రాయి గ్రామానికి చెందిన కుర్ర నందకుమార్ ఒడిస్సా కి చెందిన మరో యువకుడు వీరు నలుగురు కలిసి ఈ గంజాయిని మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారని తమకు అందిన సమాచారం మేరకు మాటువేసి పట్టుకోవడం జరిగిందని అయితే పోలీసుల ను చూసి ఒడిశా కు చెందిన ఒక వ్యక్తి పరారయ్యాడని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై జె రామకృష్ణ తెలిపారు.

## విద్యుత్తు ఉద్యమ అమర వీరులకు జోహార్లు అర్పించిన సిటు నాయకులు

గరివిడి ఆగస్టు,28 ప్రభాతవార్త



విద్యుత్ చార్జీల కు వ్యతిరేకంగా పోరాటం చేసి బషీర్ బాగ్ కాల్పుల్లో అమరులైన పౌరులకు సీఐటీయూ నాయకులు జోహార్లు అర్పించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వారు అమరులైన వారి త్యాగాలు వృధా కానివ్వమని ప్రతిన భూని విద్యుత్ చార్జీలు పెరుగుదల పైన,స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పై ఉద్యమిస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర, రాష్ట్ర సర్కారు విద్యుత్ విధానాలపై సమరశంఖం పూరిస్తామని సీఐటీయూ నాయకులు అంబళ్ల గౌరినాయుడు, జె.విశ్వనాధరాజు, జగదీష్, ఓ ఎస్ ఎన్ మూర్తి,చందక రామాంజనేయ,ఉత్తరావల్లి ప్రకాష్,సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్తు సంస్కరణలు పై వారు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

## తాత్కాలిక సర్పంచ్‌గా గొటివాడ సుందరమ్మ ఏకగ్రీవం

దత్తిరాజేరు ఆగస్టు 28 ప్రభాతవార్త



మండలంలోని పెదమా నాపురం గ్రామ పంచాయతీ తాత్కాలిక సర్పంచిగా గొటి సుందరమ్మను 12 మంది వార్డు నెంబర్లకు గాను 8మంది వార్డు సభ్యులు చేతులెత్తి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి వాణిశ్రీ అన్నారు గురువారం గ్రామ సచివాలయం వద్ద వార్డు నెంబర్లతో ఎన్నిక జరపగా ఉప సర్పంచ్. కు ఎన్నికై తాత్కాలిక సర్పంచుకు 5వ వార్డు నెంబర్ మార్పిన అప్పలనాయుడు బలపరిచగా మిగతా 7 నెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తాత్కాలిక సర్పంచిగా గొటివాడ సుందరమ్మ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నవీన్ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు నాకు పదవి ఇచ్చిన వార్డు మెంబర్లకు మండల పార్టీ అధ్యక్షులు.చప్ప చంద్రశేఖర్ బోడసంగి సత్యనారాయణ పెద్దింటి మోహన్ బలిరెడ్డి మంగమ్మ రామ పట్టా ప్రసాద్ కృషి వల్ల పదవి వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు పంచాయతీని పార్టీకి మరెఅంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## కూసుమూరులో పొలంబడి

తెర్లాం, ఆగస్టు 28, ప్రభాతవార్త



మండలంలో గురువారం కూసుమూరు గ్రామంలో వ్యవసాయ అధికారి పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రస్తుతం వరి పంటలో పాటించవలసిన వివిధ యాజమాన్య చర్యల గురించి వివరించడం జరిగింది మరియు రైతులతో చర్చించి వారి యొక్క సమస్యలను ప్రస్తుతం వరి పంటపై ఏ ఏ పురుగులు ఆశిస్తున్నాయి వాటి యాజమాన్యం ఏ విధంగా చేపట్టాలి తక్కువ ఖర్చుతో ఏ విధంగా పురుగులనుమరియు తెగుళ్లను పురుగు మందులు ఉపయోగించకుండా వివిధ రకాల కషాయాలు, యాంత్రిక జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా పంటను సంరక్షించవిధానాలను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈఓ వెంకటేష్, విఏఏ మధు, గ్రామ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ గ్రామ ప్రజలు మరియు రైతాంగం పాల్గొనడం జరిగింది.

## యూరియా అక్రమ నిల్వల్‌పై ప్రత్యేకత తనిఖీలు

బొబ్బిలి ఆగస్టు2, ప్రభాతవార్త



కృత్రిమంగా యూరియా నిలబెల్ ఉండి రైతులు అన్యాయం జరిగితే ఉంటాయని బొబ్బిలి వ్యవసాయ అధికారి ఎం శ్యాం సుందర్ హెచ్చరించారు. మండలంలో ఎరువుల దుకాణం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఏ విధమైన అక్రమాలు జరగలేదని తనిఖీలలో తేలింది అన్నారు. మండలంలో ఎక్కడ యూరియా అక్రమ నిల్వలు లేవని ఆయన తనిఖీల్లో తేలిందని తెలియజేశారు.

## ఆది కర్మయోగి ద్వారా8 గ్రామాల అభివృద్ధి

మక్కువ ఆగస్టు 28 ప్రభాతవార్త



మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలు 8 గిరిజన గ్రామాలు కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి ద్వారా పెదఘూశిల, నంద, అనసబద్ర, నగుళ్ళు, గుంట భద్ర, మెండంగి ఎర్ర సామంత వలస, మూల వలస గ్రామాలలో అభివృద్ధి కొరకు ఈ కార్యక్రమం ద్వారా అభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పిఓపిఆర్డి సూర్యనారాయణ తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ, పంచాయతీరాజ్ జేఈ బూరి రజిత్ మండల స్థాయి అధికారులకు పంచాయతీ స్థాయి అధికారులకు బ్లాక్ ప్రాసెస్ ల్యాబ్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ పంచాయతీ ఆఫీసర్ నాగభూషణరావు మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాథుడి నవరాత్రుల ఉత్సవాల సర్వం సిద్ధం

గరుగుబిల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త

మండలంలో అన్ని గ్రామాలలో గణనాథుడు నవరాత్రి ఉత్సవాలు సర్వం సిద్ధమైంది. విద్యుత్ దీపాలతో అంతటా మండపాలు ముస్తాబయ్యే భక్తులు కిటకిటగా వరుసగా మొక్కుబళ్ళు చెల్లించారు. మండలంలో పలుచోట్ల మట్టి గణపతి విగ్రహాలను పూజించారు. దీనివలన ఆయా ప్రాంతాలలో పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. అలాగే పూజా కార్యక్రమంలో బ్రాహ్మణోత్ములు వినాయకుడు అంటే ఆదిదేవుడే కాదు సకల గుణాల దేవుడు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటకములు, డాన్సులు కడు రమ్యంగా ప్రదర్శించారు. పలు గ్రామాలలో భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారు.

## ఈఎంఆర్ఎస్ ను సందర్శించిన సబ్ కలెక్టర్..

కురుపాం, ఆగస్టు 28 ప్రభాతవార్త



కురుపాంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి గురువారం సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను, డార్మిటరీ బ్లాక్,వంట గదిని పరిశీలించిన ఆమె అక్కడ విద్యార్థులు కొరకు వండిన ఆహార పదార్థాలను, నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని, నాణ్యమైన ఆహారంతో పాటు విద్యా ప్రమాణాలు బాగుండేలా చూడాలని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పరిధిలో ఉన్న పాత డంపింగ్ యార్డ్ పంచాయతీకి అప్పజెప్పండి

బొబ్బిలి ఆగస్టు 28 ప్రభాతవార్త



స్థానిక సంత తోట వద్ద ఉన్న జగన్నాథపురం పంచాయతీలో ఉన్న 62 బై2. 2.90 ఎకరాల స్థలాన్ని జగన్నాథపురం పంచాయతీలో ఉంది దానిని ఖాళీ చేసి ఉన్నారు దానిని పంచాయతీకి అప్పజెప్పాలని సర్పంచ్ ఎంపీటీసీలు బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ కమిషనర్ నరకువినతిపత్రం అందజేశారు. సర్పంచ్ బొద్దల పద్మ. ఎంపిటిసి రౌతు తిరుపతిరావు లు కమిషనర్ జయలక్ష్మికు చైర్మన్ శరత్ బాబుకు వినతిపత్రం అందజేశారు. దీనికి కమిషనర్ చైర్మన్ మా ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తదుపరి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు.

## కలెక్టర్ స్పందన అధికారులు పరిశీలన

శృంగవరపుకోట,ఆగస్టు28,ప్రభాతవార్త



మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ కొండ ప్రాంతంలో ఉన్న గాదిల్లోవ గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థులు ప్రమాదంతో కూడిన గెడ్డ వాగుపై ఉన్న ఇనుప స్తంభాలుపై నడిచి స్కూల్ కు వెలుతున్నారని పలు దిన పత్రికలో వచ్చిన కథనాలకు కలెక్టర్ అంబేద్కర్ స్పందించారు. ఈమేరకు ఆయన ఆదేశాలుతో తహశీల్దార్ డి.శ్రీనువాసరావు బుధవారం హుటాహుటిన తన సిబ్బందితో గాదిల్లోవ ప్రాంతంలో గెడ్డ వాగును పరిశీలించారు. ఆర్ఐ మనోజ్,గిరిజన సంఘం నాయకులు గౌరీష్, గిరిజనులు పాల్గొన్నారు.

## ప్రో కబడ్డీ లీగ్ పోటీలకు డీవీఎల్ విద్యార్థులు

శృంగవరపుకోట,ఆగస్టు28,ప్రభాతవార్త



అంతర్ పాఠశాల ప్రో కబడ్డీ లీగ్ పోటీలకు మండలంలోని భవానీ నగర్ డాక్టర్ వరలక్ష్మీ(డీవీఎల్) స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని స్కూల్ ప్రధానోపాధ్యాయులు వై.జానకీ దేవి తెలిపారు. ఈనెల 30న విశాఖలోని బెంగళూర్ వారియర్స్ ఆధ్వర్యంలో జరగనున్న కబడ్డీ పోటీల్లో డీవీఎల్ విద్యార్థులు పాల్గొంటారన్నారు. పోటీల్లో మొత్తం పది పాఠశాలలు నుంచి విద్యార్థులు పాల్గొననున్నారని విజయనగరం జిల్లా నుంచి డీవీఎల్ స్కూల్ విద్యార్థులు మాత్రమే కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు.కబడ్డీ పోటీలకు సంభందించి విద్యార్థులకు మంచి శిక్షణ అందించినందుకు స్కూల్ పీఈటీ జి.రామును ప్రధానోపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

గజపతినగరం, ఆగస్టు 28, ప్రభాతవార్త



గజపతినగరంలోని పలు ఎరువుల దుకాణాలపై గురువారం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. అయితే, ఈ దాడుల్లో అన్ని దుకాణాల్లో అన్ని సక్రమమే అని అధికారులు తేల్చారు. విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సింహాచలం ఆధ్వర్యంలోని వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఏ. కామేశ్వరరావు, కానిస్టేబుల్ సి.హెచ్. తిరుపతిరావు బృందం గజపతినగరంలో గల శ్రీ సత్య సాయి ట్రేడర్స్, శివశక్తి ఆగ్రో కెమికల్స్, మన గ్రోమోర్, గజపతినగరం పిఎసిఎస్, గజపతినగరం, గంగచొల్లపెంట లో గల రైతు సేవా కేంద్రాల్లో దాడులు చేశారు. ఈ దాడుల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేయగా, గోడౌన్లలో నిల్వలకు, స్టాక్ రిజిస్టర్లో నిల్వలతో పాటు, ఈపాస్ యంత్రాల్లో నిలువలు, బిల్ బుక్సలో లెక్కలకు ఎటువంటి వ్యత్యాసాలు లేకపోవడంతో అధికారులు వ్యాపారులకు పలు సూచనలు చేసి వెనుదిరిగారు.

## భార్యను మర్డర్ చేసి భర్త పరార్ : టౌన్ సీఐ

### మద్యం సేవించి రోజూ గొడవలే కారణం -భార్య మెడకు మిక్సీ వైర్ బిగించి హత్య -ఎంక్వైరీ చేపట్టిన పోలీసులు

సాలూరు ఆగస్ట్ 28 ప్రభాతవార్త



సాలూరులో నిన్నరాత్రి భర్తచేతిలో భార్యమృతి చెందిన ఘటన చోటుచేసుకొనగా ఆ విషయం కాస్తా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గురువారం ఉదయం పట్టణ సీఐ అప్పలనాయుడు స్థానిక విలేకరులకు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ దుగ్గానవీధిలో రాయల త్రివేణి, రామకృష్ణ భార్యాభర్తలు నివాసం ఉంటున్నారని వారికి ఇద్దరు కొడుకులు ఆదిత్య, మహిధర్ ఉన్నారని తెలిపారు. అలాగే భార్యాభర్తలు రోజు వారి కూలీగా తాపీపని వృత్తిగా చేసుకుంటు జీవిస్తున్నారన్నారు.గత నాలుగు రోజులుగా వర్షాలు పడంతో పనిలేక డబ్బులకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.దీంతో మద్యానికి బానిసైన భర్త రామ కృష్ణ డబ్బుల కోసం భార్యతో గొడవపడి ఆవేశంలో త్రివేణి మెడకు మిక్సీవైర్ చుట్టి హత్యచేసి నట్టుగా అను మాని స్తున్నామన్నారు.భార్యను మర్డర్ చేసిన తర్వాత భర్త రామకృష్ణ పరారీ అయినట్లుగా అక్కడ ఎంక్వయిరీ (ప్రాధమిక విచారణ) చేస్తే తెలిసిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

చీపురుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త



అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించారని చీపురుపల్లి సర్కిల్ పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ ఆదేశించారు. గురువారం చీపురుపల్లి సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ముఖ్య కూడళ్ళలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని, వాటినూ ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. స్టేషను ప్రాంగణంను పరిశీలించి, పోలీసు స్టేషను రికార్డులు, సిడి ఫైల్సున్ను తనిఖీ చేసి, స్టేషను ప్రాంగణంలో పార్కింగు చేసి ఉన్న వాహనాలు గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేరాల నియంత్రణ, కేసుల మిస్టరీ ఛేదనలో సిసి కెమెరాలు ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలో సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బంది దత్తత గ్రామాలు తరుచూ సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలా రావు, చీపురుపల్లి సీఐ జి.శంకరరావు, చీపురుపల్లి ఎస్ఐ ఎల్.దామోదరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి పెద్ద గెడ్డలో మత్స్యకారుడు గల్లంతు

పాచిపెంట, ఆగస్టు 28 ప్రభాతవార్త



పాచిపెంట మండలం కోటిక పెంట పంచాయతీ, కోడి కాలవలస గ్రామం నకు చెందిన జన్ని బాలరాజు (37) చేపల వేటకు పెద్దగడ రిజర్వాయర్లో నిన్నటి దినము అనగా తేదీ 27 8 2025 ఉదయం కూడా చేపల వేటకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు ఎస్ఐ వెంకట సురేష్ కేసు నమోదుచేసి సంఘటన స్థలం చేరుకొని గజ ఈతగాలతో గాలింపు చర్యలు రిజర్వాయర్లు చేపట్టారు. ఇప్పటివరకు మృతుడు బాలరాజు ఆచూకీ కోసము గాలింపు చర్యలు కొనసాగించినట్లు ఎస్సై విలేకర్లకు తెలిపారు. ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న

మక్కువ ఆగస్టు 28 ప్రభాతవార్త



మండలంలోని చప్పబుచ్చంపేట పంచాయతీ మూకవలస రెవెన్యూ గ్రామం పరిధిలో రైతు పాలవలస ప్రశాంత్‌కు చెందిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. ఇటీవల తుఫాను కారణంగా ఈదురు గాలులకు పంట మొత్తం నేలమట్టం అయింది కొద్ది రోజులలో చేతికి అందాల్సిన పంట తీవ్ర నష్టానికి గురికావడంతో రైతు లబోది ఇవ్వమంటున్నాడు. సుమారు ఆరు ఎకరాల పరిధిలో నాటిన మొక్కజొన్న పంట యావత్తు నేలకొరిగి పోవడంతో తీవ్ర నష్టం వాటిలిందని ఆవేదన చెందుతున్నాడు. సుమారు 4 లక్షల వరకు నష్టపోయామని ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

గరివిడి ఆగస్టు,28 ప్రభాతవార్త



రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. గరివిడి పోలీసు స్టేషన్ ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ వద్ద రహదారి ప్రమాదాల నియంత్రణకు స్టాపర్లు, లైటింగు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని ఎస్ఐకు ఆదేశించారు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపటాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని నియంత్రించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని, పేకాటలు, కోడి పందాలను నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలీసు స్టేషను పరిసరాలను పరిశీలించిన ఆయన పార్కింగు వాహనాలను పరిశీలించి, వాటిని ఏ కేసులో సీజ్ చేసారన్న విషయాలను అడిగి తెలుసుకొని, చట్ట ప్రకారం చర్యలుచేపట్టి, వాటిని రిలీజ్ చేయాలన్నారు.రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ఎ.వి.లీలారావు, చీపురుపల్లి సిఐ జి.శంకరరావు, గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు, చీపురుపల్లి ఎస్ఐ ఎల్.దామోదరరావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ ఢీ కొని యువకుని మృతి : ఎస్ఐ వెలమల ప్రసాద్ రావు

రామభద్రపురం, ఆగస్టు,28 ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో గల రొంపిల్లి రోడ్డు జగనన్న కాలనీ యొద్ద గల క్రషర్ వద్ద మోటార్ సైకిల్ పై వస్తున్న యువకుని లారీ ఢీ కొట్టగ యువకుడు అక్కడక్కడే మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. రామభద్రపురం పోలీస్ వారు అందించిన వివరాలు ప్రకారం మృత్తునీపేరు పువ్వాలా బాలాజీ (21)సన్ అఫ్ పువ్వాలా వెంకట్ రమణ మృతుడు 27-08-2025 మూడు గంటల ప్రాంతంలో రొంపిల్లి జంక్షన్ జగనన్న కాలనీ క్రషర్ వద్ద లారీ ఏపి 39టి బొబ్బిలి వైపు వస్తున్న లారీ మోటార్ సైకిల్‌పై వెళ్తున్న బాలాజీని ఢీ కొట్టగ అక్కక్కడ మృతి చెందాడు అని ఎస్ఐ తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛతపై దృష్టి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్

పార్వతీపురం,ఆగస్టు28, ప్రభాతవార్త



ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని ఎన్.సి.డి పిఓ, స్వచ్ఛఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. స్వచ్ఛఆంధ్రలో బాగంగా ఆసుపత్రిలో స్వచ్ఛతా ప్రమాణాలు పాటిస్తున్న తీరుపై పరిశీలించారు. ముందుగా అక్కడకు వైద్య పరీక్షల కొరకు వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య స్థితి పరిశీలించారు. జ్వర లక్షణాలతో వచ్చిన ఒక పాపకు ల్యాబ్ టెక్నీషియన్ చే నిర్ధారణ పరీక్షలు చేయించారు. ఓపి రికార్డు తనిఖీ చేశారు. కుక్క కాటుతో చికిత్స కోసం ఎవరైనా వస్తున్నారా, ఏఆర్.వి మరియు పాముకాటు చికిత్స కొరకు ఏఎస్.వి ఇంజక్షన్ల లభ్యతపై పరిశీలించారు. వైద్యాధికారి పెద్దింటి.రమ్యసాయి, సూపర్వైజర్ గోపాలరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా గణనాధుని చవితి ఉత్సవాలు

గరివిడి ఆగస్టు,28 ప్రభాతవార్త

గరివిడిలో ఘనంగా గణ నాధుని చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు భక్తి ప్రపత్తులతో వినాయకుని పూజించుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి పిల్లలు, పెద్దలు ,మహిళలు ,యువత తమ తమ కాలనీల్లో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద కొలువు దీరిన విగ్రహాలు కి ప్రత్యేక పూజలు చేసి విఘ్నేశ్వరుని కృప కు ప్రాప్తులయ్యారు. విద్యుత్తు వెలుగుల్లో వినాయక విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

## ఉపాధ్యాయ నియామకాల ఘనత కూటమి ప్రభుత్వానిదే : ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో చాలా ఏళ్ల తర్వాత ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పోలిపల్లి గ్రామంలో తన స్వగృహం వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నిర్వహించిందని పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించామని ఆయన వివరించారు. ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెట్టామని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డామని అన్నారు.జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించాడని, అవన్నీ తట్టుకుని "మెగా డీఎస్సీ" ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి లోకేష్‌కు దక్కుతుందని అన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు , రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పోతల రాజప్పన్న ,పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామి రెడ్డి, పార్లమెంటు నాగవంశం సాధికార సమితి కన్వీనర్ ముని పైడియ్య , తెలుగు యువత నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షులు నల్లం శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కాళ్ళ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక కావాలంటూ కళ్లేపల్లి గ్రామ దళితుల ధర్నా

లక్కవరపుకోట, ఆగస్టు 28, ప్రభాతవార్త



తమ వారు చని పోతే పూడ్చి పెట్టి దహన సంస్కారాలు చేసేందుకు స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నామని తమ కు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి అని కోరుతూ కళ్ళే పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళలు సీఐ టి యు నాయకులు గాడి అప్పారావు తరిని వెంకట రమణ ల ఆధ్వర్యంలో గురువారం ఎల్ కోట మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రమేష్ కీ అలాగే ఎంపీడీఓ ఆఫీస్ ఏ వో కీ వినతి పత్రం ద్వారా తమ మొరను విన్నవించారు స్వతంత్ర వచ్చి 79 ఏళ్ళు పూర్తి అయినా ఇప్పటికి దళితులకీ స్వతంత్ర రాలేదని కొన్ని గ్రామాలలో వారి పరిస్థితి దయనీయంగా ఉందని కనీసం ఛస్తే పాతి పెట్టేందుకు ఆరడుగుల స్థలం లేక కూడా ఇప్పటికి లేక పోవడం ప్రభుత్వాలు పాలకులు నిర్లక్ష్యం కీ నిదర్శనం అని దళితులు పట్ల వారి సమస్యల పట్ల పాలకుల చిత్త శుద్ధి ఇలాంటి దృశ్యాలు ద్వారా అర్థం అవుతుంది అన్నారు ప్రభుత్వం అలాగే అధికారులు స్పందించి స్మశానం ఏర్పాటు కీ స్థలాన్ని చూపించాలి అని డిమాండ్ చేశారు

# శ్రీకాకుళం వార్త



## పంటలను నాశనం చేస్తున్న ఏనుగులు

కొమరాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త

మండలంలో కోటిపాం , గుమడ గ్రామాల మధ్య ఏనుగుల గుంపు తిష్ట వేశాయి. గత కొద్ది రోజులుగా రైతులు ఖరీఫ్ సీజన్లో వేసిన మొక్కజొన్న,పత్తి వంటి పంటలను ఆరగించడంతోపాటు బురదలో పూర్తిగా తొక్కి పెడుతున్నాయి దీంతో రైతులు లబోదిబో మంటున్నారు. కోటిపాం గ్రామ సమీపంలో ఉన్న 9 ఎకరాల భూమిని గుమడ గ్రామానికి చెందిన చిప్పాడ గౌరు నాయుడు కౌలుకు తీసుకుని మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేస్తున్నాడు. గుమడ గ్రామానికి చెందిన గరుగుబిల్లి శంకరరావు ఒక ఎకరా పొలం కౌలుకి తీసుకొని ఆ పొలంలో ప్రతి పంట వేశాడు. ఏనుగుల బీభత్సం వల్ల ప్రత్తి పంట కూడా నాశనం చేశాయి.ప్రతి ఏట రైతులు వేసిన పంటలను ఒకవైపు ప్రకృతి కారణంగా నష్టపోతుంటే మరోవైపు ఏనుగుల గుంపు వల్ల తీవ్రంగా నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వింత వ్యాధితో బాధపడుతున్న విద్యార్థికి హెల్పింగ్ హాండ్స్ వితరణ

గుర్ల, ఆగస్టు 28,ప్రభాతవార్త



వింత వ్యాధితో బాదపడుతున్న విద్యార్థికి పాలవలస గ్రామ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు రూ.5వేలు గురువారం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.నెల్లిమర్ల మండలంలో కొండగుం పాం గ్రామానికి చెందిన మజ్జి చరణ్ నెల్లిమర్ల సి.కే.ఎమ్ ఇంటర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థి. ఊపిరి తిత్తుల వ్యాధిసోకి గత కొన్ని రోజులుగా ఆసుపత్రి లో బాధపడుతున్నాడు. దురదృష్టం సొత్తు తల్లిదండ్రులు ఇద్దరు చిన్న తనము నుండి లేకపోవడం అమ్మమ్మ వద్ద ఉంటూ విద్యాభ్యాసం కోన సాగిస్తున్నాడు. ఇంతలోఊపిరి తిత్తుల వ్యాధి సోకి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తగినఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆపన్న హస్తంకోసం ఎదురు చూస్తున్నాడు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న పాలవలస గ్రామ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు వైద్యం ఖర్చులు నిమిత్తం రూ.5వేలు నగదును నేరుగా ఆసుపత్రి వద్దకు వెళ్ళి రోగి బంధువులకు అందజేశారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే మంత్రి సంధ్యారాణిపై నిందారోపణలు : ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ

పాచిపెంట, ఆగస్టు 28,ప్రభాతవార్త



నియోజకవర్గంలో 18 ఏళ్లలో లేని అభివృద్ధి ఏడాది పాలనలో చేసి చూపించిన గిరిజన సంక్షేమ శాఖ. శ్రీ శశి సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిపై లేనిపోని ఆరోపణలు చేసి అభాష్పాలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణతో పాటు తెలుగుదేశం నాయకులు గిరిజన సంఘాల నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రమైన పాచిపెంటలో గురువారం నిర్వహించిన పత్రిక సమావేశంలో మండల తెలుగుదేశం నాయకులు పాల్గొని మాట్లాడారు. సాక్షి టీవీ ఎన్ టీవీలో వచ్చిన కథనాలపై మండిపడ్డారు. మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాం పెద్ద గడ్డ నీటి సంఘం అధ్యక్షులు గుంట్రోతు గంగరాజు మండల తెలుగుదేశం పార్టీ యువజన సంఘం అధ్యక్షులు కొరుపల్లి సురేష్ కుమార్, స్థానిక ఎంపిటిసి పి.ఉమామహేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూసర్ల నర్సింగరావు దోనేర ఆనంద్ కుమార్ స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు మాదిరెడ్డి మధ్య రావు పంటల భాస్కరరావు, ఆకుల సాయి, ఆకుల శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు అలజంగి సీతారాం పాల్గొన్నారు.

## సీతారాముని పేటలో సర్వేను పరిశీలించిన డిఎల్ పి ఓ శిరీష రాణి

నెల్లిమర్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త



డివిజనల్ పంచాయతీ అధికారి శిరీష రాణి గురువారం మండలంలోని సీతారామునిపేట గ్రామ పంచాయతీలో జరుగుతున్న గ్రామ కంఠం భూముల సర్వే, స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే టీం లో చేస్తున్న సర్వేను మ్యాపులతో పరిశీలించి సర్వే సక్రమంగా క్రమ పద్ధతిలో జరగడానికి పలు సూచనలు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో శంకర్ జగన్నాథ్, పంచాయతీ కార్యదర్శి బంగారు రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు

కొమరాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త :



ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కొమరాడ ఎస్ ఐ నీలకంఠం అన్నారు గురువారం సాయంత్రం అర్తం గ్రామ సమీపంలో ఉన్న మలుపు వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నా వారు తప్పనిసరిగా వాహనంకు సంబంధించిన పత్రాలు ఫోర్సులో ఉన్నట్లు జాగ్రత్త వహించాలన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు.

## పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు - ఎమ్మెల్యే కోళ్ల

కొత్తవలస,ఆగస్టు 28,ప్రభాతవార్త



మండలం కొత్తవలస ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గురువారం కొత్తవలసలో జరిగింది. ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన కోళ్ల శ్రీను, డైరెక్టర్లగా గొంప పోతు నాయుడు,బూసాల సూర్యనారాయణ ఘనంగా సత్కరించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారాం పాత్రుడు(నవీన్), ఉపాధ్యక్షులు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి శివ, అయ్యారక సాధికార సమితి కన్వీనర్ రమేష్, నక్కరాజు చినరాము, కూటమి పార్టీల నాయకుడు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 532242

**స్వాధీనత ప్రకటన** (చర / స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ - 03121), శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) : 1. మెస్సర్స్ మేఘన క్యాష్యూ ఇండస్ట్రీస్**, ఎస్.నెం.24/4పి, రట్టి గ్రామం, బేతాళపురం పంచాయితీ, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532243. **2. శ్రీమతి డొక్కరి భవిష్య**, భర్త: అందాల డిల్లీ రావు, రట్టి గ్రామం, బేతాళపురం పంచాయితీ, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532243. **3. శ్రీమతి డొక్కరి భవిష్య**, భర్త : అందాల డిల్లీ రావు, హరిపురం, వీరభద్ర హరిపురం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532243. **4. శ్రీ అందాల డిల్లీ రావు**, తండ్రి : అందాల లచ్చయ్య, ఎమ్. గంగువాడ, హరిపురం, బేతాళపురం, రట్టి, హరిపురం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532243 వారు **తేది.15.04.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.7,83,526/-** (అక్షరాల ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది: 16.04.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.15-04-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఏవైనా చెల్లించినచో తీసివేయబడును).

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.25-08-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.15.04.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.7,83,526/-** (అక్షరాల ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.16.04.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ - 03121), శ్రీకాకుళం జిల్లా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా అస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఆస్తుల వివరములు**

**పార్ట్-1:** శ్రీకాకుళం జిల్లాలో గల హైపోథికేషన్/ప్లెడ్జ్ లో ఉన్న కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు ప్లాంట్ & మెషినరీ & మొత్తం గూడ్స్, చరాస్తులు మరియు ఇతర ఆస్తులు, ప్రస్తుత మరియు భవిష్యత్తు వస్తువులు మరియు ఇతర ఆస్తులకు సంబంధించిన హక్కు పత్రాలు, అనగా బుక్ - డెట్స్, బకాయి మొత్తం, రావలసిన బకాయిలు, క్లెయిమ్‌లు, బిల్లులు, ఇన్‌వాయిస్‌లు, పత్రాలు, ఒప్పందాలు, ఎంగేజ్‌మెంట్స్, సెక్యూరిటీలు, పెట్టుబడులు మరియు హక్కులతో సహా.


**పార్ట్-2: స్థిరాస్తి వివరములు:** శ్రీకాకుళం జిల్లా, మందస సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలో, మందస మండలం, బేతాళపురం గ్రామ పంచాయితీ, రట్టి గ్రామం వద్ద సర్వే నెం.24/4 లోని ఎ.1.04 సెంట్లు లోని పడమర వైపున ఎ.0.50 సెంట్లు ఏరియా విస్తీర్ణంలో నిర్మించిన మెస్సర్స్ మేఘన క్యాష్యూ ఇండస్ట్రీస్ అను పేరు గల జి.సి.ఐ షీట్ / ఆర్.సి.సి. స్లాబ్‌డ్ రూఫ్‌డ్ క్యాష్యూ ఫ్యాక్టరీ భవనం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1046/2015, తేది.13.11.2015 ప్రకారం శ్రీమతి డొక్కరి భవిష్య గారి పేరున కలదు. **హద్దులు:** **తూర్పు:** అండాల చిన్న లచ్చయ్య గారి భూమి, **దక్షిణం** : పూలారి లచ్చయ్య గారి భూమి, **పడమర:** రాజమార్గం, **ఉత్తరం** : అండాల పెద్ద లచ్చయ్య గారి భూమి.

తేది : 25-08-2025
ప్రదేశం : మందస

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్

29-8P□g7exHMNWJQE.qxd:29-8P□g7exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1





గురువారం మూసీ రివర్ డెవలప్‌మెంట్‌పై జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

# వందేళ్ల అవసరాల దృష్ట్యా మూసీ పరీవాహక అభివృద్ధి

## గాంధీసరోవర్ అభివృద్ధిపై పలు డిజైన్లను పరిశీలించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** గేట్ వే ఆఫ్ హైదరాబాద్, గాంధీ సరోవర్ అభివృద్ధితోపాటు జంక్షన్ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధిపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుసూచనలు చేశారు. సిగ్నల్‌రహిత జంక్షన్లను ఏర్పాటు చేయాలని వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూసీనదీ పరీవాహక అభివృద్ధి జరగాలని చెప్పారు. మూసీరివర్ డెవలప్‌మెంట్‌పై జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతా ధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీ సరోవర్ అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను సిఎం పరిశీలించారు. అభివృద్ధి పర్యావరణ హితంగా ఉండేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. మీరాలం చెరువు అభివృద్ధి, ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రణాళికలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వీలైనంత త్వరగా డీపీఆర్ సిద్ధంచేసి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ జయేశ్‌రంజన్, సిఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, సెక్రటరీ (హెచ్‌ఎండీఏ ఏరియా) ఇలంబర్తి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశాంక, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బి ఎండి అశోక్‌రెడ్డి, ఎంఆర్‌డిసిఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, జెఎండి పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వ్యవసాయ అధికారుల పొలం బాట

## డిజిటల్ సర్వే ప్రారంభం, అక్టోబరుకల్లా పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖాధికారులు పొలం బాట పట్టనున్నారు. వానాకాలం సీజన్‌లో రైతులు ఎంత విస్తీర్ణంలో ఏప పంటలు సాగు చేశారనే విషయమై డిజిటల్ సర్వే చేయనున్నారు. దీనికి సంబంధించి ఈ నెల గురువారం నుంచి సర్వే ఆరంభించారు.ప్రస్తుత వానాకాలం సీజనుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సర్వేతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా డిజిటల్ క్రాప్ సర్వే చేయిస్తున్నది. డిజిటల్ క్రాప్ సర్వే చేయాలంటే తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. పొలాల వద్దకు వెళ్లి పంటలను రైతుతో కలిసి ఫొటోలు తీసి రైతు వివరాలు, సర్వే నంబర్, పట్టాదారు పాసు పుస్తకం నంబర్, సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం వివరాలు నమోదు చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సర్వే వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. పంటల సాగు వివరాలు నమోదు చేయడం వల్ల రైతులకు ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలు, పంట ఉత్పత్తుల విక్రయాల వివరాలతో పాటు, కేంద్రం అమలు చేసే రైతు పథకాలు దుర్వినియోగం కాకుండా అర్హులైన వారికి అందిం చే వీలుంటుంది. డిజిటల్ క్రాప్ సర్వేలో ఒక రైతు తాను పండించిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఎంత విస్తీర్ణంలో సన్నరకం వరి పంట వేశారో, తద్వారా ఎంత దిగుబడి వస్తుందో, అంతకు మాత్రమే బోనస్ చెల్లిస్తారు. అలాగే పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి పంట ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకునేందుకు దోహద పడనున్నది. అక్టోబర్ నెలాఖరు వరకు సర్వేను పూర్తి చేయనున్నారు.

# వర్ధమాన్ మహిళ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా మహేందర్‌కుమార్‌జైన్ గోలేచా ఏకగ్రీవం



మహేందర్ కుమార్‌జైన్ గోలేచా

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**వర్ధమాన్ మహిళ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్‌గా మహేందర్ కుమార్‌జైన్ గోలేచా నియమితులయ్యారు. ఈ మేరకు గురు వారం హైదరాబాద్‌లో జరిగిన బోర్డు సమా వేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎనుకు న్నారు. 1987 నుంచి చార్టర్డ్ అకౌం ట్‌లో ఉన్న అనుభవం ఉన్న ఆయన 2015 నుంచి బోర్డులో డైరెక్టర్‌గా సేవ లందించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా బోర్డు ఆఫ్ మేనేజ్ మెంట్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు.

# భారీ వర్షాలు, వరదల నష్టాలపై ప్రాథమిక నివేదికను సమర్పించండి

## వివిధ శాఖల కార్యదర్శులతో సిఎస్ రామకృష్ణారావు సిఎస్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ డిజిపి అడిషనల్ డిజి మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు.

ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సిఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖకు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్‌గ్రేషియాను అందచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి స్థాయిలో సమీక్షి ంచనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# తగ్గిన విద్యుత్.. గరిష్ట అంచనా 277 గిగావాట్లు

## సీజనులో 242 గిగావాట్ల డిమాండ్

## గత యేడాది కంటే తగ్గిన 8 గిగావాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ డిమాండ్ భారీగా తగ్గిపోయింది. ప్రస్తుత 2025-26 సంవత్సరానికి అంచనా వేసిన డిమాండ్ కంటే తక్కువగా రికార్డు అయింది. ప్రస్తుత సీజనులో 277 గిగావాట్ల గరిష్ట స్థాయికి విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో విద్యుత్ వినియోగంలో తగ్గుదల చోటు చేసుకుంది. వచ్చే నెల సెప్టెంబర్ నాటికి గరిష్టంగా 277 గిగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరుగుతుందని అంచనా వేసిన మంత్రిత్వ శాఖ అందుకు అనుగుణంగా స్వల్పకాలిక, దృక్పథ ప్రణాళికలను రూపొందించింది. అయితే ఈ అంచనా కంటే తక్కువగా 242 గిగావాట్ల మేర విద్యుత్ డిమాండ్ రికార్డయింది. గత ఏడాది ఇదే కాలానికి 250 గిగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగి. అది ఆల్ టైమ్ హైగా కేంద్రం గుర్తించింది. ఈ లెక్కన ప్రస్తుత సంవత్సరం అంచనా వేసిన విద్యుత్ కాదుకదా, గత ఏడాది డిమాండ్ కంటే 8 గిగావాట్ల విద్యుత్ తక్కువగా నమోదు కావడం విశేషం. అంతకు ముందు ఏడాది 2023 సెప్టెంబర్ వరకూ 243.27 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్, జూలైతో పాటు, ఈ నెలలో ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కాగా ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 427 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన కేంద్రాలు ఉండగా, దాన్ని 2030 నాటికి 900 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తోంది. వీటితో పాటు, 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ విద్యుత్ సామర్థ్యాన్ని వ్యవస్థాపించే దిశగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే గత నెలాఖరు నాటికి 187.5 గిగావాట్ల మేర నాన్ ఫాసిల్ ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి సాధించింది. ఇదే సమయంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్ తయారీ వంటి ఇటెన్సివ్ పరిశ్రమలకు ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో కొత్త నిబంధనలు అమల్లోకి తెస్తోంది. అలాగే విద్యుత్ మెరుగుదలను పెంపొందించే విస్తృత వ్యూహంలో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

# భారీ వర్షాల వల్ల ప్రజారోగ్యానికి ఇబ్బందులు రాకుండా చర్యలు

## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజారో గ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభావిత జిల్లాల వైద్యాధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో టెలిఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో వర్షాలు అధికంగా కురుస్తున్న మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి, సిరిసిల్లా, సిద్దిపేటలతో పాటు ఇతర జిల్లాలలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. స్నేక్ బైట్‌లు, సీజనల్ వ్యాధులు విస్తరించకుండా అవసరమైన మందులు అందుబాటులో ఉంచు కోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వచ్చే రెండు, మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఫార్మా సిస్టులు, అసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జన జీవనం అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో ప్రజలకు తక్షణ వైద్య సాయం అందించటంపై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు నిరంతరం జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వర్ష ప్రభావానికి గురైన ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అంటు వ్యాధులు ప్రభలకుండా మెరుగైన పారిశుధ్య చర్యలు తీసుకోవటానికి పురపాలక, పంచాయితీరాజ్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయితీ, డిజాస్టర్ మెనేజ్మెంట్ అధికారులతో సమన్వయం చేసుకొని అధిక వర్షా ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి రాజనర్సింహ అదేశించారు.

# వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## జిల్లాకు రూ. కోటి వరద సహాయం

## మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 28 ప్రభాతవార్త :** వరద బాధితులను అన్ని విధాల ఆదుకుం టామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒడిశాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు. 40 యేళ్లలో మెదక్ జిల్లాలో ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు.

పునరావాస కేంద్రాల్లో వరద బాధి తులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరుచేరి బిల్డింగ్‌పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుడు మైనపల్లి రోహిత్‌రావు విజ్ఞప్తి చేసినప్పటికీ వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. విపత్తు నిర్వహణ బృందం సహా యక చర్యలు నిమగ్నమై వారిని పునరావస కేంద్రాలకు తరలిం చామన్నారు. అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బి శాఖలవారీగా వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.



వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉంద న్నారు. మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హావేలి ఘనపూర్ మండ లం జలదిగ్బంధంలో చిక్కుకుందని అత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమో దయిందని తెలిపారు. రామాయం పేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసం కాగా వెంటనే పునరుద్ధరిం చామన్నారు. అనంతరం మంత్రి పునరావాస కేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు, హెల్త్ క్యాంపును సందర్శించి ఎటు వంటి అనారోగ్య పరిస్థితి తలెత్తకుండా చికిత్సలు అందించా లన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ రక్షణ కోసమే ఉపరాష్ట్రపతి ఎన్నికలు

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షకుడు

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షకులకు, రాజ్యాంగ వ్యతి రేకులకు మధ్య జరుగుతున్న పోరు అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షకుడని కొనియాడారు. ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద నారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల కూటమి నుంచి ఉపరాష్ట్ర పతి అభ్యర్థిగా ఎంపిక చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి కింది స్థాయి నుండి సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా, అభ్యుదయ వాదిగా, రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా పేరు గడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ప్రతిపాదించిన వెంటనే ఎన్డీఏ కూటమిలో తీవ్రమైనటువంటి భయం, వణుకు నెలకొందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని మావోయిస్టు అంటూ వ్యాఖ్యానించడాన్ని నారాయణ తప్పు పట్టారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి పట్ల బిజెపిలోని భయాన్ని వ్యక్తం చేస్తున్నదని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరుతో సుదర్శన్ రెడ్డిని అంతమొందిస్తారా అంటూ అమిత్ షా వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఇప్పటిదాకా ఉపరాష్ట్ర పతిగా ఉన్న జగదీప్ ధనకర్ ఏమైపోయారో, అసలు ఉన్నారో లేరో కూడా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బిజెపికి వ్యతిరేకంగా ఉన్నందునే జగదీప్ ధన్కర్‌ను అర్థాంతరంగా ఆ పదవి నుండి వైదొలిగేలా చేశారని విమర్శించారు. ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో విపక్ష పార్టీలన్నీ కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించామని, ఆయన అభ్యర్థిత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని స్పష్టం చేశారు. సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఇండియా కూటమికి దూరంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వాగతించిందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేసే ఆయన్ని గెలిపించుకోవడం చాలా అవసరమన్నారు. ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్షనేత జగన్ ఈ విషయంలో ఆలోచించాలని, తెలుగువాడైన సుదర్శన రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు.

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిపిన అభ్యర్థి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. తెలుగువాడైన జస్టిస్ సుదర్శనరెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని అన్నీ పార్టీలు తమ రాజకీయాలను పక్కన పెట్టి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు.

# భారీ వర్షాలపై కేంద్రం ఆరా



## కాంగ్రెస్‌కు రాష్ట్రంలో దిక్కూ, మొక్కూ లేని పరిస్థితి

## అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో దిక్కూ, మొక్కూ లేని పరిస్థితి కనిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా కాలువలు పొంగిపోతున్నాయి, వాగులు నిండిపోతున్నాయి, చెరువులు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. మరొకవైపు అనేక నగరాల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉండటం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను అప్ర మత్తం చేశారు. సహాయక చర్యల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఎప్పటి కప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాష్ట్ర మంత్రులతో, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడితో చర్చలు జరిపారు. బిజెపి కార్యకర్తల యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేసి సహాయక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ అధిష్టానం హైదరాబాద్ - ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని ఫుట్‌బాల్‌లా తిప్పుతుందన్నారు. ఇది కొత్త విషయం కాదు. గతంలో ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు తెలంగాణ - రెండింటిలోనూ ముఖ్యమంత్రులను ఫుట్‌బాల్‌లా ఆడుకోవడం తరచుగా చూసిన సంగతే.ప్రస్తుతం ఈ ముఖ్యమంత్రి కూడా అదే పరిస్థితికిలోనై హైదరాబాద్ - ఢిల్లీకి చక్కర్లు కొడుతూ, రాజకీయంగా నలిగిపోతున్నారు. ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత విభజనకు, రేవంత్ రెడ్డి పరిస్థితికి నిదర్శనం. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని బీహార్ ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని, తెలంగాణ నుంచి బీహార్ ట్యాక్స్ వసూలు చేయాలని చూస్తుందన్నారు. ఆయనను ఒక పావులా తిప్పుతూ వ్యవహరిస్తున్నారు.ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు ఎదురవుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు మాత్రం ఓటు చోరీ గురించి కొత్తగా మాట్లాడుతున్నారు. కానీ అసలు ఓటు చోరీ ఎవరు చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు.కొత్తగా పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేని నాయకుడు. ఒకసారి కూడా ధైర్యంగా పోటీ చేయని ఆయనను కేవలం అధిష్ఠానం నిర్ణయంతో పదవిలోకి తీసుకురావడం జరిగిందన్నారు.

# రాష్ట్రంలో భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## పోలీసులు సహకరించాలి

## 2,000 మందిని రక్షించాం: డిజిపి జితేందర్



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ కుండపోత వర్షాలపై పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు డిజిపి జితేందర్ అన్నారు.వరదల సహయక చర్యలకై డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. సుమారు 10మంది మృతి చెందినట్లు భావిస్తున్నాం. అయితే ఇంకా పక్కా సమాచారం లేదు. ప్రజందరూ సురక్షితంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఆర్మీసాయంతో ఇప్పటికి రెండు వేలమందిని కాపాడామని పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు వేలమంది సిబ్బందితో ఎస్డిఆర్‌ఎఫ్ ఏర్పాటు చేసి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన్నట్లు వివరించారు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి చర్యలు తీసుకుంటుందన్నారు. ఓవైపు గణేష్ ఉత్సవాలు ఉన్నప్పటికీ వరదలపై పోలీస్ శాఖ పోరాటం సాగిస్తుందని చెప్పారు. సహయక చర్యలకై డిజిపి కార్యాలయంలో అత్యవసర బృందా లను సిద్ధంగా ఉన్నట్లు, ఎలాంటి విపత్తు వచ్చిన ఎదుర్కొంటాం. ఎక్కడ కూడా ప్రజల ప్రాణాలు పోకుండా రెస్క్యూ చేస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది నుంచి ఎన్డీఆర్‌ఎఫ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, అన్ని జిల్లాల ఎస్పీలకు ఆదేశాలిస్తూ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షి స్తున్నామని జితేందర్ తెలిపారు.

# సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహదినంగా నిరసన

## తెలంగాణ ఎంప్లాయీస్ జెఎసి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, కార్మిక పెన్షనర్స్ అందరూ కలిసి సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినం నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబరు 1న పాత పెన్షన్ సాధన సభను నిర్వహించాలని తెలంగాణ ఎంప్లాయీస్ జెఏసి నిర్ణయించింది.

గత 20 సంవత్సరాలుగా ఉద్యోగ వర్గాన్ని నాశనం చేస్తూ వారిని పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి ఉద్యోగుల భవిష్యత్తును దళారీ మార్కెట్‌కి తాకట్టు పెట్టిన సిపిఎస్,యుపిఎస్ స్కీములను అంతమొందించి, పాత పెన్షన్ పునరుద్ధరణపై ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయుటకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో భాగంగా 15 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, గెజిటెడ్ అధికారుల పెన్షనర్ల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నేతృత్వంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటిస్తూ, 'పాత పెన్షన్ సాధన సభ' నిర్వహించనున్నారు. పాత పెన్షన్ సాధన కోసం నల్లబ్యాడ్జీలు ధరించి హైదరాబాదులోని ఆర్‌టిసి కళాభవనంలో సభను నిర్వహించనున్నారు.

# వినాయకసాగర్‌లోనే 6న గణేశ విగ్రహాల నిమజ్జనం

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు 28, ప్రభాతవార్త:**వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవార ం భాగ్యనగర్ గణేశఉత్సవ సమితి ఆధ్వ ర్యంలో సిద్ధియంబర్‌బజార్‌లోని బహెతిభవన్‌లో వినాయకపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, ప్రధానకార్యదర్శి డాక్టర్ రవినూత శశిధర్, సలహాదారులు నర్సింగ్ పూరియా, మాజీ కార్పొరేటర్, ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం, రామరాజు, కె.మహేందర్, గోవింద్‌రాఠి, శ్రీరామ్‌వ్యాస్, ఉత్సవ సమితి ప్రతినిధులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీగవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ హిందువులలో వస్తున్న ఐక్యత, ధర్మరక్షణ కోసం ఉపయోగపడాలని అందుకోసం ప్రతి హిందువు కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధానకార్యదర్శి డాక్టర్ రవి నూతల శశిధర్ మాట్లాడుతూ వచ్చే నెల 6న వినాయకసాగర్‌లోనే నిమజ్జన కొనసాగుతుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలన్నారు. విదేశీ వస్తువులను బహిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 24 నియో జకవర్గాల గణేశ ఉత్సవ సమితి ప్రతినిధులు తదితరులు విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ పాల్గొన్నారు.



బస్తీబాటలో పాల్గొన్న తెలంగాణ సదరన్ డిస్కం సిఎండి ముషార్రఫ్ ఫరూఖీ

# విద్యుత్ సమస్యల పరిష్కారంతోపాటు ప్రమాదాల నివారణకు చర్యలు

## సదరన్ డిస్కం సిఎండి ముషారఫ్ర ఫరూఖీ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణ సదరన్ డిస్కం సిఎండి ముషర్రఫ్ ఫరూకీ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వైట్‌ఫీల్డ్ సెక్షన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ వడ్డేర బస్తీని సందర్శించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్యుత్ సంబంధిత సమస్యలను ఆరాతీశారు. విద్యుత్ ప్రమాదాల నివారణకుగాను అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు సీఎండీ తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ నర్సింలు, సిఇ పాండ్యా నాయక్, ఎస్‌ఇ చంద్రశేఖర్, డిఇ శ్యాంకుమార్, ఎడిఇ కమలాకర్, ఏఈ కిషోర్ పాల్గొన్నారు.

# ఆనందం మెరిపిస్తుంది..



అందమైన మెరిసే చర్మం కోసం ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నాం కదా! ఆ తనిఖీలో ఆనందం ఉందా? చర్మ ఆరోగ్యంపై దాని ప్రభావమూ ఎక్కువే అంటున్నారు నిపుణులు.

పాత ఫొటోలను తిరిగేయండి. చాలా ఆనందంగా ఉన్నవాటిని గమనించారా? దుస్తులు, మేకప్ సంబంధం లేకుండా అందంగా కనిపిస్తారు. ఆ మాయ ఆనందానిదే అంటారు స్కిన్ స్పెషలిస్టులు. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు సెరటోనిన్, ఆక్సిటోసిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయి. వీటిలో ఆక్సిటోసిన్ చర్మంపై చూపే సానుకూల ప్రభావం చాలానే. ఇది ఒత్తిడి, ఆందోళనలను దూరం చేసి, చర్మం మెరవడంలోనూ సాయపడుతుందట. అదే దీనికి భిన్నంగా ఒత్తిడితో సతమవుతున్నారనుకోండి. ఈ హ్యాపీ హార్మోన్లు తగ్గి, ఒత్తిడి కలిగించే కార్టిసాల్ విడుదలవుతుంది. దీంతో మొటిమలు, ఎగ్జిమా... అంటూ బోలెడు సమస్యలు.

ఇంతకీ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా? ఇది చేసే మాయ తక్కువ కాదు. ఎరుపెక్కిన అమ్మాయి బుగ్గలు అని చాలాసార్లే వింటాం. నచ్చినవాళ్లు పక్కన ఉన్నప్పుడు, బాగా ఆనందంగా ఉన్నప్పుడు బుగ్గల్లో రక్త ప్రసరణ పెరుగుతుంది ఆ మాయే ఇలా కెంపు రంగు అద్దుకుంటుంది. పెళ్లి, ప్రేమ.. తొలిరోజుల్లో కొత్త అనుభూతులను పంచడమే కాదు, కాస్త ఒత్తిడికి గురిచేస్తుంది కదూ! అవునుమరి... నచ్చేలా కనిపించడానికి, మెప్పించడానికి ఎన్నెన్ని తిప్పలు పడాలో. ఆ ప్రభావమూ యాక్నే రూపంలో ముఖాన్ని పలకరిస్తుంది. కంగారొద్దు లెండి... కాస్త ఒకరికొకరు అర్థమై సాన్నిహిత్యం పెరిగాక ఇవన్నీ దూరమవుతాయి. అబ్బాయి, అమ్మాయి మధ్య ప్రేమే కాదు... కుటుంబ సభ్యుల ఆత్మీయత కూడా చర్మంపై ప్రభావం చూపుతుంది. అందుకే చుట్టూ ఆనందకర వాతావరణం ఉండాలంటారు. వాళ్లిచ్చే ఆత్మీయ కౌగిలీ ఒత్తిడిని దూరం చేసేదే. అన్నట్టూ.. ఆత్మీయులతో గడిపేస్తోంటే సమయమే తెలియదు కదూ! నచ్చినవన్నీ లాగించేస్తాం. కబుర్లలో పడి ఏ అర్ధరాత్రో నిద్రలోకి జారతాం. ముఖ్యంగా అలిసిపోతాం. దీంతో మేకప్ తీయడం మర్చిపోతాం. కానీ ఇవన్నీ చర్మానికి హాని చేసేవే. ఏదో ఒకసారి అంటే పర్లేదు. కానీ తరచూ జరుగు తోంటే మాత్రం చర్మం పద్దు రాసుకుంటుంది. ఆ అసంతృప్తిని పొడి, నిర్జీవమైన చర్మం, మొటిమల రూపంలో ప్రదర్శిస్తుంది కాబట్టి, జాగ్రత్త. క్రీములు, ఆహారం అంటూ ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం కానీ.. ఆనందమూ అందానికి ముఖ్యమే! ఎంత ఆనందం, సంతృప్తితో ఉంటే చర్మం అంత హైడ్రేటెడ్‌గా కనిపిస్తుంది. అంతే కళగానూ కనిపిస్తారు. కాబట్టి, ప్రశాంత వాతావరణం, నవ్వులు, ఆత్మీయ కౌగిలింతలు మీ దినచర్యలో ఉండేలా చూసుకోండి మరి. □

# మురికివాడ ప్రజల జీవితాల కోసం..



**గుప్పెడు మెతుకుల కోసం... పోరాటం చేసే పిల్లల్ని చూసి చలించిపోయింది. పిన్నమనేని శ్రీలక్ష్మి ఆకలితో అలమటిస్తూ... తప్పుదోవ పడుతున్న వాళ్ల బతుకుల్ని మార్చుకుంది. అందుకామె ఏం చేసిందంటే...**

విద్య అర్హత మాత్రమే కాదు... గౌరవం, ఎవరి కాళ్లమీద వారు నిలబడే అవకాశం. అలాంటి దానికి దూరమవుతూ దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు మురికివాడల్లోని ప్రజలు. పెద్దల సంగతి సరే... పిల్లలదీ అదే పరిస్థితి. చిన్నవయసులోనే డ్రగ్ పెడ్లర్లుగా మారుతున్నారు. 14 ఏళ్లకే పెళ్లిళ్లు... ఏడాది తిరిగేలోపే పిల్లలు... ముప్పై ఏళ్లు నిండక ముందే మరణాలు. ఇవన్నీ ఏ మారుమూలలో చోటు చేసుకుంటున్న సమస్యలు కాదు. విజయవాడ స్లమ్స్ కనిపిస్తోన్న దృశ్యాలు. దీన్ని మార్చాలంటే ఓం శాంతి ఛారిటబుల్ ట్రస్టు స్థాపించా. నేను పుట్టి పెరిగిందంతా విజయవాడ. నాన్న పిన్నమనేని పరంధామయ్య, ఆడిటర్. అమ్మ శాంతిశ్రీ పదో తరగతి వరకూ నిర్మల కాన్వెంట్‌లో చదువుకున్నా. చిన్నప్పట్నుంచే సామాజిక సేవలో ఆసక్తి చూపించే దాన్ని. సిఎ పూర్తయ్యాక, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాను. తిరిగొచ్చి ఇక్కడే ఆడిటింగ్ సంస్థను స్థాపించారు. అమెరికాలోని పలు కంపెనీలకు సేవలు అందిస్తున్నాయి. ఆ ఒక్క ఘటనే... కావాలనే ఓ రోజు పనిమీద వెళ్తూ... రోడ్డు పక్కన ఇద్దరు పిల్లలు ఆహారం కోసం కొట్టుకోవడం చూశాను. ఇంటికి వెళ్లాక అవే దృశ్యాలు కళ్లముందు కదిలాయి. మరుసటి రోజు వాళ్లను వెతుక్కుంటూ పక్కనే ఉన్న మురికివాడకు వెళ్లాను. అక్కడి పరిస్థితులు చూశాక, నా బాధ మరింత ఎక్కువైంది. దాదాపు సగానికి పైగా పిల్లలు కనీస సౌకర్యాలు లేని అపరిశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తున్నారు. అప్పుడే నిర్ణయించుకున్నా.. వారికి చేతనైనంత సాయం చేయాలని. విద్య ఒక్కటే వారి పరిస్థితుల్ని మార్చగలదు అనిపించింది. అప్పుడే మురికివాడల్లో పిల్లలకు అండగా నిలుస్తున్న సామాజిక కార్యకర్త జోన్స్ మానికొండతో పరిచయమైంది. ఆమె అక్కడి సమస్యలు, తీసుకురావాల్సిన మార్పుగలదు అనిపించింది. అప్పుడే మురికివాడల్లో పిల్లలకు అండగా నిలుస్తున్న సామాజిక కార్యకర్త జోన్స్ మానికొండతో పరిచయమైంది. ఆమె అక్కడి సమస్యలు తీసుకురావాల్సిన మార్పు మీద కొన్నేళ్ల నుంచి పనిచేస్తున్నారు. దాంతో 2016 నుంచి జోన్స్‌తో కలిసి పనిచేయడం మొదలు పెట్టా. అవసరమైన మొత్తాన్ని విరాళంగా ఇచ్చేదాన్ని.

**కొట్టడానికి వచ్చారు....** మీ పిల్లల్ని మాతో పంపండి, చదివిస్తాం అంటే.. 'మా పొట్ట కూటికి ఆటంకం కలిగిస్తున్నారంటూ.. మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. ఆదాయ మార్గాలు లేక .. పిల్లల్ని చెత్త కాగితాలు ఏరడానికి, భిక్షాటనకు, ఎలుకలు పట్టడానికి తీసుకెళ్లే వారే ఎక్కువ. వీళ్లకి ఉపాధి ఆదాయ మార్గాలు చూపిస్తే.. పిల్లల్ని ట్యూషన్ సెంటర్లకు పంపిస్తారు అనిపించింది.



నెలవారీ సరకులు ఇచ్చాం. కొందరితో తోపుడు బండ్లు పెట్టించాం. మహిళలకు కుట్టు మెషీన్లు అందజేశాం. పిల్లలకు పోషకాహారం ఇచ్చేవాళ్లం. దాంతో తల్లిదండ్రులకు మాపై నమ్మకం పెరిగింది. పిల్లలు ట్యూషన్ సెంటర్లకు రావడం మొదలు పెట్టారు. ప్రస్తుతం 13 చోట్ల ఈ సెంటర్లు నడుస్తున్నాయి. ఒక్కో సెంటర్‌లో 20మందికి పైగా పిల్లలు ఉన్నారు. ఇక్కడ విద్యతోపాటు వ్యక్తిగత శుభ్రతకు సంబంధించిన పాఠాలూ చెబుతాం. చదువుకుని వీళ్లంతా పెద్ద పెద్ద అధికారులు కాలేకపోవచ్చేమో కానీ మేము నేర్పుతున్న విలువలతో వాళ్ల జీవితా్న తీర్చిదిద్దుకుంటారనే మా ఈ ప్రయత్నం. □

# కుంగిపోతున్న 'శాండ్విచ్ కేరర్లు'

**కుటుంబ బాధ్యతలు, పనుల్లో** పడి తమ గురించి పట్టించుకోకుండా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టుకుంటున్నవాళ్లే. ఉద్యోగం చేసినా, గృహిణిగా ఉన్నా సరే వాళ్లపై ఉండే పనులభారం ఎక్కువే కదా! ఇక ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నప్పుడు మనకంటూ దొరికే సమయం కూడా తగ్గిపోతుంది. దానికితోడు మనపై ఆధారపడిన వృద్ధులు ఉంటే మరింత భారమవుతుంది. ఇలా అటు పిల్లల్నీ ఇటు వృద్ధుల్నీ ఒకే సమయంలో సంరక్షణ చేసే వాళ్లు కాలంలో అనేక శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని యూనివర్సిటీ కాలేజ్ డన్ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇలాంటివారిని 'శాండ్విచ్ కేరర్లు' అంటున్నారు. నిపుణులు. అంటే పిల్లలూ, పెద్దలూ ఇద్దరి బాధ్యతల నడుమ వీళ్లు శాండ్విచ్ వెలిగిపోతారన్నమాట. ఈ పరిస్థితిని తల్లిదండ్రులిద్దరూ ఎదుర్కొంటున్నా... మహిళలు మరింత ఎక్కువగా ప్రభావితమవుతున్నారట.

ఈ పరిశోధన కోసం వాళ్లు 4వేల మందిని ఎంపిక చేసుకున్నారు. అందులో సగం మంది శాండ్విచ్ కేరర్లు, మరో సగంమంది నాన్ శాండ్విచ్ కేరర్లు. తొమ్మిదేళ్లకాలంలో ఈ రెండు గ్రూపుల్లో ఉన్నవారి శారీరక, మానసిక ఆరోగ్యాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయో తెలుసుకున్నారు. ముఖ్యంగా శాండ్విచ్ కేరర్ అవ్వక ముందు, అయ్యాక వచ్చిన మార్పులను స్టాటిస్టికల్ మోడల్ ద్వారా కనుగొన్నారు. శాండ్విచ్ కేరర్లు కానివారితో ప్రస్తుత వీళ్ల మానసిక ఆరోగ్యం ఎక్కువగా క్షీణించిందట. కుంగుబాటు, ఆందోళన, బరువు పెరగడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొన్నారట. 30-49 మధ్య వయసున్న వాళ్లు ఎక్కువగా దీని బారిన పడ్డారట. అంతేకాదు, అప్పుడు వచ్చిన మానసిక సమస్యలు ఏళ్లపాటు కొనసాగాయి. మరీ ముఖ్యంగా రోజుకి 20గంటల పాటు ఈ సంరక్షణ బాధ్యతల్లోనే ఉండేవారు మరింతగా కుంగిపోతున్నారట. అందుకే, ఇలాంటి వారిని గుర్తించి కుటుంబ సభ్యులు, సమాజమూ సహకరించాలని, వర్క్ ప్లేస్ ఫ్లెక్సిబిలిటీ, అవసరమైన సాయం అందించాలని, బాధితులు కూడా తమ ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని పరిశోధకులు సూచిస్తున్నారు. మరి మీరూ శాండ్విచ్ కేరర్లేనా? □



# రాగి పాత్రల్ని మెరిపిస్తాయి !



రాగి పాత్రలు మనందరి ఇళ్లలో ఉండేవే! పూజగదిలో వెండి తర్వాత స్థానం రాగిదే.. ఈ కాలంలో కాపర్ కోటింగ్ ఉన్న పాత్రలో కొలువుదీరాయి. అయితే వాటిని శుభ్రం చేయడం కాస్త కష్టమైన పనే. కానీ వంటింట్లో దొరికే కొన్ని పదార్థాలతో సులభంగా మెరిపించచ్చంటున్నారు నిపుణులు.




**ఉప్పు, వెనిగర్:** ఉప్పు, వెనిగర్ మిశ్రమాన్ని రాగి పాత్రల మీద అప్లై నెమ్మదిగా రుద్దాలి. ఆపై కుళాయి నీటితో కడిగి మెత్తని గుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఉప్పు, వెనిగర్ తో మరో విధంగా రాగి పాత్రల్ని శుభ్రం చేయాలి. ఒక పెద్ద గిన్నెలో నీళ్ల తీసుకొని, అందులో టేబుల్ స్పూన్ ఉప్పు, ఒక కప్పు వెనిగర్ వేసి బాగా కలపాలి. అవి కనిగిపోయాక అందులో రాగి పాత్రల్ని వేసి, ఈ గిన్నెను స్టౌ మీద పెట్టాలి. నీళ్లు మరిగే వరకు అలాగే ఉంచాలి. ఈ సమయంలో వాటి మురికి క్రమంగా వదలడం గమనించవచ్చు. ఆ తర్వాత సబ్బుతో మరోసారి రుద్ది.. కడిగేస్తే పాత్రలు తళతళ మెరిసిపోతాయి.

**నిమ్మకాయతో...** నిమ్మకాయతో రాగి పాత్రల్ని సులభంగా శుభ్రం చేసేయచ్చు. నిమ్మకాయను సాగానికి కట్ చేసి, ఒక ముక్కతో రాగి వస్తువులపై రుద్దాలి. లేదంటే నిమ్మ చెక్కకు ఉప్పు అది కూడా పాత్రల్ని రుద్దచ్చు. ఫలితంగా అవి శుభ్రపడతాయి. అంతే కాదు.. నిమ్మరసాన్ని గిన్నెలో పిండి.. అందులో ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమంలో ఒక మెత్తని గుడ్డని ముంచి దానితో రాగి పాత్రల్ని క్లీన్ చేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఈ రాగి పాత్రలపై గీతలు పడకుండా కూడా జాగ్రత్తపడచ్చు.



**కెచప్ కూడా!** కెచప్ కూడా రాగి పాత్రల్ని శుభ్రం చేయచ్చు. వాటిపై పడిన కఠినమైన మొండి మరకల్ని సైతం ఇది తొలగి స్తుంది. నమూనా కెచప్ని ఓ పొరల రాగి పాత్రలపై పూయాలి. పది నిమిషాలయ్యాక మెత్తటి గుడ్డతో బాగా రుద్దాలి. ఆపై పాత్రల్ని వేడి నీటితో కడిగి.. పొడిగుడ్డతో తుడిచేస్తే అవి తళతళ లాడతాయి. □

# ఆల్ఫా జనరేషన్‌కి ఇవి నేర్పాల్సిందే..

'మాలో మేమెప్పుడూ సొంత నిర్ణయం తీసుకోలేదు. అమ్మానాన్నలు ఏం చెబితే అది చేసేవాళ్లం' అంటే ఈతరం తల్లిదండ్రులు చాలామందినే చూస్తుంటాం. అయితే, ఇప్పటి తరమూ అలానే ఉండాలని కోరుకోవడం మాత్రం అత్యాశే. సామాజిక వ్యవస్థ, ఆర్థికాంశాలు, కుటుంబ వాతావరణం... వంటివాటిపై ఆధారపడిన పిల్లల పెంపకం ఉండేదంటున్నారు నిపుణులు. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. అందుకు తగ్గట్లే తల్లిదండ్రులు కూడా తమ పేరెంటింగ్ స్టైల్ మార్చాల్సిందేనని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆల్ఫా జనరేషన్ (2010-2025) పిల్లల్ని పెంచడంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. అదేలాగంటే... స్క్రీన్ సమయాన్ని నిషేధించే బదులు... వారు ఉపయోగించే యాప్‌లు, ఆడే ఆటలు, వీడియోలు చూస్తే మీరూ తెలుసుకుంటే మేలు. అప్పుడు చిన్నారులూ నియంత్రణలో ఉంటారు. మీరు వద్దనుకున్న వాటి నుంచి... వాళ్లని మళ్లించడమూ సులువవుతుంది. దీంతోపాటే పిల్లలకు ఆన్‌లైన్ భద్రత, సైబర్ బుల్లీయింగ్ ఎదుర్కోవడం, స్క్రీన్ సమయాన్ని బ్యాలెన్స్ చేసుకోవడం నేర్పించండి. అలానే వాళ్ల టెక్నాలజీని కేవలం కంటెంట్ చూడటానికి మాత్రమే ఉపయోగించనివ్వొద్దు. బదులుగా వీడియోలు రూపొందించడం, కథలు రాయడం, కోడింగ్ నేర్చుకోవడం... వంటివాటిపై శ్రద్ధపెట్టేలా చేయండి. అలానే, వాళ్లకెదైనా సమస్య ఎదురైతే... వెంటనే తీర్చేయకుండా వాళ్లం తట వారుగా పరిష్కారాలు వెతుక్కునేలా చేయండి. రోజువారీ జీవితంలో వాళ్ల వయసుకి తగ్గ పనులు, ప్రత్యామ్నాయాలూ చూపించండి. పిల్లలు కూడా మాట్లాడితే మీరు ఓపిగ్గా వినాలి. సమయం ఇవ్వాలి. అప్పుడే వాళ్ల భావోద్వేగాలను అర్థం చేసుకోగలరు.



# బరువు తగ్గాలంటే డైట్‌లో..



బరువు తగ్గడానికి ఆహార నియమాలు పాటించడం, వ్యాయామాలు చేయడం కామన్. ఈ ఎవరైనా రోజూ చపాతీ తింటారు. మరి, సాధారణంగా చపాతీ అంటే గోధుమ పిండితో చేసుకునే వారే ఎక్కువ. కానీ ఇదొక్కటే కాదు.. వివిధ రకాల ధాన్యాలతో చేసిన పిండి కూడా అధిక బరువును తగ్గించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇలా ఒక్కోసారి ఒక్కో రకమైన పిండితో చపాతీ చేసుకోవడం లేదంటే ఇతర వంట కాలు ప్రయత్నించడం వల్ల విభిన్న రుచుల్ని ఆస్వాదించొచ్చు. అలాగే వాటిలోని పోషకాలూ శరీరానికి అందుతాయి.. మరల బరువు తగ్గాలన్న లక్ష్యాన్నీ చేరుకోవచ్చు:

**ఓట్స్ పిండి :** బరువు తగ్గాలంటే వారి డైట్‌లో ఇది తప్పకుండా ఉంటుంది. అయితే చాలామంది ఓట్స్‌ను పాలలో ఉడికించి తీసుకోవడం, ఓట్స్‌తో ఉప్మా, దోసె. చూస్తుంటాం. వీటితో పాటు ఓట్స్ పిండితో మెత్తని, రుచికరమైన చపాతీలు కూడా తయారుచేసుకోవచ్చు. ఇంట్లో ఉన్న ఓట్స్‌ని మెత్తగా గ్రైండ్ చేసుకోవచ్చు లేదంటే మార్కెట్లో దొరికే ఓట్స్ పిండిని ఎంచుకోవచ్చు. ఓట్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి.. పైగా ఇది గ్లూటెన్ రహిత పదార్థం.. ఇందులోని పోషకాలు చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడంతో పాటు గుండెను మెరుగుపరుస్తాయి. అలాగే శరీరంలో కొవ్వుల్ని కరిగించి బరువు తగ్గడంలోనూ ఓట్స్ సహకరిస్తాయని పలు అధ్యయనాల్లో తేలింది.



**పజ్జ పిండి..** ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఐరన్, సోడియం..వంటి పోషకాలు పుష్కలంగా లభించే సజ్జలు బరువు తగ్గాలంటే వారికి చక్కటి ఆహారం. ఇక వీటిలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచుతుంది. రక్తంలో కొవ్వును కరిగించడంతో పాటుగా చక్కెర శరీరంలో స్థాయుల్ని అదుపులో ఉంచితే ఈ చిరుధాన్యాలు మధుమేహానికి మంచివంటున్నారు నిపుణులు. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పునూ ఇవి దూరం చేస్తాయి. కాబట్టి సజ్జ పిండితోనూ రోటీ తయారు చేసుకొని.. కాయగూరలు/పప్పుతో తీసుకోవచ్చు. అయితే పూర్తిగా సజ్జ పిండి ఉపయోగించి తయారుచేసిన రోటీలు గోధుమపిండి చపాతీతో పోల్చితే కాస్త గట్టిగా, మందంగా వస్తాయి. ఇలా ఇష్టపడని వారు గోధుమ పిండి, సజ్జ పిండి సమపాళ్లలో కలుపుకొని కూడా చపాతీలు తయారుచేసుకోవచ్చు.



**జొన్న పిండి..** జొన్న రొట్టె మనకు తెలిసిన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే జొన్నల్లో క్యాలరీలు చాలా తక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇందులోని విటమిన్ 'బి' కణజాల వృద్ధికి తోడ్పడుతుంది. ఇక ప్రొటీన్లు, క్యాల్షియం, కాపర్, జింక్, పొటాషియం.. వంటి పోషకాలు అధికంగా ఉండే జొన్నలు.. రక్తంలో చక్కెర స్థాయుల్నీ అదుపు చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే బరువు తగ్గాలనుకునే వారు, మధుమేహులు జొన్న పిండితో చేసిన రొట్టెను రోజూ ఒక పూట తీసుకోవాలంటున్నారు. రొట్టెల్ని ఎక్కువగా తినే మరాఠీయులు.. గోధుమ రొట్టెల కంటే జొన్న పిండితో, చేసిన రొట్టెలకే ప్రాధాన్యమిస్తారట! □

## తెలుసుకుందాం..



మన చేతివేళ్లలో కుడిచేయి మధ్య వేలి గోరు వేగంగా పెరుగుతుందట. అదే ఎడమచేయి వాటం ఉన్నవారికైతే ఎడమచేతి మధ్యవేలు వేగంగా పెరుగుతుందట. మనం ఆ చేయిని ఎక్కువగా ఉపయోగించడమే అందుకు కారణం. □

# జ్ఞానభక్తి, ప్రేమభక్తి

ముగ్గురు స్నేహితులు అడవిలో నడుస్తున్నారు. హఠాత్తుగా పెద్దపులి ఎదురు పడింది. మొదటి వ్యక్తి భయపడి పోతూ 'మిత్రులారా? మనకు కాలం తీరిపోయింది. ఇక బతికి బట్టకట్టటం అసాధ్యం' అని నీరుగారి పోయాడు. రెండో వ్యక్తి భయపడాల్సిన పనిలేదు, భగవంతుడున్నాడు. ఆయన్ని ప్రార్థిస్తే తప్పకుండా మనల్ని రక్షిస్తాడు అని భరోసా ఇచ్చాడు. మూడో వ్యక్తి జోక్యం చేసుకుని ఇంత చిన్న విషయానికి భగవంతుణ్ణి ఎందుకు ఇబ్బంది పెట్టాలి? ఇదిగో ఈ చెట్టునెక్కి ప్రాణాలు కాపాడుకుందాం! అన్నాడు. గృహస్థభక్తులకు ఈ కథను చెప్పిన రామకృష్ణ పరమహంస కాలం తీరిపోయింది. అని ప్రాణాలపై ఆశలు వదులుకున్న వ్యక్తి నాస్తికుడు. అతడికి భగవంతుడి ఉనికే తెలియదు. ప్రార్థించి రక్షణ కోరదామన్న వ్యక్తి జ్ఞానభక్తి భగవంతుడు ఉన్నాడని, సర్వవ్యాప్తి అయిన ఆయనే మనల్ని కాపాడతాడని తెలిసినవాడతను. పరమాత్మను ప్రేమిస్తూ, తనను రక్షిస్తాడన్న నమ్మకం ఉన్నప్పటికీ, ఆయన్ను కష్టపెట్టకూడదన్న భావనతో స్వప్రయత్నానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేవాడిది ప్రేమభక్తి అంటూ వివరించారు. సాధారణ భక్తుల్లో చాలామంది జ్ఞానభక్తుల విభాగంలోకి, బృందావన గోపికల వంటివారు ప్రేమభక్తుల వర్గంలోకి వస్తారని ప్రవచించారు. జ్ఞాన భక్తులు పరమాత్మ రాజ ప్రాసాదం వరకు వెళ్లగలరు. కానీ ప్రేమభక్తి ఉన్నవాళ్లు ఆయన అంతఃపురంలోకి కూడా ప్రవేశించగలరని పరమహంస స్పష్టం చేశారు. □



ఆధ్యాత్మికం

# నవ్వుని నటించొద్దు !

నవ్వు ఆరోగ్యానికి మంచిదేనని వినడమే కాదు, లాఫింగ్ యోగాలంటూ దానికోసం సమయాన్ని కేటాయించుకుని మరీ సాధన చేస్తున్నాం. ఒక్కోసారి కొంతమంది మాట్లాడే మాటలు మనకి తెప్పిస్తున్నా నవ్వుతూనే సమాధానం చెబుతుంటాం. మనసు బాగోకపోతే ఆ బాధ బయటకు కనిపించకుండా చిరునవ్వుని చిందిస్తూ మోహంలో ఆ లోటు కనపడకుండా దాచేస్తాం. ఒక్కోసారి కొంతమంది వేసే జోక్స్‌కి మనకి నవ్వు రాదు కానీ మొహమాటం కొద్దీ నవ్వాల్సిన పరిస్థితి, అంతేకాదు, చేసే పనిలో ఒత్తిడికి గురైతే ఆ భయం కనిపించకుండా ఉల్లాసంగా కనిపించేందుకు నకిలీ చిరునవ్వుల్ని ప్రదర్శిస్తాం. ఈ నవ్వునే 'ప్లాస్టిక్ స్మైల్' అంటున్నారు. నిపుణులు. ఇలాంటి నవ్వు ఆరోగ్యానికి మేలు చేయకపోగా అనారోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆక్యుపేషన్ హెల్త్ సైకాలజీ నిర్వహించిన ఓ సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఇలా నకిలీ నవ్వుని ప్రదర్శించే వారు వ్యక్తిగత భావోద్వేగాలను మనసులోనే దాచుకుంటున్నారు. దీనివల్ల ఒత్తిడి పెరిగి మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. □



# కొత్తిమీర తిందాం..

**కొత్తిమీరను ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు.** ఆ పరిమళం అలాంటిది. కూర, చారు, పచ్చడి.. ఎందులో వేసినా.. దాని రుచి రెట్టింపైపోతుంది. ఇది రుచికే కాదండోయ్, ఆరోగ్యానికీ మంచిదే. కొత్తిమీర మంచి పోషకాహారం. విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం విస్తారంగా ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, మలబద్ధక సమస్యలను నివారిస్తుంది. ఇందులోని 'ఎ' విటమిన్ కళ్లకు మేలుచేస్తే, 'సి'విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. 'ఇ' విటమిన్ కంటి కింది నల్లటి వలయాలను పోగొడుతుంది. రోజూ కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ఓస్టియోపొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఇది ఒంట్లో వేడిని తగ్గిస్తుంది, ఆకలిని పెంచుతుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్ల జబ్బులు తగ్గుతాయి. కొత్తిమీర నరాలకు, కాలేయానికి, ఊపిరితిత్తులకు మంచిది. ఇది నోటిపూతను, మూత్రపిండాల్లో రాళ్లను నిరోధిస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తప్రసరణ బాగుంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువ. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మతిమరపును రానివ్వదు. క్యాన్సర్‌ని సైతం నివారించే ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇన్ని సుగుణాలున్న కొత్తిమీరను ఏదో రూపంలో తిందాం, ఆరోగ్యంగా ఉందాం. □

# 'మెగాస్టార్ ట్రెడిషనల్ పోస్టర్ రిలీజ్'

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'మన శంకరవరప్రసాద్ గారు' వినాయక చవితి స్పెషల్ ట్రెడిషనల్ పోస్టర్ రిలీజ్ మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవెయిటింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకరవరప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ ఆధ్వర్యంలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. అర్చన సగర్వంగా సమర్పిస్తున్నారు. టైటిల్, ఫస్ట్ లుక్ గ్లింప్స్ తో సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. పండగకి వస్తున్నారు అనే ఆకట్టుకునే ట్యాగ్‌లైన్‌తో ఈ చిత్రం వస్తుంది. ఈ రోజు, వినాయక చవితి శుభ సందర్భంగా, మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. చిరంజీవి ఒక గొప్ప సాంప్రదాయ అవతార్ లో పట్టు చొక్కా, పట్టు పంచె, కండువా ధరించి, స్టైలిష్ షేడ్స్‌తో ఓ షిప్ డెక్క్ మీద గ్రాండ్ ట్రెడిషనల్ లుక్‌లో అలరించారు. కల్చరల్ టచ్, మెగాస్టార్ స్టైల్ రెండూ మిక్స్ అయి పోస్టర్ ఫ్యాన్స్‌కు ఫెస్టివ్ ట్రీట్ అందించింది.



మెగాస్టార్‌కి డైహార్డ్ ఫ్యాన్ అయిన అనిల్‌రావిపూడి, ఫ్యాన్స్ ఎలాగైతే చిరంజీవిని చూడాలనుకుంటారో అలాంటి అద్భుతమైన క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు. హీరోయిన్‌గా నయనతార నటిస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ సమీర్ రెడ్డి, సంగీతం భీమ్స్ సిసిరోలియో అందిస్తున్నారు. ఎడిటింగ్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్షన్ ఏఎస్ ప్రకాష్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలుగా, ఎస్. కృష్ణ కూడా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు మన శంకరవరప్రసాద్ గారు 2026 సంక్రాంతి కానుకగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్‌సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం అనిల్ రావిపూడినిర్మాతలు సాహుగారపాటి సుస్మిత కొణిదెలబ్యానర్లు: షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ: అర్చన, సంగీతం : భీమ్స్ సిసిరోలియో.

# 'అందరూ చూడదగ్గ సినిమా మిరాయ్' హీరో తేజా సజ్జా

సూపర్ హీరో తేజ సజ్జా, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్'స్పెక్టాక్యులర్ ట్రైలర్ లాంచ్ సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, బిటిఎస్ వీడియో వైబ్ ఉంది సాంగ్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. మరింత ఎక్సయిట్మెంట్ ని పెంచుతూ మేకర్స్ అద్భుతమైన ట్రైలర్ ని లాంచ్ చేశారు.

నిస్వార్థంగా సాయం చేసే ఓ యువకుడి పరిచయంతో ట్రైలర్ ప్రారంభమోతుంది. తొమ్మిది విలువైన గ్రంథాలను పొందడం, బ్లాక్ స్వోర్డ్ అనే విధ్వంసక శక్తి నుండి మానవాళిని రక్షించడం అతని విధి. ఒక మ్యాజికల్ స్టిక్ కనుగొన్న తర్వాత కూడా శక్తులు విఫలమైనప్పుడు, అతను దైవిక బలాన్ని పొందుతాడు. కార్తిక్ ఘట్టమణి ఈ కథను భారీ కాన్వాస్‌పై రూపొందించి, భారతీయ సినిమా అరుదుగా చూసిన స్థాయిలో ప్రజెంట్ చేశాడు. స్క్రీన్‌ప్లే, డైలాగ్, విజువల్స్ అద్భుతంగా వున్నాయి. శ్రీ రాముని ఫైనల్ ఫ్రేమ్స్ చూసినప్పుడు గూజ్ బంప్స్ వచ్చాయి. తేజ సజ్జా యంగ్ స్టర్ నుంచి సూపర్ యోధ వరకు అతని క్యారెక్టర్ ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. అతని ఇంటెన్స్ ప్రిపరేషన్, ఫిజికల్



మేకోవర్, యాక్షన్ సీక్వెన్స్‌లో చూపించి యీజ్.. ట్రూ ఎపిక్ అడ్వెంచర్ హీరోగా నిలిపాయి. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఫెరోషియస్ బ్లాక్ స్వోర్డ్‌గా అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. రితికా నాయక్ తేజను మిరాయ్ వైపు నడిపించే కీలక పాత్ర పోషించింది. సాధువుగా జగపతి బాబు అద్భుతంగా నటించారు. తేజ తల్లిగా శ్రియ శరణ్ ఆకట్టుకుంది. జయరామ్ పాత్ర ఆసక్తికరంగా వుంది. గౌరీ హరి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవల్ లో వుంది ముఖ్యంగా రాముని దర్శన సమయంలో ఉన్న మంత్రోచ్చారణలు, అనుభూతిని ఆధ్యాత్మికంగా మార్చేస్తాయి. మిరాయ్ ప్రపంచాన్ని శ్రీనాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా చూపింది. ఎక్సిక్యూటివ్ ప్రొడ్యూసర్ సుజిత్ కుమార్ కొల్లి. పీపుల్ మీడియా ఫాక్టరీ ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ విలువలతో పాథ్‌బ్రేకింగ్ కాన్సెప్ట్ అందించింది. విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా ఉన్నాయి. గ్రాం సీక్వెన్స్‌తో కథనాన్ని మరొక స్థాయికి తీసుకెళ్తుంది. మైథాలజీ గ్రాండ్యూర్‌తో ట్రైలర్ మిరాయ్ పై భారీ అంచనాలు పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో సూపర్ హీరో తేజ సజ్జా మాట్లాడుతూ,. మీ సపోర్ట్ వల్లే నేను ఈరోజు ఇక్కడ ఉన్నాను. మీకు ట్రైలర్లో టీజర్‌లో రేపు పొద్దున్న సినిమాలో కూడా కనిపిస్తుంది. కార్తీక్ గొప్ప డివోపినే కాదు గొప్ప స్టోరీ టెల్లర్. ఆయనతో ఈ సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. ఫ్యూచర్లో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. హరి ఎక్స్ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో ఎలివేషన్స్ మూమెంట్స్ మామూలుగా ఉండవు. చాలా గూస్ బంప్స్ మూమెంట్స్ వున్నాయి. విశ్వప్రసాద్ చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. ఆయన ఈ సినిమాకి చూపించిన కమిట్మెంట్ నేను మర్చిపోలేను. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. రితిక ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. శ్రీయ రితో చైల్డ్ ఆర్టిస్ట్‌గా కొన్ని సినిమాలు చేశాను. ఈ సినిమా కథ నచ్చడం వల్లే ఆమె క్యారెక్టర్ చేశారు. సెప్టెంబర్ 12న చాలా క్లీన్ ఫిలిం తీసుకొస్తున్నాం. పిల్లలు ఫ్యామిలీ అందరు కలిసి చూసే సినిమా ఇది. డైరెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. చాలా సిన్సియర్‌గా తీసిన సినిమా ఇది. మీ అందరికీ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను.

# సువ్విసువ్వి 2వ గీతం విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' చిత్రం నుంచి రెండవ గీతం 'సువ్వి సువ్వి' విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరిప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న 'ఓజీ' చిత్రం నుంచి ఇటీవల విడుదలైన మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్'కి విశేష స్పందన లభించింది. సంగీత తుఫాను లాంటి ఈ పాట అభిమానుల రోమాలు నిక్కబొడుచుకునేలా చేసింది. తాజాగా 'ఓజీ' నుంచి రెండవ గీతం 'సువ్వి సువ్వి' విడుదలైంది. 'ఫైర్ స్టార్మ్'కి పూర్తి భిన్నంగా హృదయాలను హత్తుకునేలా 'సువ్వి సువ్వి' గీతం సాగింది. విడుదలైన క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రోతల మనసులన గెలుచుకుంటోంది. తమన్ అద్భుతమైన సంగీత ప్రయాణంలో గొప్ప పాటలలో ఒకటిగా ప్రశంసలు అందుకుంటోంది. 'సువ్వి సువ్వి' అనే ఈ ప్రేమ గీతాన్ని తమన్ ఎంత అందంగా స్వరపరిచారో.. గాయని శృతి రంజని అంతే మధురంగా ఆలపించారు. ఇక కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని సాహిత్యం ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొని వచ్చింది. తక్షణమే శ్రోతల హృదయాలను దోచేలా ఉన్న ఈ పాట ఒక ఆత్మీయమైన లోతును కలిగి ఉంది. ప్రేమ పాటలను స్వరపరచడంలో దిట్టగా తమన్ ఎందుకు రాజ్యమేలుతున్నారో ఈ గీతం మరోసారి రుజువు చేసింది. 'సువ్వి సువ్వి'పాటలో పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుళ్ మోహన్ జంట చూడ ముచ్చటగా ఉంది. ఈ జోడీ తెరపై సరికొత్తగా కనిపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరాన్ని సమతుల్యం చేసేలా కన్మణిగా ప్రియాంక మోహన్ కనిపిస్తున్న తీరు ఆకట్టుకుంటోంది. ఓజీ చిత్రానికి ప్రధాన ఆకర్షణలలో ఒకటిగా పవన్, ప్రియాంక జోడి నిలుస్తోంది. ఈ జంటను వెండితెరపై ఎప్పుడెప్పుడు చూస్తామా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతిభగల సాంకేతిక నిపుణుల సహకారంతో ప్రేక్షకులకు వెండితెరపై గొప్ప అనుభూతిని అందించే చిత్రంగా 'ఓజీ' రూపుదిద్దుకుంటోంది. ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రాలలో ఒకటి 'ఓజీ' అనడంలో సందేహం లేదు. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ చిత్రం నుండి వచ్చిన ప్రతి అప్‌డేట్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. ఇప్పుడు మాస్‌ను శ్రావ్యతతో మిళితం చేస్తూ స్వరపరిచిన 'సువ్వి సువ్వి' గీతం కూడా



# 'గప్‌చుప్ గణేశా' ఫస్ట్‌లుక్

వినాయక చవితి సందర్భంగా 'గప్ చుప్ గణేశా'చిత్ర ఫస్ట్ లుక్ ట్రైలర్ లాంచ్ చేసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ కేవీస్ ఫిలిం వర్క్స్ బ్యానర్ పై సూరి ఎస్ దర్శకత్వంలో కేవీస్ హేమ్రాజ్ నిర్మాతగా రోహన్, రిదా జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం' గప్ చుప్ గణేశా'. ఈ చిత్రానికి శ్రీతరుణ్ సంగీతాన్ని అందించగా అంగత్ కుమార్ సినిమాటోగ్రాఫర్ గా పని చేశారు. అంతేకాక ఈ చిత్రంలో అంబటి శ్రీనివాస్, గడ్డం నవీన్, అశోక్ వర్ధన్, సోనాలి పాణిగ్రహి, కిషోర్ మారిశెట్టి తదితరులు కీలకపాత్రలో పోషించారు. వినాయక చవితి సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ ఈ చిత్ర ఫస్ట్ లుక్ , ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ చిత్ర టైటిల్ గప్ చుప్ గణేశా చాలా బాగుంది. ప్రేక్షకులకు చాలా క్యాచీ టైటిల్ ను చిత్ర బృందం అందించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా నా చేత ఫస్ట్ లుక్, ట్రైలర్ లాంచ్ చేయించిన ఈ చిత్ర బృందానికి ఆల్ ద బెస్ట్ తెలుపుతున్నాను. గతంలో కూడా కేవీస్ ఫిలిం వర్క్స్ బ్యానర్పై రిచ్చిగాడి పెళ్లి అనే చిత్రం హేమ్రాజ్ దర్శకత్వంలో విడుదలై మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు హేమ్రాజ్ ఈ చిత్రానికి నిర్మాతక వ్యవహరిస్తున్నారు. ఇటువంటి చిన్న సినిమాలు మంచి విజయం సాధించాలని కోరుకుంటూ మరొకసారి ఈ చిత్ర బృందానికి ఆల్ ద బెస్ట్ తెలుపుతున్నానుఅన్నారు. చిత్ర నిర్మాత హేమ్రాజ్ మాట్లాడుతూ. మా చిత్ర ఫస్ట్ లుక్, ట్రైలర్ లాంచ్ చేసిన ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. చత్ర దర్శకుడు సూరి ఎస్ మాట్లాడుతూ, 'మమ్మల్ని సపోర్ట్ చేస్తూ ఆయన సమయాన్ని కేటాయించి మాకు అండగా నిలబడిన ఛాంబర్ సెక్రెటరీ దామోదర్ ప్రసాద్‌కి మా చిత్ర బంధం తరఫున ధన్యవాదాలు' అన్నారు. నటుడు రోహన్ మాట్లాడుతూ, మమ్మల్ని మా చిత్ర బృందాన్ని సపోర్ట్ చేస్తూ మా చిత్ర ట్రైలర్ లాంచ్ ఇంకా ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్‌కి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ప్రేక్షకులంతా మా చిత్రాన్ని ఆదరించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అంటూ ముగించారు. ఈ చిత్రం త్వరలో ఒక ప్రముఖ ఓటిటి ప్లాట్ఫారం ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర బృందం తెలిపింది.



# 'హరిహర శంకర సాంగ్ రిలీజ్'

'మటన్ సూప్' మూవీ విజయవంతం అవ్వాలని ఆ పరమేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నాను.. 'హర హర శంకర' సాంగ్ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి. రామకృష్ణ వట్టికూటి సమర్పణలోఅలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిఎస్) బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటితెరకెక్కించిన చిత్రం. 'మటన్ సూప్' .విట్‌నెస్ ది రియల్ క్రైమ్ ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలుగా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను సీనియర్ నిర్మాత కె.ఎస్.ం ామారావు ఇటీవలె విడుదల చేయడం, సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం అందరికీ తెలిసిందే.

ఇక (ఆగస్ట్ 26) 'మటన్ సూప్' నుంచి 'హర హర శంకర' సాంగ్‌ను ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి విడుదలైంది. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ, ఆ విఘ్నేశ్వరుడి దయతో ఏ విఘ్నాలు లేకుండా 'మటన్ సూప్' చిత్రం పెద్ద విజయం సాధించాలి. ప్రస్తుతం ఇండస్ట్రీలోకి కొత్త రక్తం వస్తోంది. నలభై ఏళ్లుగా ఈ ఇండస్ట్రీలో ఉన్నాను. ఓ సినిమా తీయాలంటే ఎంత కష్టపడాల్సి వస్తుందో నాకు తెలుసు. ఈ మూవీ తీసిన వారి, చూసిన వారి జీవితాలు మారిపోవాలి. 'హర హర శంకర'పాటలో సమాజంలో జరుగుతున్న ఘోరాల్ని చూపించారు. మటన్ సూప్‌టీం పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలంరావాలి.



ఈ మూవీ విజయవంతం అవ్వాలని ఆ పరమేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ, మా మటన్ సూప్ చిత్రంలోని హర హర శంకర పాటను రిలీజ్ చేసిన తనికెళ్ల భరణికి ధన్యవాదాలు.

నాకు ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల కి థాంక్స్. నన్ను ముందుండి నడిపిస్తున్న మా పర్వతనేని రాంబాబుకి ధన్యవాదాలు. అడిగిన వెంటనే సాయం చేసిన శివకి థాంక్స్. త్వరలోనే మా చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్లు ఇస్తాం. సెప్టెంబర్‌లో మూవీని విడుదల చేసేదుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. నిర్మాత మల్లిఖార్జున ఎలికా (గోపాల్) మాట్లాడుతూ, తనికెళ్ల భరణి మా పాటను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. ఆయన రావడంతో మాకు స్వయంగా ఆ శివుడే వచ్చినట్టుగా అనిపిస్తోంది. ఇక్కడే మేం విజయం సాధించినట్టుగా అనిపిస్తోందిఅని అన్నారు.

# కృష్ణారెడ్డి43 వ చిత్రం

తెలుగు చిత్ర పరిశ్రమలో హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ తో ఎన్నో ఘన విజయాలను అందించిన దిగ్ధర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా 'వేదవ్యాస్' ఈ రోజు హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ లో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని కె.అచ్చిరెడ్డిసమర్పణలో సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో సౌత్ కొరియా నటి జున్ హ్యున్ జీ హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు ఎస్వీ కృష్ణారెడ్డి. చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా హీరోయిన్ జున్ హ్యున్ జీని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్ డి సి ఛైర్మన్ దిల్ రాజు హలో కంగ్రాట్యులేషన్స్ అండ్ వెల్కమ్ టు టాలీవుడ్ అంటూ బొకే అందించగా ఆమె థాంక్యూ సర్ అనటాన్ని ముహూర్తపు షాటుగా చిత్రీకరించారు. కాగా ఈ ముహూర్తపు షాట్ కు దర్శకుడు వీవీ వినాయక్ క్లాప్ ఇవ్వగా మరో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా ప్రముఖ నిర్మాత జెమినీ కిరణ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.. ఆద్యంతం వినూత్నంగా జరిగిన ఈ ప్రారంభోత్సవంలో ప్రముఖ నటులు మురళీ మోహన్, అలీ, జుబేదా అలీ, సాయికుమార్, కెమెరామెన్ శరత్ ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణారెడ్డి , అచ్చిరెడ్డి గురించి మనందరికీ తెలిసిందే. కృష్ణారెడ్డి తన 43వ సినిమా చేస్తుండటం, ఆ సినిమా ప్రారంభోత్సవానికి నేను గెస్ట్‌గా రావడం సంతోషంగా ఉంది. మీ 'వేదవ్యాస్' సినిమా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.



# ఏవిఎం ఆర్ట్స్ బ్యానర్ పై 'తొలి కిరణం'

పీడీ రాజు, అభినయ, సాయి కిరణ్, భానుచందర్, సుమన్, సురేఖావాణి కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా ఈ చిత్రాన్ని ఏవీఎం ఆర్ట్స్ బ్యానర్ పై మేరీ విజయ సమర్పణలో జె. జాన్ బాబు నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. హార్ట్ టచింగ్ స్టోరీ, స్క్రీన్ ప్లేతో, హై క్వాలిటీ టెక్నికల్ వ్యాల్యూస్ తో తెరకెక్కిన 'తొలి కిరణం' మూవీ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 14న కిస్మస్ పర్వదినం సందర్భంగా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 'తొలి కిరణం' సినిమా ప్రేక్షకులకు ది బెస్ట్ సినిమాటిక్ ఎక్సిపీరియన్స్ ఇవ్వనుందని రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాత జె. జాన్ బాబు తెలిపారు. దర్శక, నిర్మాత జె. జాన్ బాబు మాట్లాడుతూ ,మా తొలి కిరణం..సినిమా సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ సినిమాను క్రిస్మస్ పర్వదినం సందర్భంగా డిసెంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా రికార్డ్ స్థాయిలో అన్ని దేశాల్లో విడుదల చేయబోతున్నాం. హై క్వాలిటీ టెక్నికల్ వ్యాల్యూస్ తో ఈ రోజు వరల్డ్ సినిమాతో పోటీ పడే విధంగా 'తొలి కిరణం' చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాం. సీజీ, గ్రాఫిక్స్ హాలీవుడ్ మూవీ రేంజ్ లో ఉంటాయి. పీడీ రాజు, అభినయ, సుమన్, భానుచందర్ తమ నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తారు. పిల్లలు, పెద్దలు, ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆద్యంతం ఆకట్టుకునేలా మా సినిమా ఉంటుంది. చంద్రబోస్ సాహిత్యంతో ఆర్పీ పట్నాయక్ మ్యూజిక్ అందించిన పాటలు ఇప్పటికే లక్షలాది సీడీలు అమ్ముడయ్యాయి. మ్యూజిక్ పరంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన 'తొలి కిరణం' సినిమా థియేటర్స్ లోనూ అంతే స్థాయి ఘన విజయాన్ని దక్కించుకుంటుందని ఆశిస్తున్నాం. అన్నారు. నటీనటులు భాను చందర్, సుమన్, సాయి కిరణ్, పీ.డీ రాజు, అభినయ, సురేఖ వాణి, ప్రభావతి, రాఘవ తదితరులు. టెక్నికల్ టీమ్: కెమెరా :మురళీ కృష్ణ కథ : రెవరెండ్ టి.ఏ . ప్రభు కిరణ్‌మాటలు :ప్రవీణ్ పాటలు : చంద్రబోస్‌సంగీతం :ఆర్పీ పట్నాయక్ పీఆర్‌ఓ: లక్ష్మీ నివాస్‌స్క్రీన్ ప్లే, నిర్మాత, దర్శకత్వం: జె. జాన్ బాబు .



# సోల్జర్స్ గాడ్స్ అండ్ టీజర్ విడుదల

గోలీసోడా దర్శకుడు విజయ్ మిల్టన్ తాజా ద్విభాషా చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్' టైటిల్ టీజర్ విడుదల గోలీసోడా, గోలీసోడా2 చిత్రాల దర్శకుడు, ప్రముఖ కెమెరామెన్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో గోలీసోడా ఫ్రాంఛైజీ లో భాగంగా గోలీసోడాలోని స్పిరిట్‌ను.. ఆ లెగసీని కంటిన్యూ చేస్తూ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ద్వి భాషా చిత్రగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కథానాయకుడు. ఆయన చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు. సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ఈ చిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మాణంలో జరుపుకుంటోన్న ఈ చిత్రానికి వినాయక చవితి పర్వదినాన గాడ్స్ అండ్ సోల్జర్‌ఖిగా టైటిల్‌ని ఫిక్స్ చేసి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ప్రముఖ తమిళ కథానాయకులు విజయ్ సేతుపతి, విజయ్ ఆంటోని, ఆర్యలతో పాటు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తమ ఎక్స్ అకౌంట్ వేదికగా టైటిల్‌ను ట్విట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ, గోలీసోడాలోని రఫ్‌నెస్‌ను, న్యూ చాప్టర్‌లో ఈ సినిమాలో ఆడియన్స్ చూడబోతున్నారు. ఈ టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ టీజర్‌తో మా సినిమాపై ఆడియన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. తప్పకుండా మా చిత్రం తెలుగు, తమిళ భాషల్లో అందరి అంచనాలను అందుకుంటుంది. ఈ సందర్భంగా మా టైటిల్ టీజర్‌ను తమ సోషల్ మీడియాలో షేర్ చేసి మమ్ములను సపోర్ట్ చేసిన అందరికి ధన్యవాదాలు అన్నారు. రాజతరుణ్, సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం శ్యామ్ సీఎస్, ఫోటోగ్రఫీ విజయ్ మిల్టన్, ఎడిటర్: పాపన్ జేఆర్, యాక్షన్: కలై కింగ్‌సన్, విక్రమ్ మోర, రచనఫోటోగ్రఫీదర్శకత్వం: విజయ్ మిల్టన్.



29-08pg10exHMNWJQEB.qxd:29-08pg10exHMNWJQEB.qxd 1/1/02 6:50 AM Page 1



## బాక్సింగ్ టోర్నమెంట్‌లో.. మెరిసిన భారత్ బాక్సర్లు

# ధృవ్, ఉదయ్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ యూత్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత జూనియర్ బాలురు తమ సత్తాను చాటారు. చైనాలోని జిన్జియాంగ్‌లో జరుగుతున్న 3వ "బెల్ట్ అండ్ రోడ్" ఇంటర్నేషనల్ యూత్ బాక్సింగ్ గాలా-అండర్



17/19/23 టోర్నమెంట్‌లో రెండో రోజు గురువారం జరిగిన నాలుగు బౌట్లలో భారత యువ బౌలర్లు క్లీన్ స్వీప్ చేయడం ఈ రోజు హైలైట్. ఉజ్బెకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మరియు అజర్‌బైజాన్ నుండి వచ్చిన ప్రత్యర్థులను భారత యువ బౌలర్లు ఓడించారు. ధ్రువ్ ఖర్బ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన యార్కింజోనోవ్ అబ్దుగానిపై 5:0 తేడాతో ఆధిపత్య విజయం సాధించాడు. ఉదయ్ సింగ్ కూడా అదే బాటలో నడిచాడు, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన హబీబీ మొహమ్మద్ జాకిపై మరో క్లినికల్ 5:0 తేడాతో గెలుపొందాడు. అజర్‌బైజాన్‌కు చెందిన మెహతీవ్ తునార్‌పై నాకౌట్ విజయంతో ఉధమ్ సింగ్ రాఘవ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఆశిష్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన సలాంగి ఫర్హాద్‌పై 5:0 తేడాతో ఆధిక్యం సంపాదించాడు. ఈ ఎడిషన్‌లో భారత్ 59 మంది సభ్యుల బృందాన్ని రంగంలోకి దించింది. ఇందులో 20 మంది బాలురు మరియు 20 మంది బాలికలు ఉన్నారు.

# ఆసియా కప్‌లో బ్యాట్స్‌మెన్ దండయాత్ర




## రికార్డులు బద్దలు కొట్టిన టీమ్స్

**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్‌లో పరుగుల వర్షం కురుస్తుండటం సర్వసాధారణం. ఏసియా కప్ టీ20 టోర్నీలోనూ బ్యాట్స్‌మెన్ తమ సత్తా చాటుతూ తమ టీమ్‌లకు భారీ స్కోర్‌లు అందిస్తున్నారు. ఏసియా కప్ టీ20 చరిత్రలో 2022లో నమోదైన టాప్5 భారీ స్కోర్లలో భారత్ రికార్డు సృష్టించింది. ఆఫ్ఘానిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ సాధించిన స్కోరు ఏసియా కప్ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరుగా నిలిచింది. కేవలం రెండు వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 212 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ సాధించి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ లక్ష్యం ముందు ఆఫ్ఘానిస్తాన్ జట్టు పూర్తిగా చేతులెత్తేసింది. అలాగే షార్జాలో పాకిస్తాన్ కూడా హాంకాంగ్‌పై భారీ స్కోరు సాధించింది. ఈ పోరులో పాకిస్తాన్ కేవలం 2 వికెట్లు నష్టపోయి 193 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్ భాగస్వామ్యంతో పాకిస్తాన్ 193 పరుగుల భారీ లక్ష్యం నిర్మించింది. ఈ స్కోరు హాంకాంగ్‌కు చాలా కష్టమైంది. పాకిస్తాన్ సునాయాసంగా గెలిచి తమ బలాన్ని నిరూపించుకుంది. ఇది పాకిస్తాన్ జట్టుకు ఏసియా కప్ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరుగా నమోదైంది. ఇక భారత్, హాంకాంగ్ మధ్య 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో అత్యధిక స్కోరు 192/2. ఆసియా కప్‌లో అత్యధిక స్కోరు చేసిన ఈ జాబితాలో భారత జట్టు మరోసారి చేరింది. 2022లో హాంకాంగ్‌పై భారత జట్టు మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్ 20 ఓవర్లలో 192 పరుగులు చేసింది. ఇది ఏసియా కప్ టీ20 చరిత్రలో మూడవ అత్యధిక స్కోరుగా రికార్డయింది. ఇక అదే ఏడాది దుబాయ్ వేదికగా శ్రీలంక, బంగ్లాదేశ్ జరిగిన మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన శ్రీలంక కేవలం 19.2 ఓవర్లలోనే 8 వికెట్లు కోల్పోయి 184 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. శ్రీలంక బ్యాట్స్‌మెన్ ఓపికతో ఆడుతూనే దూకుడు ప్రదర్శించి ఈ విజయం సాధించారు. అత్యధిక స్కోరు సాధించిన జట్లలో టాప్ 5లో బంగ్లాదేశ్-శ్రీలంక ఉంది. అదే ఏడాది దుబాయ్ వేదికగా జరిగిన అదే మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ కూడా అద్భుతంగా ఆడింది. వారు 20 ఓవర్లలో 183 పరుగులు చేశారు. కానీ, శ్రీలంక చివరి ఓవర్లలో విజృంభించి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్ ఏసియా కప్‌లో అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.

### ఉమెన్ ఛాంపియన్‌షిప్‌లో..

# టీమిండియా డబుల్ గోల్ఫ్

## 5-0తో భూటాన్ చిత్తు




**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్17 మహిళల ఛాంపియన్‌షిప్-2025లో తమ నాలుగో మ్యాచ్‌లో టీమిండియా భూటాన్‌ను 5-0 తేడాతో ఓడించింది. థింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో గురువారం ఆట ప్రారంభమయ్యే సమయానికి యంగ్ టైగ్రెస్సెస్ 3-0 ఆధిక్యంలో ఉంది. నాలుగు రోజుల వ్యవధిలో ఇరు జట్ల మధ్య ఇది రెండవ మ్యాచ్.

మొదటిది భారత్ 8-0 తేడాతో విజయం సాధించింది. గత ఆటలో హ్యాట్రిక్ సాధించిన అనుష్క కుమారి రెండుసార్లు గోల్స్ చేసి, ఐదవ గోల్స్‌కు సహాయం చేసింది. టోర్నమెంట్ లో ఇప్పటివరకు ఆమె వ్యక్తిగత గోల్స్ సంఖ్యను ఏడుకు చేర్చి గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో నిలిచింది. ఇతర గోల్స్‌ను శ్వేతా రాణి (24 నిముషం), జులన్ నోంగ్మైథెమ్ (77 నిముషం), నీరా చాను లాంగ్జామ్ (90+5 నిముషం) సాధించారు. ఈ అద్భుతమైన విజయంతో భారత్ ఆడిన నాలుగు మ్యాచ్‌లలో నాలుగింటిలోనూ విజయాలు సాధించింది, 22 గోల్స్ మాత్రమే వదులుకోకుండా గోల్స్ చేసింది.

దీంతో తొమ్మిది పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ కంటే 12 పాయింట్లతో భారత్ ఇప్పుడు గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉంది. నేపాల్ మూడు పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, భూటాన్ ఇంకా ఒక్క పాయింట్ కూడా సాధించలేదు. మూడు మ్యాచ్‌ల్లో 13 గోల్స్ చేసిన తర్వాత భూటాన్ లోపాలను పూడ్చుకోవాలని తీవ్రంగా ప్రయత్నించింది. కానీ 16వ నిమిషంలో అనుష్క ఫ్రీకిక్‌తో తప్పును సరిదిద్దుకుంది. చివరికి 77వ నిమిషంలో నాల్గవ గోల్ వచ్చింది.

### ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# అనిష్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్ జట్టు రజతం గెలుచు కుంది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో గురువారం జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో అనిష్ భన్వాలా రజతంతో సరిపెట్టుకున్నాడు.



ఫైనల్‌లో ఎక్కువ భాగం ఫీల్డ్‌ను నడిపించి ఆరుగురు ఫైనలిస్టులలో అగ్రస్థానంలో నిలిచి 35 హిట్‌లతో రజతం గెలుచుకున్నాడు. ఫైనల్‌లో మరో భారతీయుడు ఆదర్శ్ సింగ్, కొరియాకు చెందిన సియోయాంగ్ యూన్‌పై షూట్‌ఆఫ్ తర్వాత 15 హిట్‌లు సాధించి మొత్తం మీద ఐదవ స్థానంలో నిలిచాడు. చైనాకు చెందిన లియాన్‌బోఫాన్ సు (36 హిట్స్) స్వర్ణం గెలుచుకోగా, కొరియాకు చెందిన జేక్యూన్ లీ (23 హిట్స్) కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. 2023లో అనిష్ ఇదే ఈవెంట్‌లో కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఫైనల్స్ సగం దశలో, అనిష్ 18 హిట్‌లతో అగ్రస్థానంలో ఉండగా, ఆదర్శ్ సింగ్ 13 హిట్‌లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఆదర్శ్ సింగ్ (585), అనిష్ (583), నీరజ్ కుమార్ (570)లతో కూడిన భారత త్రయం 1738 పాయింట్లతో జట్టు విభాగంలో రజతం గెలుచుకుంది. కొరియా 1748 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా, చైనా 1733 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది.

## షియోమికి యాపిల్ శాంసంగ్ నోటీసులు!

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 28:** చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీకి టెక్ దిగ్గజాలైన యాపిల్, శాంసంగ్ గట్టి షాక్ ఇచ్చాయి. తమ ప్రీమియం ఫోన్లను లక్ష్యంగా చేసుకుని, వాటిని పోలుస్తూ షియోమీ ప్రకటనలపై ఈ రెండు కంపెనీలు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశాయి. తమ బ్రాండ్ ప్రతిష్ఠకు నష్టం కలిగించేలా ఉన్న ఈ చర్యలు వెంటనే నిలిపి వేయాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో షియోమీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్ షియోమీ 15 అల్ట్రాను ప్రమోట్ చేస్తూ కొన్ని వాణిజ్య ప్రకటనలు చేసింది. ముఖ్యంగా ఏప్రిల్ ఫూల్స్ డే రోజున వార్తాపత్రికల్లో పూర్తి పేజీ యాడ్స్ ఇచ్చి, యాపిల్ ఐఫోన్ 16 ప్రో మాక్స్ కెమెరా తమ ఫోన్ ముందు సరిపోదంటూ ఎగతాళి చేసింది.



అంతకుముందు మార్చిలో జరిగిన ఇండియా లాంచ్‌లో కూడా ఐఫోన్ కెమెరాను "క్యూట్" అంటూ వ్యాఖ్యానించింది. శాంసంగ్ ప్రీమియం ఫోన్లను ఉద్దేశించి కూడా ఇలాంటి ప్రచారమే చేసింది. ఈ తరహా ప్రకటనలు వ్యాపార పోటీ పరిధిని దాటి, తమ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని యాపిల్, శాంసంగ్ ఆరోపిస్తున్నాయి. పోటీదారుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ, వారి ఉత్పత్తులను కించపరిచేలా ప్రచారం చేయడాన్ని 'యాంబుష్ మార్కెటింగ్' అంటారు. ఈ విధానంపైనే ఆ రెండు కంపెనీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. "సాధారణంగా స్పెసిఫికేషన్లను పోల్చుకోవచ్చు. కానీ, ప్రత్యర్థి కంపెనీ పేరును నేరుగా వాడకూడదు. దానికి బదులుగా పోటీదారుల ఫోన్లు అని చెప్పాలి" అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి తెలిపారు. భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో బడ్జెట్ బ్రాండ్‌గా పేరున్న షియోమీ, ఇటీవలి కాలంలో ప్రీమియం సెగ్మెంట్‌లో పట్టు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఐడీసీ నివేదిక ప్రకారం, 2025 రెండో త్రైమాసికంలో భారత మార్కెట్లో శాంసంగ్ 14.5 వాటాతో అగ్రస్థానంలో ఉండగా, షియోమీ 9.6, యాపిల్ 7.5%తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈనేపథ్యంలో ప్రీమియం మార్కెట్లో తన వాటాను పెంచుకోవడానికే షియోమీ ఈ దూకుడు ప్రచార వ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.




## జన్‌ధన్ డిపాజిట్లు రూ.2.68 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. గత 11 ఏళ్లలో ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 56 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు, వాటిలో జమ అయిన మొత్తం డిపాజిట్లు రూ.2.68 లక్షల కోట్లకు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం ద్వారా తెరిచిన ఖాతాల్లో 67 శాతానికి పైగా గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లోనే ఉండటం విశేషం. అంతేకాకుండా మొత్తం ఖాతాదారుల్లో 56 శాతం మహిళలే ఉండటం ఈ పథకం విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడానికి (డీబీటీ), రుణ సౌకర్యాలు, సామాజిక భద్రత కల్పించడానికి జన్‌ధన్ యోజన ఒక ప్రధాన మాధ్యమంగా మారిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 38 కోట్ల రూపే కార్డులను జారీ చేశారని, ఇవి దేశంలో డిజిటల్ లావాదేవీల పెరుగుదలకు కీలక పాత్ర పోషించాయని ప్రభుత్వం పేర్కొంది. 201718 ఆర్థిక సంవత్సరంలో పీఓఎస్, ఈకామర్స్ ద్వారా 67 కోట్ల రూపే కార్డు లావాదేవీలు జరగగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 93.85 కోట్లకు పెరిగినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా, ప్రతి వయోజనుడికి బీమా, పింఛను సౌకర్యం ఉండాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. జన్‌ధన్ పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సెప్టెంబర్ 30 వరకు ఈకార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. దేశంలోని 2.7 లక్షల గ్రామ పంచాయతీల్లో కనీసం ఒక క్యాంపు అయినా ఏర్పాటు చేస్తాం. అర్హులైన వారు జన్‌ధన్ ఖాతాలు తెరవడం, జన్ సురక్ష పథకాల్లో చేరడం, కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం వంటివి ఈ క్యాంపుల్లో పూర్తి చేయవచ్చని మంత్రి తెలిపారు. ఇప్పటికే బ్యాంకు ఖాతాల విషయంలో దాదాపు సంతృప్త స్థాయికి చేరుకున్నామని, బీమా, పింఛను కవరేజీ కూడా నిరంతరం పెరుగుతోందని ఆయన అన్నారు. గడచిన 11 ఏళ్లలో జన్‌ధన్ ఖాతాల సంఖ్య మూడు రెట్లు పెరగగా, డిపాజిట్లు సుమారు 12 రెట్లు పెరగడం గమనార్హం.

## ట్యారిఫ్ అమలుతో మళ్లీ నష్టాల్లోకి సూచీలు!




**ముంబయి, ఆగస్టు 28:** భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కూడా అదే తరహాలో పయనించాయి. వరుసగా రెండో రోజూ కూడా నష్టాలను మూటగట్టుకున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు కూడా అమ్మకాలకు దిగుతుండడం మదుపర్లను మరింత కలవరపెడుతోంది. మంగళవారం విదేశీ మదుపర్లు 6, 516 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు. గత మూడుసెషన్లలోకూడా ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపించారు. ఆ ప్రభావంతో గురువారంకూడా సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి మంగళవారం ముగింపు 80,786 పాయింట్లతో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ రోజుంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. గురువారం సెన్సెక్స్ 80, 013-80,775 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 705 పాయింట్ల నష్టంతో 80, 080 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 211 పాయింట్ల నష్టంతో 24, 500 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో కల్యాణ్ జువెల్లర్స్, యూనో మిండా, జిందాల్ స్టెయిన్‌లెస్, టైటాన్ కంపెనీ, పెట్రోనాట్ ఎల్ఎన్‌జీ షేర్లు లాభాలను ఆర్జించాయి. అదానీ టోటల్ గ్యాస్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్స్, పూనావాలా ఫిన్‌కార్ప్, సీఈఎస్‌సీ షేర్లు నష్టాల బాటలో నడిచాయి.

# 50% ట్యారిఫ్‌లు భారత్‌కు మేలుకొలుపు!

### ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, అమెరికా ప్రభుత్వం భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్య భారత్‌కు ఒక మేల్కొలుపు లాంటిదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనడానికి ఇదే నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిణామం మన కళ్లు తెరిపించాలి. మనం ఏ ఒక్క దేశంపై అతిగా ఆధారపడకూడదు. తూర్పు దేశాలు, ఐరోపా, ఆఫ్రికా వైపు కూడా దృష్టి సారించాలి. అమెరికాతో వాణిజ్యం కొనసాగిస్తూనే, మన యువతకు ఉద్యోగాలు కల్పించడానికి అవసరమైన 8 నుండి 8.5 శాతం వృద్ధిని సాధించేందుకు సంస్కరణలను వేగవంతం చేయాలని రఘురామ్ రాజన్ సూచించారు. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన వివరించారు. ఇతర ఆసియా దేశాలకు చాలా తక్కువ బేస్ టారిఫ్‌లు ఉండగా, భారత్‌కు మాత్రం 25 శాతం బేస్ టారిఫ్ నిర్ణయించారు. ఇది మనకు నష్టదాయకమైన అంశం. దీనిని బట్టే ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎంతగా క్షీణించాయో అర్థం చేసుకోవచ్చని రాజన్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచనా విధానాన్ని విశ్లేషిస్తూ, వాణిజ్య లోటు ఉంటే, ఇతర దేశాలు అమెరికాను మోసం చేస్తున్నాయని ఆయన భావిస్తారు. తక్కువ ధరలకు వస్తువులు పంపడం వల్ల అమెరికా వినియోగదారులకు మేలు జరుగుతుందనే విషయాన్ని ఆయన పరిగణనలోకి తీసుకోరని అన్నారు. టారిఫ్‌ల విషయంలో ట్రంప్ ప్రభుత్వం ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ దేశాలపై ఎలాంటి చర్యలు తీసుకోని అమెరికా, కేవలం భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడంపై రాజన్ ప్రశ్నలు లేవనెత్తారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను కొనసాగించడం వల్ల ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనేది మనం ఆలోచించుకోవాలి. రిఫైనరీలు లాభాలు గడిస్తున్నా, ఎగుమతిదారులు మాత్రం ఈ టారిఫ్‌లతో తీవ్రంగా దెబ్బతింటున్నారు. ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉంటే, ఈ కొనుగోళ్లపై పునరాలోచించాలని ఆయన సూచించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో ఏ ఒక్క దేశంపైనా అతిగా ఆధారపడటం ప్రమాదకరమని రాజన్ హితవు పలికారు. అమెరికా, చైనా, జపాన్ లేదా యూరప్.. ఇలా అన్ని దేశాలతోనూ సమానంగా వాణిజ్య సంబంధాలు నెరపడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలని తెలిపారు. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందంటూ వైట్‌హౌస్ సలహాదారు పీటర్ నవర్రో చేసిన ఆరోపణలను కూడా ఆయన తోసిపుచ్చారు. ఈ టారిఫ్‌ల వల్ల దేశంలోని చిన్న ఎగుమతిదారుల జీవితాలు అతలాకుతలమవుతాయని రాజన్ హెచ్చరించారు. ముఖ్యంగా రొయ్యల రైతులు, టెక్స్‌టైల్ పరిశ్రమపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. దీనివల్ల కేవలం మన ఎగుమతిదారులే కాకుండా, 50 శాతం అధిక ధరలు చెల్లించాల్సి రావడంతో అమెరికన్ వినియోగదారులు కూడా నష్టపోతారని విశ్లేషించారు. వాణిజ్య లోటును దోపిడీగా భావించడం, విదేశీ విధానంలో కక్ష సాధింపులకు పాల్పడటం వంటి కారణాలతోనే అమెరికా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తామని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. తమ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ, ఇతర దేశాల విషయంలో ఉదాసీనంగా ఉండటాన్ని వివక్షగా పేర్కొంది.




# పింఛన్‌దార్ల కోసం మరింత మెరుగైన సేవలు

### ఇపిఎఫ్ఒ 3.0 వెర్షన్‌ను అప్‌గ్రేట్ చేసిన ఇపిఎఫ్ఒ

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** పెన్షనర్లు తమ పింఛన్ ఖాతాలను మరింత సులువుగాయాక్సెస్‌చేసుకునేందుకు పిఎఫ్ విభాగం మార్పులుచేస్తోంది. కొత్తగా ఇపిఎఫ్ఒ 3.0ను తీసుకువస్తోంది. దీనిని మరికొన్ని రోజుల్లో విడుదల చేయనున్నారు. ముందుగా ఇపిఎఫ్ఒ 2.0 వర్షన్ వస్తుంది. దానికి మోడర్న్ టచ్ ఇస్తూ, మరింత వేగవంతంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఈ ఏడాదిలోనే ఇది కూడా రానుంది. ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్ లాంటి ప్రముఖ ఐటీ సంస్థలు దీన్ని అభివృద్ధి చేస్తున్నాయి. కొత్త పిఎఫ్ 3.0లో సులువుగా విత్‌డ్రా చేసుకునే సౌకర్యం లభిస్తుంది. ఇపిఎఫ్ఒ 3.0తో మీరు మీ పిఎఫ్ డబ్బు పేమెంట్ గేట్‌వే ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. అందుకోసం మీరు యుఎఎన్ (యూనివర్సల్ అకౌంట్ నెంబర్) యాక్టివేట్ చేసుకొని, మీ ఆధార్, బ్యాంక్ ఖాతాతో లింక్ చేసుకుని ఉండాలి. ఆ తర్వాత మీ కార్డుతో యుపిఐకి వెళ్లి, అవసరమైన మేరకు డబ్బు తీసుకోవచ్చు. ఇది ప్రత్యేకంగా అత్యవసర సమయాల్లో చాలా ఉపయోగపడుతుంది. ఇపిఎఫ్ఒ 3.0ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. డిజిటల్ యుగానికి తగ్గట్లు యుపిఐ పేమెంట్ గేట్‌వే ద్వారా కూడా పిఎఫ్ మనీ తీసుకోవచ్చు. ఇకపై మీ ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం లాంటి యాప్స్ ద్వారా కూడా మీ పిఎఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. దీంతోపాటు మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్చుకోవాలని చూసినా, బ్యాంక్ డీటెయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలన్నా ఈజీ అవుతుంది. ఇకపై ఇలాంటి మార్పులకోసం పింఛను ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు. ఇపిఎఫ్ఒ3.0తో వెరిఫై చేసి ఆన్లైన్లోనే మార్చుకోవచ్చు. ఒక వ్యక్తి మృతి చెందినప్పుడు, కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడతారు. కానీ, కొత్త పిఎఫ్ 3.0లో ఈ క్లెయిమ్స్ ప్రాసెస్ విధానాన్ని చాలా ఈజీగా మార్చారు. మైనర్ల కోసం గార్డియన్‌షిప్ సర్టిఫికెట్ అవసరం లేదు. అవసరమైన డాక్యుమెంట్స్ మాత్రమే ఉంటే చాలు. క్లెయిమ్ త్వరగా సెటిల్ అయిపోతుంది. ఇది వారి కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగపడుతుంది. ఇపిఎఫ్ఒ 3.0లో కొత్తగా డిజైన్ చేసిన మొబైల్ ఫ్రెండ్లీ ప్లాట్‌ఫామ్ ఉంటుంది. మీరు ఎప్పుడైనా మీ పిఎఫ్ స్టేటస్, కాంట్రిబ్యూషన్స్, క్లెయిమ్స్ ట్రాక్ చేసుకోవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.